పేజీలు :12
వెల :5/-

# మీడియా టుడే

జాతీయ తెలుగు దినపత్రిక
www.mediatodaydaily.com
మన మీడియా - మన సమాజం

Published from Hyderabad, Nalgonda, Karimnagar, Warangal, Khammam, Vijayawada, Rajamandri, Chittur, Visakhapatnam prakasham

సంపుటి : 01 | సంచిక : 30 | గురువారం 30-4-2026 | పేజీలు 12 | వేల 5/-

# అసోంలో బీజేపీకి హ్యాట్రిక్ విజయం..

## తమిళనాడులో స్టాలిన్‌కే మళ్లీ పట్టం.. హంగ్ వస్తే కింగ్‌మేకర్‌గా విజయ్

### కేరళ పగ్గాలు కాంగ్రెస్ సారథ్యంలోని యూడీఎఫ్‌కు
### పుదుచ్చేరి మళ్లీ ఎన్డీయేదే!



**హైదరాబాద్, ఏప్రిల్ 29 మీడియా టుడే**
దశాబ్దాలపాటు కమ్యూనిస్టుల పాలనలో, గత 15 ఏళ్లుగా తృణమూల్ కాంగ్రెస్ అధినాయకురాలు మమతా బెనర్జీ పాలనలో ఉన్న పశ్చిమ బెంగాల్ మీద తమ జెండాను ఎగురవేయాలన్న బీజేపీ లక్ష్యం ఈసారి దాదాపుగా నెరవేరినట్లేనని తెలుస్తోంది. బెంగాల్‌లో బీజేపీ అధికారంలోకి వచ్చే అవకాశాలు మెరుగ్గా ఉన్నాయని పలు సర్వే సంస్థలు వెల్లడించాయి. బుధవారం బెంగాల్‌లో రెండో దశ ఎన్నికలు ముగియటంతో మొత్తం నాలుగు రాష్ట్రాలు, కేంద్ర పాలితప్రాంతం పుదుచ్చేరిలో అసెంబ్లీ ఎన్నికల పోలింగ్ పర్వం పూర్తయ్యింది. దీంతో పలు మీడియా, సర్వే సంస్థలు ఎగ్జిట్‌పోల్స్‌ను విడుదల చేశాయి. అసోంలో బీజేపీ హ్యాట్రిక్ సాధిస్తుందని, తమిళనాడులో డీఎంకే పట్టు నిలుపుకొని వరుసగా రెండోసారి స్టాలిన్ నేతృత్వంలో విజయం సాధించనుందని, కేరళలో వామపక్ష కూటమి ఎల్డీఎఫ్ గద్దె దిగి కాంగ్రెస్ సారథ్యంలోని యూడీఎఫ్ కూటమి పగ్గాలు చేపట్టనుందని తెలిపాయి. పుదుచ్చేరిలో మళ్లీ ఎన్డీఏ కూటమికే అధికారమని పేర్కొన్నాయి.

పశ్చిమ బెంగాల్‌లో 294 అసెంబ్లీ స్థానాలుండగా మ్యాజిక్ ఫిగర్ 148. ఆ రాష్ట్రంలో బీజేపీ 142 నుంచి 150 సీట్ల వరకూ గెల్చుకొని మొట్టమొదటిసారిగా అధికారంలోకి రానుందని పలు సర్వే సంస్థలు తెలిపాయి. బీజేపీ 146-161 సీట్లు గెలుచుకుంటుందని, టీఎంసీకి 125-140 సీట్లు వస్తాయని మ్యాట్రిజ్ సంస్థ వెల్లడించింది. బీజేపీకి 150-175 సీట్లు, టీఎంసీకి 118-138 సీట్లు లభిస్తాయని పీ-మార్క్ సంస్థ తెలిపింది. బీజేపీ 142-171 సీట్ల మధ్య గెలుచుకుని బెంగాల్‌లో అధికారంలోకి వస్తుందని, టీఎంసీకి 99-167 సీట్ల మధ్య లభిస్తాయని పోల్ డైరీ వెల్లడించింది. అయితే పీపుల్స్ పల్స్, జన్‌మత్ సంస్థలు తృణమూల్ 177-205 సీట్లు గెలుచుకుని మళ్లీ అధికారంలోకి వస్తుందని తెలిపాయి. మరోవైపు, తమిళనాడులో మెజార్టీ ఎగ్జిట్‌పోల్స్ డీఎంకే కూటమి అధికారంలోకి వస్తుందని అంచనా వేశాయి. ఈ రాష్ట్రంలో మొత్తం సీట్లు 234 కాగా.. కనీస మెజారిటీ 118. చాణక్య స్ట్రాటజీస్, పీపుల్స్ పల్స్, పీపుల్స్ ఇన్‌సైట్, ప్రజాపోల్, పీ-మార్క్, మ్యాట్రిజ్ సంస్థలు డీఎంకే, మిత్రపక్షాలు 120-168 సీట్ల మధ్య గెలుచుకుంటాయని పేర్కొన్నాయి. అన్నాడీఎంకే, మిత్రపక్షాలు 60-100 సీట్ల వరకు గెలుచుకోవచ్చని వెల్లడించాయి. సినీనటుడు విజయ్ ప్రభావం పెద్దగా ఉండబోదని సర్వే సంస్థలు తేల్చిచెప్పాయి. విజయ్‌కు 20 స్థానాలలోపే దక్కుతాయని పేర్కొన్నాయి.

ఎన్‌డీటీవీ -యాక్సిస్ మై ఇండియా సంస్థ మాత్రం విజయ్ నేతృత్వంలోని టీవీకే 98-120 సీట్లతో కింగ్‌మేకర్‌గా మారుతుందని, స్వయంగా అధికారంలోకి కూడా రావచ్చని తెలిపింది. రాష్ట్రంలో హంగ్ అసెంబ్లీ ఏర్పడుతుందని అంచనా వేసింది. కామాఖ్య ఎనలిటిక్స్ అనే సంస్థ కూడా 67-81 సీట్లతో టీవీకే కీలకపాత్ర పోషించనున్నట్లు తెలిపింది. మరో దక్షిణాది రాష్ట్రం కేరళలో పదేళ్ల తర్వాత కాంగ్రెస్ సారథ్యంలోని యూడీఎఫ్ కూటమి అధికారంలోకి రానుందని దాదాపుగా అన్ని సర్వే సంస్థలూ తెలిపాయి. ఈ రాష్ట్రంలో మొత్తం అసెంబ్లీ స్థానాలు 140 కాగా అధికారం చేపట్టాలంటే కనీసం 71 గెల్చుకోవాలి. యూడీఎఫ్ 75-90 స్థానాలు గెలుస్తుందని, అ?ధికార ఎల్డీఎఫ్ 49-68 స్థానాలకు పరిమితమవుతుందని సర్వే సంస్థలు అంచనా వేశాయి. బీజేపీకి మూడు నుంచి ఐదు సీట్లకు మించి రాకపోవచ్చని పేర్కొన్నాయి. కేంద్రపాలితప్రాంతం పుదుచ్చేరిలో (మొత్తం సీట్లు 30, మెజారిటీ సంఖ్య 16) ఎన్నార్సీ సారథ్యంలోని ఎన్డీయే కూటమి ముందంజలో ఉందని, అధికారం మళ్లీ ఆ కూటమిదేనని పలు సర్వే సంస్థలు వెల్లడించాయి. అయితే, విజయ్ పార్టీ టీవీకే పుదుచ్చేరిలో కూడా ఉనికిని చాటుకుంటుందని, నాలుగు సీట్ల వరకూ గెల్చుకోవచ్చని అంచనా వేశాయి. ఈశాన్య రాష్ట్రం అస్సాంలో బీజేపీ ప్రభంజనం వీస్తుందని అన్ని సర్వే సంస్థలూ తేల్చి చెప్పాయి. ఆ రాష్ట్రంలో 126 అసెంబ్లీ స్థానాలుండగా మెజారిటీ మార్కు 64. యాక్సిస్ మై ఇండియా, జన్‌మత్ పోల్స్, జేవీసీ, చాణక్య స్ట్రాటజీస్, పీపుల్ పల్స్, పల్స్ టుడే, సాస్ గ్రూప్, బెంచ్‌మార్క్ సర్వే తదితర సంస్థలు బీజేపీ 87-101 సీట్లు గెలుచుకుంటుందని అంచనా వేశాయి. కాంగ్రెస్ 23-36 సీట్లు గెలుచుకునే అవకాశం ఉందని వెల్లడించాయి.

# తుమ్మిడిహెట్టి 150 మీటర్లు..

- మహారాష్ట్రలో ముంపు లేకుండా బ్యారేజీ నిర్మాణం
- నేరుగా ఎల్లంపల్లికి గ్రావిటీతో 100 టీఎంసీల జలాలు
- కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి అనుమతి ఇప్పించాలి
- ఉన్నత స్థాయి సమీక్షలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి
- కిషన్‌రెడ్డిని కలిసి కోరాలని మంత్రి ఉత్తమ్‌కు ఆదేశం
- తుమ్మిడిహెట్టి నుంచి శ్రీపాద ఎల్లంపల్లికి నీటి తరలింపునకు 4 ప్రత్యామ్నాయాలు: ఉత్తమ్



**హైదరాబాద్, ఏప్రిల్ 29: మీడియా టుడే**
తుమ్మిడిహెట్టి బ్యారేజీని 150 మీటర్ల ఎత్తుతో నిర్మించడానికి వీలుగా చర్యలు తీసుకోవాలని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అధికారులను ఆదేశించారు. 152 మీటర్ల ఎత్తుతో కడితే మహారాష్ట్రలో ముంపు ఉంటుందని, మధ్యేమార్గంగా 150 మీటర్ల ఎత్తుతో నిర్మిస్తే ఆ ముంపు ఉండదని అధికారులు సీఎంకు తెలిపారు. పైగా, 100 టీఎంసీల గోదావరి జలాలను గ్రావిటీతో శ్రీపాద ఎల్లంపల్లికి తరలించేందుకు అవకాశం ఉంటుందని పేర్కొన్నారు. ఈ బ్యారేజీకి అనుమతి సాధించేందుకు కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి నుంచి సహకారం తీసుకోవాలన్నారు. ఇందు కోసం కిషన్‌రెడ్డికి లేఖ ఇవ్వాలని నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డికి సూచించారు. బుధవారం ఎంసీఆర్‌హెచ్చార్డీలోని క్యాంపు కార్యాలయంలో మంత్రి ఉత్తమ్, నీటిపారుదల శాఖ ఇంజనీర్లు, నిపుణులతో ముఖ్యమంత్రి ఉన్నతస్థాయి సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా తుమ్మిడిహెట్టి బ్యారేజీని ఎంత ఎత్తుతో కడితే ఏ మేరకు నీటిని తరలించేందుకు అవకాశం ఉంటుందనే దానిపై అధికారులు పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ఇచ్చారు. 149.50 మీటర్ల ఎత్తుతో కడితే 108.58 టీఎంసీల మేర నీటిని తరలించవచ్చని, 150 మీటర్ల ఎత్తుతో కడితే 129.23 టీఎంసీల దాకా తరలించే వీలుంటుందని వివరించారు. దాంతో సీఎం స్పందిస్తూ.. 148 మీటర్ల ఎత్తు విషయంలో మహారాష్ట్ర ఇదివరకే అంగీకారం తెలిపినందున మళ్లీ సంప్రదింపులు చేయాల్సిన అవసరం లేదన్నారు. 148 మీటర్ల ఎత్తుతో కట్టినా, 150 మీటర్ల ఎత్తుతోనైనా ముంపులో తేడా ఉండదని అధికారులు గుర్తు చేయగా... 150 మీటర్ల ఎత్తుతో బ్యారేజీ కట్టడానికి అవసరమైన కసరత్తు చేపట్టాలని ఆదేశించారు. కాగా, 148, 150, 152 మీటర్ల వద్ద ముంపుపై పుణెలోని కేంద్ర నీటి, విద్యుత్ పరిశోధన సంస్థ (సీడబ్ల్యూపీఆర్ఎస్) ఇప్పటికే అధ్యయనాలు కూడా చేసిందని అధికారులు సీఎంకు తెలిపారు. 148 మీటర్లతో నిర్మించినా, 150 మీటర్లతోనైనా.. ముంపు 300 ఎకరాల్లోపే ఉంటుందన్నారు. డాక్టర్ బీఆర్ అంబేద్కర్ ప్రాణహిత-చేవెళ్ల ప్రాజెక్టుపై రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటికే దాదాపు రూ.11 వేల కోట్లు ఖర్చు చేసిందని, కొన్ని చోట్ల కాల్వల నిర్మాణం కూడా జరిగిందని చెప్పారు. 71.5 కిలోమీటర్ల కెనాల్ నిర్మాణం కూడా పూర్తయిందన్నారు.

### హిందూ ధర్మ రక్షణకై కులాలు, రాజకీయాలకు అతీతంగా

## హిందువులు ఏకం కావాలి

- హిందూ ధర్మ పరిరక్షణ, వ్యక్తి నిర్మాణం ఆర్.ఎస్.ఎస్. ధ్యేయం...
- హిందూసేన వ్యవస్థాపకులు, భగవద్గీత ప్రచారకులు
- పూజ్య శ్రీశ్రీశ్రీ రాధామనోహర్ దాస్ స్వామి



**రాయికల్: మీడియా టుడే: ఏప్రిల్ 29:**
రాయికల్ మండల కేంద్రంలోని శ్రీ సరస్వతీ శిశు మందిరం ఆవరణలో హిందూ సమ్మేళన నిర్వహణ సమితి అధ్యక్షులు ఎనగందుల రమేష్, ప్రధాన కార్యదర్శి దాసరి గంగాధర్ ఆధ్వర్యంలో ఘనంగా హిందూ సమ్మేళనం నిర్వహించబడింది. ఈ కార్యక్రమానికి భగవద్గీత ప్రచారకులు, హిందూసేన వ్యవస్థాపకులు పూజ్య శ్రీశ్రీశ్రీ రాధామనోహర్ దాస్ స్వామి, ఆర్ఎస్ఎస్ తెలంగాణ ప్రాంత గ్రామ వికాస్ ప్రముఖ్ జిన్న సత్యనారాయణ రెడ్డి, మహిళా వక్త డిగ్రీ కళాశాల అధ్యాపకురాలు మచ్చ జ్యోత్స్న లు ప్రధాన వక్తలుగా హాజరై హిందూ సమాజ ఐక్యతపై పలు కీలక సందేశాలు ఇచ్చారు. ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ, హిందూ ధర్మ రక్షణ కోసం కులాలు, రాజకీయాలకు అతీతంగా ప్రతి హిందువు ఒకే వేదికపైకి రావాలని, హిందూ ధర్మాన్ని పరిరక్షించే వారినే ఎన్నుకోవాలని పిలుపునిచ్చారు. హిందుత్వం అనేది కేవలం మతపరమైన భావన కాకుండా, మానవాళి శ్రేయస్సు కోరే ప్రపంచంలోనే శ్రేయస్కరమైన ఉన్నత జీవన విధానమని, దేశభక్తి, సేవాభావం, నైతిక విలువలు పెంపొందించు కోవడం ద్వారా సమాజంలో సానుకూల మార్పులు సాధ్యమవుతాయని వివరించారు. దేశంలో హిందూ సంఘటన కోసం ఆర్ఎస్ఎస్ స్థాపించబడిందని, వందేళ్లుగా దేశభక్తి, ధర్మపరిరక్షణ, జాతీయ భావాలు కలిగిన దేశభక్తులను తయారు చేస్తోందని పేర్కొన్నారు. ఇతర సంస్థల, పార్టీల మాదిరిగా సంస్థకు జై, సంస్థలను నడుపుచున్న వారికి జై అంటారని కాని ఆర్.ఎస్.ఎస్ లో మాత్రం వాటికి భిన్నంగా భారత్ మాతాకీ జై అంటారని అన్నారు. ఆర్ఎస్ఎస్ అర్థం కావాలంటే, ఏం చేస్తుందో తెలియాలంటే ఇదొక్క ఉదాహరణ చాలని అన్నారు. పంచపరివర్తన ద్వారా కుటుంబ వ్యవస్థలో మార్పులు తీసుకురావాలని, కుటుంబ విలువలు, సామాజిక సమరసత, స్వదేశీ భావన, పర్యావరణ పరిరక్షణ, పౌర నియమాలు, బాధ్యతలను ప్రతి ఒక్కరూ పాటించాలని సూచించారు. అనైక్యత కారణంగా గతంలో దేశం ఎన్నో విభజనలను ఎదుర్కొందని గుర్తుచేస్తూ, ఇప్పటికైనా హిందువులు ఐక్యంగా ఉండటం అత్యవసరమని అన్నారు. ఈ కార్యక్రమంలో తహసిల్దారు నాగార్జున, ఏఎస్ఐ దేవేందర్ నాయక్, మున్సిపల్ వైస్ చైర్మన్ తురగ సౌజన్య శ్రీధర్ రెడ్డి, కల్లెడ చిన్న ధర్మపురి, కూనారపు అనూష-భూమేష్, తోపారపు ప్రశాంతి - సురేష్, వేముల మౌనిక-రాము, పుర్రె శ్రీధర్, గుడికోట ఆలయ చైర్మన్ మచ్చ శ్రీధర్, ఖండ కార్యవాహ్ వేల్పుల స్వామి యాదవ్, జిల్లా గ్రామ వికాస ప్రముఖ్ తోపారపు రవీందర్, డాక్టర్ రాజారెడ్డి, నగర కార్యవాహ్ చెంగలి మహేష్, ఖండ సామాజిక సమరసత ప్రముఖ్ ఎద్దండి రాజు, కాయితి గంగాధర్, సామల్ల సతీష్, కుర్మ మల్లారెడ్డి, గన్నవరం గంగాధర్, బోడ్గం మోహన్ రెడ్డి, చంద రమేష్, బస్వరాజ్, గాజెంగి అశోక్, పాల్గొన్నారు.

# మనది వికాసం..

## వైసీపీది విధ్వంసం..

- ప్రత్యర్థి పార్టీ కుట్రలకు కాలం చెల్లింది: సీఎం
- చేసిన అభివృద్ధిని.. తెచ్చిన మార్పును.. పడిన కష్టాన్ని జనాలకు వివరిద్దాం!
- ఫ్లెక్సీలు, ఫొటోలు, కుర్చీల దగ్గర గొడవలొద్దు
- నాకు, పవన్ కల్యాణ్‌కు మధ్య మంచి అనుబంధం
- క్షేత్రస్థాయిలో రెండు పార్టీల నేతలూ ఇలాగే ఉండాలి
- కేంద్రంతో గ్యాప్ లేదు.. ముున్ముందు కూడా రాకూడదు
- సీనియార్టీ, సిన్సియార్టీ, సోషల్ రీ-ఇంజనీరింగ్‌తో కమిటీ కూర్పు, సమర్థత చూసే లోకేశ్‌కు పదవి
- టీడీపీ కార్యవర్గ ప్రమాణ స్వీకారంలో బాబు వెల్లడి

**అమరావతి, ఏప్రిల్ 29 మీడియా టుడే**
గొడ్డలి పార్టీ చేస్తున్న విధ్వంసాన్ని అనునిత్యం ప్రజలకు చెప్పాల్సిన అవసరం ఉందని ముఖ్యమంత్రి చంద్రబాబు అన్నారు. అధికారంలో ఉండగా రాష్ట్రాన్ని నాశనం చేసింది చాలక, ఇప్పుడు కూడా కుట్రలు చేస్తున్నారని మండిపడ్డారు. కిల్లింగ్ మనస్తత్వంతో ఉన్న పార్టీకి సంక్షేమం పట్టదని, అభివృద్ధి అంటే గిట్టదని చంద్రబాబు దుయ్యబట్టారు. ప్రజలే మన పంథా అని ప్రతి ఒక్కరూ గుర్తుపెట్టుకుని పనిచేయాలని స్పష్టం చేశారు. టీడీపీ నూతన కార్యవర్గ ప్రమాణస్వీకార కార్యక్రమం బుధవారం టీడీపీ కేంద్ర కార్యాలయంలో జరిగింది. పొలిట్‌బ్యూరో, జాతీయ, రాష్ట్ర కమిటీలతో సీఎం చంద్రబాబు ప్రమాణస్వీకారం చేయించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వం నిధులు తీసుకువస్తుంటే, వాటిని అడ్డుకునే ప్రయత్నం ప్రత్యర్థులు చేస్తున్నారని విమర్శించారు. వారు అడ్డపడుతున్నా మనపై విశ్వాసంతో పెట్టుబడులు రాష్ట్రానికి పెద్దఎత్తున వస్తున్నాయన్నారు. ప్రత్యర్థి పార్టీ కుట్రలకు కాలం చెల్లిందని స్పష్టం చేశారు. "ఓసీడీ అనేది ఓ వ్యాధి. గొడ్డలి పార్టీకి ఇప్పుడు ఆవ్యాధి సోకింది. క్రెడిట్ చోరీ డిజార్డరుతో గొడ్డలి పార్టీ అనారోగ్యానికి గురైంది. వీళ్లని ఇలాగే వదిలేస్తే విశాఖకు గూగుల్‌నే కాదు, దేశానికి స్వాతంత్ర్యం కూడా తామే తెచ్చామని చెబుతారు. ఆపరేషన్ సిందూర్‌కు డ్రోన్లు తామే ఇచ్చామని ఆ పార్టీ చెప్పేలా ఉంది." అని ఎద్దేవా చేశారు. "సొంత బాబాయిని హత్య చేసి నెపం మనపై నెట్టారు. వాళ్ల కార్యకర్తను కారుతో తొక్కించి ఆ పాపాన్ని మనపై మోపారు. నా జీవితంలో రాజకీయ నేతలతో పోరాడాను. తొలిసారిగా నేరస్థులతో పోరాడు తున్నాను. మనది అభివృద్ధి. వాళ్లది అవినీతి. మనది వికాసం. వాళ్లది విధ్వంసం. మనం రిలాక్స్ అయితే అబద్ధాలు ప్రపంచమంతా తిరుగుతాయి. అందుకే ప్రజలను నిత్యం అప్రమత్తం చేయాలి." అని చంద్రబాబు వివరించారు. "తెలుగుదేశం పార్టీ అంటేనే క్రమశిక్షణ. కార్యకర్తల నుంచి అధ్యక్షుడి వరకు క్రమశిక్షణతో పనిచేయడం టీడీపీ మూల సిద్ధాంతం. ప్రజలతో సౌమ్యంగా వ్యవహరించాలి. ప్రజలకు, ప్రభుత్వానికి మధ్య వారధిగా నేతలు ఉండాలి. నేతలు, కార్యకర్తలు తప్పు చేస్తే పార్టీకి, ప్రభుత్వానికి చెడ్డపేరు వస్తుంది. మనం సుపరిపాలనా యజ్ఞం చేస్తున్నాం. ఈ సమయంలో నేతలు సరిగా వ్యవహరించకుంటే బాధ కలుగుతుంది. ఎవరైనా అధికారం ఉందని ఇగోలకు పోతే భవిష్యత్తులో నష్టం జరుగుతుంది. చిన్నపాటి కలహాలు కూడా రాకూడదు. ప్రధాని పాల్గొనే కార్యక్రమంలో సెక్యూరిటీ తనకు



అప్పగించిన పని తాను చేస్తుంది. దానికి నేను ఇగోకు వెళితే ఎలా? కీలక పదవుల్లో ఉన్నవారు తప్పు చేస్తే మీడియాలో హెడ్డింగ్‌లు వస్తాయి. పార్టీ క్రమశిక్షణను కూడా కాపాడాలి. వన్ టైమ్ ఎమ్మెల్యేలుగా ఉండొద్దు. మళ్లీ మళ్లీ ఎన్నిక కావాలి. అందరూ మనస్పర్థలు లేకుండా పనిచేయాలి. తాను లేకుండా ఎంపీ రాకూడదని ఎమ్మెల్యేలు అనడం సరికాదు. పార్టీ ఎవరికైతే టికెట్ ఇస్తుందో వారితోనే కార్యకర్తలు ఉంటారనేది ప్రతి నేత గుర్తుపెట్టుకోవాలి".

# బెంగళూరులో వర్ష బీభత్సం

### ఏడుగురి మృతి.. 10 మందికి గాయాలు



**బెంగళూరు, ఏప్రిల్ 29 మీడియా టుడే**
బెంగళూరు నగరంలో అకాల వర్షం బీభత్సం సృష్టించింది. బుధవారం సాయంత్రం నగర వ్యాప్తంగా ఒక్కసారిగా ఈదురుగాలులతో వడగండ్ల వాన కురిసింది. వందలాది చెట్లు నేలకొరిగాయి. మెజస్టిక్ ప్రాంతంలోని రైల్వేస్టేషన్ వద్ద భారీ చెట్టు కూలడంతో పలు కార్లు ధ్వంసమయ్యాయి. ఈ వర్షానికి శివాజీ నగర్‌లోని బౌరింగ్ ఆసుపత్రి ప్రహరీ గోడ కూలిపోయింది.

ఆ శిథిలాల కింద చిక్కుకుని ఏడుగురు మృతిచెందారు. పదిమందికిపైగా గాయపడ్డారు. శివాజీ నగర్ బస్టాండ్ నుంచి సెయింట్ బసిలికా చర్చ్‌కు వెళ్లే ప్రధాన రహదారికి ఒకవైపు సుమారు 10 అడుగుల ఎత్తున ఈ ప్రహరీ ఉంది. ఇటీవలే దీని మరమ్మతు పనులు ప్రారంభించారు. ఈ క్రమంలో గోడకు ఓవైపు మట్టి ఉండటంతో వర్షపు ధాటికి అది కూలిపోయినట్లు భావిస్తున్నారు. ఫుట్‌పాత్ వ్యాపారులు ఎండ తీవ్రత నుంచి రక్షణ కోసం ప్రహరీ పైనుంచి షేడ్ వేసుకున్నారు. వర్షం కురుస్తున్న సమయంలో వ్యాపారులు, పాదచారులు వాటి కింద నిలబడిన సమయంలో ప్రమాదం జరగడంతో మరణాల సంఖ్య పెరిగింది. మృతుల కుటుంబ సభ్యులకు సీఎం సిద్దరామయ్య రూ.5 లక్షల చొప్పున ఎక్స్‌గ్రేషియాను ప్రకటించారు.

# డేర్ కాలేజీలో "ప్రగతి పణాలిక- ప్రజా పాలన "




**మీడియా టుడే ఖమ్మం ప్రతినిధి :**

దరిపల్లి అనంత రాములు కాలేజ్ ఆఫ్ ఇంజనీరింగ్ అండ్ టెక్నాలజీ (పాలిటెక్నిక్, బీటెక్, ఎంబీఏ)లో ప్రజా పాలన – ప్రగతి ప్రణాళికలో భాగంగా తెలంగాణ రాష్ట్ర పోలీస్ మహిళా భద్రత విభాగం, యాంటీ హ్యూమన్ ట్రాఫికింగ్ యూనిట్ మరియు యాక్షన్ ఫర్ ఇంటిగ్రేటెడ్ డెవలప్మెంట్ సంస్థల సంయుక్త ఆధ్వర్యంలో విద్యార్థులకు అవగాహన కార్యక్రమం నిర్వహించబడింది. ఈ కార్యక్రమానికి ఖమ్మం షీ టీం ఎస్సై జ్యోతి ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ, విద్యార్థులు తమ వయస్సుకు తగిన విధంగా ప్రవర్తిస్తూ, ప్రస్తుత చట్టాలకు అనుగుణంగా మెలగాలని సూచించారు. క్రమశిక్షణతో కూడిన జీవన విధానం భవిష్యత్తు విజయానికి కీలకమని ఆమె తెలిపారు. కానిస్టేబుల్ సుధారాణి మాట్లాడుతూ, ప్రస్తుత కాలంలో చట్టాలు కఠినంగా అమలవుతున్న నేపథ్యంలో విద్యార్థులు అపరిచిత వ్యక్తులతో మరియు పరిసరాలపై అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఏవైనా అనుమానాస్పద సంఘటనలు గమనించిన వెంటనే స్థానిక పోలీసులకు లేదా హెల్ప్‌లైన్ కేంద్రాలకు సమాచారం ఇవ్వాలని కోరారు. ఈ సందర్భంగా కానిస్టేబుల్ భాస్కర్ మరియు యాక్షన్ ఫర్ ఇంటిగ్రేటెడ్ డెవలప్మెంట్ ఆఫీసర్ శ్రీనివాస్ విద్యార్థులతో మమేకమై, చట్ట పరిధిలో ఏది సరికాదు, ఏది సరైనది అనే అంశాలపై సమగ్ర అవగాహన కల్పించారు. కళాశాల అధిపతి డాక్టర్ దరిపల్లి కిరణ్ మాట్లాడుతూ, ప్రస్తుత పరిస్థితుల్లో చట్టాల పట్ల అవగాహనతో పాటు మంచి ప్రవర్తనను అలవరచుకోవడం ప్రతి విద్యార్థి బాధ్యత అని పేర్కొన్నారు. విద్యార్థి దశలో అలవాటు చేసుకునే క్రమశిక్షణ, సమయపాలన మరియు నైతిక విలువలు వారి భవిష్యత్తును నిర్మిస్తాయని తెలిపారు. చిన్నపాటి నిర్లక్ష్యం కూడా పెద్ద సమస్యలకు దారితీసే అవకాశం ఉన్నందున ప్రతి ఒక్కరు జాగ్రత్తగా వ్యవహరించాలని సూచించారు. సమాజానికి ఉపయోగపడే బాధ్యతగల పౌరులుగా ఎదగాలని విద్యార్థులకు ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ దరిపల్లి కిరణ్, కరస్పాండెంట్ దరిపల్లి స్వాతి, అకాడమిక్ ఇన్‌చార్జ్ చైతన్య, ఎన్‌సీసీ కేర్‌టేకర్, ఏవో చిరంజీవి, విభాగాధిపతులు ప్రవీణ్ కుమార్, మానస, సద్దాఫ్, శ్రీను, రవి కుమార్, శ్రీనివాస్, విజయ భవాని బోధనేతర సిబ్బంది ప్రసన్నలక్ష్మీ, రేహమతి, రామయ్య మరియు విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.

# ప్రజల గడప వద్దకే పరిపాలన

- సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం కట్టుబడి ఉంది
- రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి.
- 3 నెలల్లో న్యాయబద్ధమైన సమస్యలన్నింటినీపరిష్కరించేందుకు కార్యాచరణ -మే 4న మెగా జాబ్ మేళా - నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాలు
- వరి, మొక్కజొన్న పంటలను కనీస మద్దతు ధర (ఎం ఎస్ పి )పై కొనుగోలు
- కూసుమంచి మండలం పాలేరు గ్రామంలోని జవహర్ నవోదయ విద్యాలయ ప్రాంగణంలో నిర్వహించిన ప్రజాదర్బార్ కార్యక్రమంలో పాల్గొన్న మంత్రి పొంగులేటి.

**మీడియా టుడే ఖమ్మం ప్రతినిధి :**

ప్రజల సమస్యలను వారి గడప వద్దనే పరిష్కరించడం ప్రభుత్వ లక్ష్యమని, ప్రజా సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం కట్టుబడి ఉందని రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి తెలిపారు. బుధవారం కూసుమంచి మండలం పాలేరు గ్రామంలోని జవహర్ నవోదయ విద్యాలయ ప్రాంగణంలో నిర్వహించిన "ప్రజాదర్బార్ "కార్యక్రమంలో మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్, అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస్ రెడ్డి లతో కలిసి పాల్గొన్నారు.

**ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ**

ప్రజల ఆశలను గత పాలకులు విస్మరించడంతో ప్రజా ప్రభుత్వం ఏర్పడిందని, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో అధికారులు ప్రజల వద్దకు వెళ్లి సమస్యలు పరిష్కరించేలా అనేక కార్యక్రమాలు అమలు చేస్తున్నామని తెలిపారు. గతంలో ప్రజలు కార్యాలయాల చుట్టూ తిరిగినా సమస్యలు పరిష్కారం కాలేదని, ప్రభుత్వం ఏర్పడిన వెంటనే ప్రజాపాలన కార్యక్రమం ద్వారా అధికారులను ప్రజల వద్దకు పంపించి దరఖాస్తులు స్వీకరించి సమస్యలు పరిష్కరించామని అన్నారు. ప్రజాపాలనకు రెండేళ్లు పూర్తైన సందర్భంగా మరోసారి 99 రోజుల ప్రజా ప్రగతి ప్రణాళికను అమలు చేస్తున్నామని పేర్కొన్నారు. పాలేరు నియోజకవర్గంలో ప్రతి మండలాన్ని మూడు క్లస్టర్లుగా విభజించి, ప్రతి క్లస్టర్ పరిధిలో 10 నుంచి 13 గ్రామ పంచాయతీలను చేర్చి దరఖాస్తులు స్వీకరిస్తున్నామని తెలిపారు. మూడు నెలల్లో న్యాయబద్ధమైన సమస్యలన్నింటినీ పరిష్కరించేందుకు కార్యాచరణ రూపొందించామని, ప్రతి దరఖాస్తుపై జవాబుదారీతనంతో చర్యలు తీసుకుంటున్నామని అన్నారు. ప్రజా ప్రభుత్వం ఏర్పడిన తర్వాత మొదటి విడతలో నాలుగున్నర లక్షల ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయడం జరిగిందని, నిర్మాణ పురోగతిని బట్టి ప్రతి సోమవారం లబ్ధిదారుల ఖాతాల్లో బిల్లులు జమ చేయడం వల్ల ప్రభుత్వంపై విశ్వాసం పెరగడంతో ప్రజా దర్బార్‌లో వచ్చే దరఖాస్తులలో ఎక్కువ శాతం ఇందిరమ్మ ఇండ్ల కోసమే ఉంటున్నాయని తెలిపారు. ధరణి వల్ల రైతులు ఎదుర్కొన్న ఇబ్బందులను భూభారతి ద్వారా పరిష్కరించామని, సాదా బైనామా దరఖాస్తులను కూడా నిబంధనల ప్రకారం పరిష్కరిస్తామని మంత్రి స్పష్టం చేశారు. భూ సేకరణలో వచ్చిన సమస్యలను కూడా పరిష్కరిస్తూ, పెండింగ్ అంశాలను వారం రోజుల్లో పరిష్కరించేలా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. భూముల సమస్యలకు శాశ్వత పరిష్కారం కోసం ప్రతి జిల్లాలో 70 గ్రామాల్లో భూ సర్వే చేపడుతున్నామని, రిజిస్ట్రేషన్ సమయంలో తప్పనిసరిగా సర్వే చేసి మ్యాప్ నమోదు చేసే విధానం అమలు చేస్తున్నామని చెప్పారు. మనిషికి ఆధార్ కార్డు లాగా ప్రతి భూమికి ప్రత్యేకంగా భూధార్ నెంబర్ ఇచ్చే వ్యవస్థను ప్రవేశపెడుతున్నామని, పైలట్ ప్రాజెక్టుగా కొన్ని మండలాల్లో అమలు



చేస్తున్నామని, కూసుమంచి మండలంలో కూడా అమలు జరుగుతుందని తెలిపారు. అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాల అమలులో పాలేరు నియోజక వర్గం ముందుంటుందని మంత్రి పేర్కొన్నారు. ఇందిరమ్మ ఇండ్లు, కొత్త రేషన్ కార్డులు, 200 యూనిట్ల ఉచిత విద్యుత్తు, 500 రూపాయలకు గ్యాస్ సిలిండర్, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం వంటి పథకాలు అమలు చేస్తున్నామని తెలిపారు. రాష్ట్ర వ్యాప్తంగా వరి, మొక్కజొన్న పంటలను పెద్ద ఎత్తున రైతులు పండించారని, వాటిని కనీస మద్దతు ధరపై ప్రభుత్వం కొనుగోలు చేస్తోందని, పంటకు సంబంధించిన చెల్లింపులను రికార్డు సమయంలో రైతుల ఖాతాల్లో జమ చేస్తున్నామని తెలిపారు. మే 4న ఖమ్మంలో మెగా జాబ్ మేళా నిర్వహిస్తున్నామని, 80కి పైగా కంపెనీలు పాల్గొంటాయని తెలిపారు. నిరుద్యోగ యువత ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు.

**జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్ మాట్లాడుతూ**

కూసుమంచి మండలంలోని మొదటి క్లస్టర్ పరిధిలో నేడు ప్రజాదర్బార్ కార్యక్రమం నిర్వహిస్తున్నామని తెలిపారు. అధికార యంత్రాంగం ప్రజల వద్దకు వెళ్లి వారి సమస్యలను స్వీకరించి, నిబంధనల ప్రకారం త్వరితగతిన పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటుందని చెప్పారు. ప్రజల గడప వద్దకే పరిపాలన తీసుకు రావడం ప్రభుత్వ ముఖ్య లక్ష్యమని పేర్కొన్న కలెక్టర్, ప్రజల నుండి వచ్చిన ప్రతి దరఖాస్తుపై క్షేత్రస్థాయిలో విచారణ జరిపి అర్హులైన లబ్ధిదారులకు ప్రభుత్వ పథకాల ప్రయోజనాలు అందేలా చూస్తామని హామీ ఇచ్చారు. దరఖాస్తుల్లో సంపూర్ణ కాంటాక్ట్ వివరాలు ఇవ్వాలని ప్రజలకు సూచించారు.

**అనంతరం మే 4న జరిగే మెగా జాబ్ మేళా పోస్టర్‌ను మంత్రి ఆవిష్కరించారు.**

ఈ కార్యక్రమంలో వివిధ శాఖల జిల్లా అధికారులు, ఆర్డీఓ శ్రీనివాస్, సంబంధిత అధికారులు, ప్రజా ప్రతినిధులు, సర్పంచులు, ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.

# జాబితాపూర్ జెడ్పీహెచ్ఎస్ 'శత' గర్జన

## పదవ తరగతి ఫలితాల్లో విద్యార్థుల ప్రభంజనం







**జగిత్యాల జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 29 మీడియా టుడే న్యూస్**

పదవ తరగతి ఫలితాల్లో జాబితాపూర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు అద్భుత ప్రతిభ కనబరిచి పాఠశాల కీర్తిని దశదిశలా చాటారు. కష్టపడి చదివి, క్రమశిక్షణతో మెరుగైన మార్కులు సాధించి గ్రామానికి గర్వకారణంగా నిలిచారు.

**మెరిసిన ఆణిముత్యాలు**

ఈ ఫలితాల్లో బాలికలు పైచేయి సాధించి మేటిగా నిలిచారు. ప్రధానంగా ముగ్గురు విద్యార్థినులు అత్యుత్తమ మార్కులతో టాప్‌లో నిలిచారు. మొగిలిపాల నవ్య: 555 మార్కులతో ప్రథమ స్థానం సాధించి పాఠశాల టాపర్‌గా నిలిచింది. ?బి. ఉదియా: 545 మార్కులతో ద్వితీయ స్థానాన్ని కైవసం చేసుకుంది. బి. స్పందన: 534 మార్కులతో తృతీయ స్థానంలో నిలిచి ప్రతిభ చాటుకుంది. ?100% ఉత్తీర్ణతతో రికార్డు? ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు శేషశలపతి మాట్లాడుతూ.. ఈ ఏడాది తమ పాఠశాల 100% ఉత్తీర్ణత సాధించడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. ఉపాధ్యాయుల ప్రత్యేక శిక్షణ, విద్యార్థుల పట్టుదల వల్లే ఈ విజయం సాధ్యమైందని ఆయన పేర్కొన్నారు. ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు ప్రైవేట్ పాఠశాలలకు దీటుగా ఫలితాలు సాధించడంతో గ్రామస్తులు, విద్యార్థుల తల్లిదండ్రులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. ప్రతిభ చాటిన విద్యార్థులను గ్రామ పెద్దలు, పాఠశాల యాజమాన్య కమిటీ సభ్యులు ప్రత్యేకంగా అభినందించారు. రాబోయే రోజుల్లో వీరు మరిన్ని ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆకాంక్షించారు. పట్టుదలే పెట్టుబడిగా పెట్టి, పేదరికాన్ని జయించి విజయం సాధించిన ఈ విద్యార్థులు ఎంతోమందికి స్ఫూర్తిదాయకం!

# స్థంబాద్రి లక్ష్మీ నరసింహ స్వామి వారి జయంతి ఉత్సవాల్లో పాల్గొన్న మంత్రి తుమ్మల



మంత్రి తుమ్మల మాట్లాడు తూ స్థంబాద్రి లక్ష్మీ నరసింహ స్వామి జయంతి ఉత్సవాల సందర్భంగా పట్టు వస్త్రాలు సమర్పించే అదృష్టం నాకు కలిగింది తెలంగాణ రాష్ట్రం సుభిక్షంగా ఉండాలని స్వామి వారి దయ ఉండాలని కోరానుఈ సంవత్సరం వాతావరణ పరిస్థితులు ఏ విధంగా ఉన్నా రైతాంగానికి కరువు కాటకాలు లేకుండా ఉగ్ర నరసింహ స్వామి దయ ఉండాలని ప్రార్ధించారు.

# ప్రతి ఒక్కరు అధార్ కార్డు కలిగి ఉండాలి

## జిల్లా కలెక్టర్ హరిత



**కొమురం భీమ్ ఆసిఫాబాద్ ప్రతినిధి, ఏప్రిల్29( మీడియా టుడే)**

ప్రభుత్వ సంక్షేమ పథకాలు పొందాలంటే అధార్ కార్డు తప్పని సరి అని ప్రతి ఒక్కరు అధార్ కార్డు కలిగి వుండాలని కలెక్టర్ హరిత అన్నారు. బుదవారం సమీకృత కలెక్టరేట్ భవన సముదాయం లోని సమావేశ మందిరంలో జిల్లా స్థాయి అధార్ మానిటరింగ్ కమిటి సమావేశానికి అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు యువరాజ్ మార్మాట్, అడిషనల్ ఎస్పి అడ్మిన్ చిత్త రంజన్, కాగజ్ నగర్ సబ్ కలెక్టర్ శ్రద్దా శుక్ల, యు.ఐ.డి.ఎ.ఐ. స్టేట్ అసిస్టెంట్ మేనేజర్ నరేష్ తో కలిసి కలెక్టర్ హరిత పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో ప్రతి ఒక్కరు అధార్ కార్డు కలిగి వుండాలన్నారు. శీ నుండి 5 సవత్సరాల లోపు పిల్లలకు అధార్ కార్డు తప్పని సరి అన్నారు. 5 సంవత్సరాల నుండి 15 సంవత్సరాల లోపు వయస్సు 13781 మంది విద్యార్థులు అధార్ అప్ డేట్ చేసుకోలేదని 15 సంవత్సరాలు దాటినా వారు 5130 మంది విద్యార్థులు ఇంకా అధార్ అప్ డేట్ చేసుకోలేదని ప్రతి ఒక్కరు అప్ డేట్ చేసుకోవాలన్నారు. నీట్, ఎం సెట్, పోటి పరిక్షలకు బయో మెట్రిక్ హాజరు విధానం ఉంటుందని అధార్ అప్ డేట్ కాక పోతే బయోమెట్రిక్ హాజరు సమస్య ఉంటుందని తెలిపారు. పుట్టిన తేది రిజిస్ట్రేషన్ చేసుకునే సమయంలో అధార్ ను అనుసధానం చేసుకోవాలన్నారు. పి వి టి జి గ్రామాలలో ప్రతి ఒక్కరు అధార్ కార్డు కలిగి వుండేలా ప్రత్యేక అధార్ నమోదు శిబిరాలను ఏర్పాటు చేయాలన్నారు. అధార్ కార్డు లో 100 సంవత్సరాలు దాటిన వారి వివరాలు స్థానిక తహసిల్దార్ కార్యాలయాలలో సంప్రదించాలన్నారు. జిల్లాలో 87 అధార్ నమోదు కేంద్రాలు పని చేస్తున్నాయని వీటిని సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ సమావేశంలో ఈ డిస్ట్రిక్ మేనేజర్ గౌతం రాజ్, సంబందిత శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# కొప్పునూర్ ప్రభుత్వ ఎస్సీ బాలుర హాస్టల్లో పదవతరగతి పరీక్షల్లో వందశాతం విజయం



**మీడియా టుడే న్యూస్ చిన్నంబావి ఏప్రిల్ 29**

చిన్నంబావి : మండల పరిధిలోని కొప్పునూర్ ప్రభుత్వ ఎస్సీ బాలుర హాస్టల్లో ఈ ఏడాది జరిగిన పదవతరగతి పరీక్షల్లో నూటికి నూరుశాతం మంచి ర్యాంకుతో విజయం సాధించి గత సంవత్సరం రికార్డు నిలబెట్టారు. ఈ సందర్భంగా వసతి గృహ సంక్షేమ అధికారి రవీందర్ రెడ్డి పత్రికా ప్రకటన ద్వారా విద్యార్థులందరికి శుభాకాంక్షలు,అభినందనలు తెలియజేశారు. ఇందుకు కృషి చేసిన ట్యూటర్స్,సంబందించిన పాఠశాల ఉపాధ్యాయులకు కృతజ్ఞతలు అన్నారు. రాబోయే విద్యాసంవత్సరంలో కొత్తగా చేరాలనుకునే 3 నుంచి 10 వ తరగతి చదివే విద్యార్థుల పేరెంట్స్ ఈవేసవిసెలవులలోనే తమ పిల్లల కులం,ఆదాయం సర్టిఫికెట్స్ తహసీల్దార్ కార్యాలయం నుంచి తీసుకొని పెట్టుకోవాలి. వాటితో పాటు ఆధార్,,రేషన్ కార్డు జిరాక్స్ ప్రతులు,రెండు పాస్ పోర్ట్ సైజు ఫొటోస్ అవసరం అన్నారు. హాస్టల్లో చేరిన విద్యార్థులకు ప్రభుత్వం నిర్దేశించిన అన్ని వసతులు ఉచితశీగా కల్పించబడును. ఇట్టి సదవకాశన్ని విద్యార్థుల తల్లి,తండ్రులందరు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ప్రవేశ దరఖాస్తులు హాస్టల్లో ఉచితంగా లభిస్తాయని అన్నారు.

## తుమ్మల నాయకత్వానఅభివృద్ధి పనులు వేగవంతం



**మీడియా టుడే ఖమ్మంప్రతినిధి :**
ఖమ్మం నగర 58 వ డివిజన్ నందు వివేకా నగర్ కాలనీలో వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు చేతుల మీదుగా డ్రైన్ మరియు రోడ్ల అభివృద్ధికి గాను కోటి రూపాయలు ఫండ్ శాంక్షన్ చేసి దానిలో భాగంగా నేటి ఉదయం శంకుస్థాపన కార్యక్రమంలో పాల్గొని అనంతరం ఆ ఏరియా ఇంచార్జి కాంగ్రెస్ నాయకులు శెట్టి రంగారావు అధ్యక్షతన జరిగిన సభలో స్థానిక మంత్రి తుమ్మల నాగేశ్వరరావు మాట్లాడుతూ ఈ రెండున్నర సంవత్సరాల కాలంలో తమ ప్రభుత్వం ఈ డివిజన్ కు దాదాపు 5 కోట్ల వరకు నిధులు వెచ్చించి అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేసిన ప్రభుత్వంగా ముందుకు సాగుతుందని తన హయాంలో అభివృద్దే ధ్యేయంగా పనిచేస్తూ వచ్చానని అదేవిధంగా భవిష్యత్ లో కూడా అండగా ఉంటానని అన్నారు. ఈ కార్యక్రమంలో నగర మేయర్ పునుకొల్లు నీరజ, రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు, ఉప మేయర్ పాతిమా జోహార్, మార్కెట్ కమిటీ చైర్మన్ యరగర్లహనుమంతరావు,నగర అధ్యక్షులు నాగండ్ల దీపక్ చౌదరి, కాంగ్రెస్ నాయకులు సాధు రమేష్ రెడ్డి, మిక్కిలినేని నరేందర్, తోటకూరి శివయ్య, కమర్తపు మురళి, సోమిరెడ్డి ఉపేందర్ రెడ్డి, నల్లమల వేణు, ఆశయ్య, కూచిపూడి శ్రీనివాసరావు, కాలనీ వాసులు హనుమారెడ్డి, వీరభద్రం, కొప్పుల చంద్రశేఖర్, శేఖర్ రెడ్డి మరియు కృష్ణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## హుజూరాబాద్ పోలీస్ స్టేషన్‌లో నూతన అమరవీరుల స్మారకార్థం బ్యారక్

**సిబ్బంది విశ్రాంతి భవనాన్ని ప్రారంభించిన కరీంనగర్ పోలీసు కమీషనర్ గౌష్ ఆలం**



**కరీంనగర్ జిల్లా స్టాఫ్ రిపోర్టర్ : మీడియా టుడే , ఏప్రిల్ 29 :**
కరీంనగర్ జిల్లా హుజురాబాద్ పోలీస్ సిబ్బంది సంక్షేమం మరియు వారి వసతి సౌకర్యాలను మెరుగుపరిచే లక్ష్యంతో, కరీంనగర్ పోలీస్ కమిషనర్ గౌష్ ఆలం శుక్రవారంనాడు హుజూరాబాద్ పోలీస్ స్టేషన్ ఆవరణలో నూతనంగా నిర్మించిన "అమరవీరుల స్మారక బ్యారక్ " సిబ్బంది విశ్రాంతి భవనాన్ని ప్రారంభించారు.ఈ సందర్భంగా పోలీసు కమీషనర్ మాట్లాడుతూ విధి నిర్వహణలో ప్రాణాలర్పించిన అమరవీరుల త్యాగాలను స్మరించుకుంటూ,వారి గౌరవార్థం ఈ భవనాన్ని నిర్మించినట్లు తెలిపారు. నిరంతరం ప్రజల రక్షణ కోసం శ్రమించే పోలీస్ సిబ్బందికి మెరుగైన వసతి, మౌలిక సదుపాయాలు కల్పించడం వల్ల వారు మరింత ఉత్సాహంతో విధులు నిర్వహిస్తారని ఆయన పేర్కొన్నారు. సిబ్బంది ఆరోగ్యం మరియు సౌకర్యాల విషయంలో రాజీ పడకుండా, జిల్లాలోని అన్ని పోలీస్ స్టేషన్లలో పని వాతావరణాన్ని ఆధునీకరిస్తామని సీపీ హామీ ఇచ్చారు. తగిన వసతి సౌకర్యాలు ఉన్నప్పుడే అధికారులు అత్యవసర సమయాల్లో మరియు ప్రజలకు సేవ చేయడంలో మరింత సమర్థవంతంగా పనిచేయగలరని ఆయన ఈ సందర్భంగా గుర్తుచేశారు.ఈ కార్యక్రమంలో హుజూరాబాద్ ఏసీపీ మాధవి, స్థానిక ఇన్స్పెక్టర్లు కరుణాకర్, శ్రీనివాస్, రామకృష్ణ, ఎస్సైలు ఆవుల తిరుపతి, స్వాతి, క్రాంతి లతో పాటు ఇతర పోలీసు అధికారులు మరియు సిబ్బంది పాల్గొన్నారు.

## 2025-26 ఎస్ఎస్సి ఫలితాల్లో న్యూరిషి విద్యార్థులు

**జిల్లా టాపర్ గా నిలిచిన - బి. కార్తికేయ రెడ్డి 594/600**








**మహబూబ్నగర్ మీడియా టుడే ప్రతినిధి:**
న్యూ రిషి హై స్కూల్, విద్యార్థులు పదవ తరగతి ఉత్తమ ఫలితాలు సాధించు పాఠశాల ఖ్యాతిని చాటారు. ముఖ్యంగా ఈ పరీక్షల్లో అద్భుతమైన ఫలిత్నలు సాధించి తల్లిదండ్రులకు గర్వకారణంగా నిలిచి 594/600 , 586/600 580/600 550/600 మార్కులు సాధించారు.ఈ విజయంనికి కృషి చేసిన విద్యార్థులకు, మార్గ దర్శనం చేసిన ఉపాధ్యాయులకు, సహకరించిన తల్లిదండ్రులకు పాఠశాల యాజమాన్యం హృదయ పూర్వక అభినందనలు తెలిపారు.విద్యార్థుల మొక్క క్రమశిక్షణ, పట్టుదల, పాధ్యాయులు శ్రమ వల్లే ఈ గొప్ప విజయం సాధ్యమైంది మా విద్యార్థులు పాఠశాలకు గర్వం కారణం అని న్యూ రిషి పాఠశాల చైర్మెన్ చంద్రకళ వెంకటయ్య ఉన్నారు. డైరెక్టర్లు పూజిత మోహన్ రెడ్డి సార్ , శిరిష ప్రవీణ్ కుమార్, సుశాంత్ కృష్ణ మాలతి గారు. మరియు మరియు పాఠశాల ఇంచార్జి అధ్యాపక బృందం అందరూ విద్యార్థుల ఫలితాల పట్ల హర్షం వ్యక్త పరుస్తూ, అభినందనలు తెలియ జేశారు.

# రసాయన శాస్త్రంలో వై.బాలాజీరావుకు పీహెచ్‌డీ



**పటాన్ చెరు ప్రతినిధి, మీడియా టుడే, ఏప్రిల్ 29 :**
హైదరాబాదులోని గీతం స్కూల్ ఆఫ్ సైన్స్, రసాయన శాస్త్ర విభాగం పరిశోధక విద్యార్థి వై. బాలాజీరావు (ఎన్.ఎఫ్.సీ. హైదరాబాదు పూర్వ జనరల్ మేనేజర్) డాక్టరేట్ కు అర్హత సాధించారు. 'భారత అణు ఇంధన సబ్-అసెంబ్లీ తయారీ ప్రక్రియలోఉపయోగించే యురేనియం, జిర్కోనియం, జిర్కోనియం ఆధారిత మిశ్రమ లోహాలు, ఉక్కుల రసాయన లక్షణాల నిర్ధారణ కోసం కొత్త విశ్లేషణాత్మక అనువర్తనాల అభివృద్ధికి ఒక నూతన, క్రమబద్ధమైన అధ్యయనం' చేసి, ఆయన సిద్ధాంత వ్యాసాన్ని సమర్పించారు. ఈ పరిశోధనకు మార్గదర్శనం వహిస్తున్న గీతం స్కూల్ ఆఫ్ సైన్స్ రసాయన శాస్త్ర విభాగం అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ పీ.వీ. నాగేంద్ర కుమార్ బుధవారం విడుదల చేసిన ప్రకటనలో ఈ విషయాన్ని వెల్లడించారు. విశ్లేషణాత్మక కచ్చితత్వం, సామర్థ్యం, సుస్థిరతను మెరుగుపరచడానికి ఈ అధ్యయనం అయాన్ క్రోమాటోగ్రఫీ (ఐసీ), ఇండక్టివ్లీ కపుల్డ్ ప్లాస్మా-అటామిక్ ఎమిషన్ స్పెక్ట్రోస్కోపీ (ICP-AES) గ్లో డిశ్చార్జ్ ఆప్టికల్ ఎమిషన్ స్పెక్ట్రోస్కోపీ (GD-OES) వంటి అధునాతన పద్ధతులను సమన్వయం చేస్తుందని తెలియజేశారు. విశ్లేషణాత్మక వ్యర్థాలను, నిర్వహణ ఖర్చులను తగ్గిస్తూ, వేగవంతమైన, అధిక-ఉత్పత్తి విశ్లేషణను సాధ్యంచేసే అనేక వినూత్న పద్ధతులను డాక్టర్ బాలాజీరావు అభివృద్ధి చేశారన్నారు. ఆయన చేసిన కృషి, ఘన నమూనాల విశ్లేషణ, రామన్ స్పెక్ట్రోస్కోపీని ఉపయోగించి ఆన్ లైన్ ప్రక్రియ పర్యవేక్షణ, జూ-
~ూూూ యొక్క విస్తరించిన అనువర్తనాలతో సహా, భవిష్యత్ దృష్టితో కూడిన విధానాలను కూడా ప్రతిపాదిస్తుందని తెలిపారు. ఇవి అణు పదార్థాలలో నాణ్యత హామీని మెరుగుపరచడానికి దోహదపడ తాయన్నారు. ఈ అధ్యయనం, అణు ఇంధన సంస్థ (ఎన్.ఎఫ్.సీ) వద్ద ఉన్న కీలకమైన విశ్లేషణాత్మక సవాళ్లను పరిష్కరిస్తుందని, భారతదేశపు అణుశక్తి, హరిత ఇంధన కార్యక్రమాలకు మద్దతు ఇస్తుందని తెలియజేశారు. డాక్టర్ బాలాజీరావు సిద్ధాంత వ్యాసం పీహెచ్.డీ. పట్టాకు అర్హత సాధించడం పట్ల గీతం హైదరాబాదు అదనపు ఉపకులపతి ప్రొఫెసర్ డీ.ఎస్.రావు, గీతం రెసిడెంట్ డైరెక్టర్ డీవీవీఎస్ఆర్ వర్మ, స్కూల్ ఆఫ్ సైన్స్ ప్రిన్సిపాల్ డాక్టర్ ఎం.రెజా, రసాయన శాస్త్ర విభాగాధిపతి డాక్టర గౌసియా బేగం, పలు విభాగాల అధిపతులు, అధ్యాపకులు, సిబ్బంది తదితరులు అభినందించినట్టు ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

# సీడ్ ఆర్గనైజర్లు, కంపెనీలు ఒప్పందంతో ముందుకెళ్లాలి

**కంపెనీలు సకాలంలో డబ్బులు చెల్లించకంటే తగు చర్యలు తీసుకుంటాం**

**ఎరువులు, విత్తన దుకాణాలను వ్యవసాయ అధికారులు తనిఖీలు చేస్తుండాలి**

**టాస్క్ ఫోర్స్ సమావేశంలో జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్**

**జోగులాంబ గద్వాల జిల్లా మీడియా టుడే ప్రతినిధి (ఏప్రిల్ 29)**
జోగులాంబ గద్వాల జిల్లా విత్తన పత్తి పంటకు ఎంతో ప్రసిద్ధి చెందిందని సీడ్ ఆర్గనైజర్లు కంపెనీలు ఒప్పందంతో ముందుకెళ్తే రైతులకు ఎలాంటి ఇబ్బందులు ఉండవని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ అన్నారు.ఐడిఓసి సమావేశపు మందిరంలో బుధవారం టాస్క్ ఫోర్స్ సీడ్ కాటన్‌పై సీడ్ ఆర్గనైజర్లు కంపెనీలు వ్యవసాయ శాఖ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ పలు కంపెనీలు కొన్ని నెలలుగా బకాయిలను చెల్లించకపోవడంతో అటు ఆర్గనైజర్లు ఇటు రైతులు ఇబ్బందులు పడాల్సి వస్తుందన్నారు.సీడ్ కంపెనీలు ఎలాంటి ఆలస్యం లేకుండా పెండింగ్ డబ్బులను వెంటనే చెల్లించాలని లేదంటే యాజమాన్యాలకు షోకాజు నోటీసులు ఇవ్వాలని స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. అలాగే కంపెనీలు నిర్ణీత గడువులోనే విత్తనాల సర్టిఫైడ్ పరీక్షలు పూర్తి చేసి నివేదికలు సమర్పించాలని ఆదేశించారు. రైతులు ఆర్గనైజర్లు కంపెనీల మధ్య త్రైపాక్షిక ఒప్పందాలు తప్పనిసరి అని కలెక్టర్ స్పష్టం చేశారు.ఈ ఒప్పందాలలో చెల్లింపుల గడువులు బాధ్యతలు గడువులోపు డబ్బులు చెల్లించుకుంటే జరిమానాలు తదితర అంశాలు స్పష్టంగా ఉండాలని సూచించారు.ఒప్పందం లేకుండా విత్తన కొనుగోలు లేదా ఉత్పత్తి కార్యకలాపాలు అనుమతించబోమని అన్నారు సీడ్ కంపెనీలు రైతులకు తగిన శిక్షణ సాంకేతిక మార్గదర్శకాలు అందించడం లేదని గుర్తించామని ఇకనైనా క్షేత్రస్థాయి సందర్శనలు శిక్షణ కార్యక్రమాలునిర్వహించాలని ఆదేశించారు. రైతుల విత్తన పత్తి పంటల ఉత్పత్తి నాణ్యత పెరగడానికి ఇది కీలకమని పేర్కొన్నారు.జిల్లాలో వేలాది మంది రైతులు సీడ్ ఉత్పత్తికి ప్రతి ఏటా పెద్ద ఎత్తున విత్తన పత్తి పంటను సాగు చేస్తున్నారని కంపెనీలు ఆర్గనైజర్లతో సమన్వయం లేకపోతే మొత్తం వ్యవస్థ దెబ్బతింటుందని ఈ సందర్భంగా




కలెక్టర్ పేర్కొన్నారు.అనంతరం జిల్లా కలెక్టర్ టాస్క్ ఫోర్స్ అధికారులతో ప్రత్యేకంగా సమావేశమై మాట్లాడారు జిల్లాలోని ఎరువులు విత్తనాల దుకాణాలలో సంబంధిత వ్యవసాయ శాఖ అధికారులు తరచు తనిఖీలు చేయాలన్నారు.ఆయా దుకాణాల వద్ద యజ మానులు విధిగా స్టాక్ వివరాలు ధరల పట్టిక తదితర ప్రదర్శించడమే కాక ఇతర రికార్డులను పక్కాగా నిర్వహించాలన్నారు. అనుమతులు ఉన్న కంపెనీల ప్యాకెట్లు కాకుండా విడిగా ఎవరైనా విత్తనాలు అమ్మితే కేసులు నమోదు చేయాలని ఫెయిల్ అయిన విత్తనాలను విడిగా ఉంచాలని ఆదేశించారు నకిలీ విత్తనాలు జిల్లాలోకి రాకుండా చెక్ పోస్ట్ ల వద్ద పటిష్ట తనిఖీలు నిర్వహించాలన్నారు. వ్యవసాయ శాఖ అధికారులు నిబద్ధతతో పనిచేయాలని విధుల్లో నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు తీసుకుంటామన హెచ్చరించారు.ఈ సమా వేశంలో అదనపు ఎస్పీ శంకర్ జిల్లా వ్యవసాయ శాఖ అధికారి వీరప్ప ఇతర అధికారులు సీడ్ ఆర్గనైజర్లు కంపెనీల ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# జనగణనలో ప్రతి ఒక్కరూ విధిగా పాల్గొనండి

**పటాన్ చెరు శాసన సభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి**

**జనగణనలో వివరాలు నమోదు చేసుకున్న ఎమ్మెల్యే జిఎంఆర్**




**పటాన్ చెరు ప్రతినిధి, మీడియా టుడే, ఏప్రిల్ 29 :**
జన గణనలో ప్రతి ఒక్కరూ పాల్గొని దేశ పురోభివృద్ధిలో భాగస్వాములు కావాలని పటాన్ చెరు శాసన సభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి నియోజకవర్గ ప్రజలకు పిలుపునిచ్చారు. బుధవారం పటాన్ చెరులోని తన నివాసంలో స్వీయ జన గణనను ప్రారంభించారు. తనతో పాటు తన కుటుంబ సభ్యుల వివరాలను నమోదు చేయించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ దేశ అభివృద్ధికి జనగణన ఎంతో కీలకమని.. ఖచ్చితమైన వివరాల ద్వారా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజల కోసం సమర్థవంతమైన సంక్షేమ పథకాలు రూపొందించడంలో ఉపయోగపడుతుందన్నారు. ఆధునిక టెక్నాలజీ వినియోగించడం ద్వారా జనగణన ప్రక్రియ మరింత సులభతరమైందన్నారు. ప్రజలు యాప్ ద్వారా స్వీయ జనగణన సైతం చేసుకోవచ్చని తెలిపారు. అధికారులు ఇళ్లకు వచ్చిన సమయంలో పూర్తి వివరాలు అందించాలని.. ఎటువంటి గోప్యతకు చోటు ఇవ్వకూడదని విజ్ఞప్తి చేశారు. దీని ద్వారా బడుగు బలహీన వర్గాల జీవన స్థాయి ప్రమాణాలు, వెనుకబాటుతనం, విద్య స్థాయి, తదితర అంశాల పైన స్పష్టమైన సమాచారం లభిస్తుందన్నారు. ప్రజలు అందించే ప్రతి సమాచారం పూర్తి భద్రతతో ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సైబరాబాద్ మునిసిపల్ కార్పొరేషన్ పటాన్చెరు డిప్యూటీ కమిషనర్ జ్యోతి రెడ్డి, ఏ ఆర్ ఓ అమరేందర్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# కరీంనగర్ "శాతవాహన రసాయన శాస్త్ర విభాగానికి " పేటెంట్ మంజూరు

**అంతర్జాతీయ స్థాయి పరిశోధనలు అవసరం -ఆచార్య ఉమేశ్ కుమార్**



**కరీంనగర్ జిల్లా స్టాఫ్ రిపోర్టర్ : మీడియా టుడే , ఏప్రిల్ 29 :**
కరీంనగర్‌లోని శాతవాహన విశ్వవిద్యాలయానికి, భారత ప్రభుత్వానికి చెందిన ఇండియన్ పేటెంట్ కార్యాలయం ద్వారా పేటెంట్ విజయవంతంగా ఆమోదం పొందిందని హర్షం వ్యక్తం చేశారు. ఈ పేటెంట్‌ను రసాయన శాస్త్ర విభాగానికి చెందిన డా. ఎ. జయంతి, అసోసియేట్ ప్రొఫెసర్, డా. ఎన్. మల్లా రెడ్డి అభివృద్ధి చేశారు. వీరి పరిశోధన శీర్షిక: " బెంజిమిడాసోల్-1,2,4-ట్రయాజోల్ డెరివేటివ్స్ ఆజ్ ఆంటీకాన్సర్ ఏజెంట్స్ అండ్ ద మెథడ్ ఆఫ్ ప్రిపరేషన్ దేర్‌ఆఫ్ " పరిశోధనకు ఆర్థిక సహాయం అందించిన " టి జి సి ఓ ఎస్ టి " సంస్థకు ఆవిష్కర్తలు తమ కృతజ్ఞతలు తెలుపుతూ ఈ సాధన ఔషధ రసాయన శాస్త్ర, క్యాన్సర్ పరిశోధన రంగాలలో గణనీయమైన పురోగతిని సూచిస్తుంది. క్యాన్సర్ నిరోధక సామర్థ్యం కలిగిన సరికొత్త బెంజిమిడాజోల్--1,2,4-ట్రయాజోల్ ఉత్పన్నాలను రూపకల్పన చేసి, వాటి తయారీకి సమర్థవంతమైన పునరుత్పాదక అభివృద్ధి చేయడంపై దృష్టి సారించారు.ఈ పేటెంట్ ఆమోదం ద్వారా యూనివర్సిటీకి ప్రస్తుత పేటెంట్ నిబంధనల ప్రకారం 20 సంవత్సరాలపాటు ప్రత్యేక మేధో సంపత్తి హక్కులు లభిస్తాయి. ఇది ఆవిష్కరణకు చట్టపరమైన రక్షణను కల్పించడంతో పాటు, దాని వాణిజ్యీకరణకు అవకాశాలను పెంచుతుంది. తద్వారా ఈ పరిశోధన యొక్క మౌలికత, వ్యవహారిక అనువర్తనీయత సమాజానికి ఉపయోగకరమైన విలువలను ప్రతిబింబిస్తుంది.ఈ సందర్భంగా ఉపకులపతి ఆచార్య యు. ఉమేష్ కుమార్ రిజిస్ట్రార్ ఆచార్య . పి. సతీష్ కుమార్ అభినందనలు తెలుపుతూ పరిశోధకుల కృషిని ప్రశంసిస్తూ, ఇటువంటి విజయాలు విశ్వవిద్యాలయ విద్యాప్రమాణాలను పరిశోధన ఖ్యాతిని జాతీయ, అంతర్జాతీయ స్థాయికి తీసుకువెళ్తాయని పేర్కొన్నారు.ఆవిష్కర్తలు ఈ సందర్భంగా విశ్వవిద్యాలయం, ఉపకులపతి, రిజిస్ట్రార్, ఇతర ఉన్నతాధికారులు, బోధన, బోధనేతర సిబ్బందికి తమ హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు.

# మహిళలు, పిల్లల భద్రతపై భోరోసా సెంటర్ సిబ్బంది అవగాహన




**జోగులాంబ గద్వాల జిల్లా మీడియా టుడే ప్రతినిధి (ఏప్రిల్ 29)**

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నిర్వహిస్తున్న ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా ఐదవ అంశం మహిళల భద్రత పిల్లల భద్రత మాదకద్రవ్యాల నిర్మూలన సందర్భంగా ఈరోజు జిల్లా మహిళా భరోసా సెంటర్ సిబ్బంది జిల్లా ఎస్పీ టి. శ్రీనివాస రావు, ఖూా ఆదేశాల మేరకు జిల్లా కేంద్రం లోని ప్రభుత్వ హాస్పిటల్ గ్లాస్ ఫ్యాక్టరీ అంగన్ వాడి సెంటర్ గోనుపాడు మల్దకల్ మండల కేంద్రంలో అంగన్ వాడి టీచర్లకు పని చేసే మహిళలకు పని ప్రదేశాలలో లైంగిక వేధింపులకు గురి అయినపుడు ఎలాంటి జాగ్రత్తలు తీసుకోవాలి పొక్సో యాక్ట్ ప్రాముఖ్యత ఎలా సంప్రదించాలి మొదలగు విషయాల గురించి అవగాహనా కల్పించారు. మహిళలపై వేధింపులు జరిగిన ఎలాంటి ఆకృత్యాలు జరిగినా వాటిని ఉపేక్షించకుండా పోలీసులకు ఫిర్యాదు చేయాలని వేధింపులపై ఫిర్యాదు చేస్తేనే వాటిని అరికట్టవచ్చునని సూచించారు.మహిళలు విద్యార్థులు పిల్లల భద్రతలో చట్టాలు బలోపేతం చేయబడ్డాయని గుర్తు చేశారు. పిల్లల కు బ్యాడ్ టచ్ గుడ్ టచ్ గురించిఅవగాహన కల్పించడం జరిగింది.లింగ సమానత్వం గురించి వివరించడం జరిగింది.సైబర్ క్రైం సామాజిక మాధ్యమాల వల్ల కలిగే నష్టాల గురించి వివరించారు.ఽశీశ్రీశ్రీ-టతీవవ అబఎఎవతీం 100,1098 ,1930 ప్రాముఖ్యత ను వివరించడం జరిగింది.ఈ కార్యక్రమలలో భరోసా కో ఆర్డినేటర్ శివాని సిబ్బంది స్రవంతి ఆమనీ శిరీష కవిత అంగన్ వాడి టీచర్లు ఇతర మహిళలుపాల్గొన్నారు.

### రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగుల సంక్షేమమే ధ్యేయంగా పెండింగ్ బకాయిల కోసం

# ఈరోజు 1000 కోట్ల రూపాయల నిధులను విడుదల చేయడం జరిగింది

**ఉద్యోగులు ప్రభుత్వంలో అంతర్భాగమని, వారి దీర్ఘకాలిక సమస్యల పరిష్కారానికి**

**మా ప్రభుత్వం కట్టుబడి ఉందని ఉపముఖ్యమంత్రి, ఆర్థిక శాఖ మంత్రి శ్రీ మల్లు భట్టి విక్రమార్క అన్నారు.**

**బాపట్ల కృష్ణమోహన్, మీడియా టుడే, ఏప్రిల్ 29:**

రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగుల దీర్ఘకాలిక సమస్యల పరిష్కారమే లక్ష్యంగా ప్రభుత్వం మరో కీలక ముందడుగు వేసింది. రాష్ట్ర ఉపముఖ్యమంత్రి, ఆర్థిక శాఖ మంత్రి శ్రీ మల్లు భట్టి విక్రమార్క స్పష్టమైన ఆదేశాల మేరకు, ఉద్యోగుల పెండింగ్ బకాయిల కోసం ?1000 కోట్ల నిధులను ప్రభుత్వం ఈరోజు విడుదల చేసింది. ?గత ఏడాది ఉద్యోగ సంఘాలతో జరిగిన చర్చల సందర్భంగా ప్రభుత్వం నెలకు ?700 కోట్లు విడుదల చేస్తామని హామీ ఇచ్చింది. ఆ ప్రకారంగా మార్చి 2026 వరకు ప్రతినెల ఉద్యోగులకు ఇచ్చిన మాటను ప్రభుత్వం అమలు చేసింది. అయితే, ఉద్యోగుల ఆర్థిక అవసరాలను, వారు పడుతున్న ఇబ్బందులను స్వయంగా గమనించిన ఉపముఖ్యమంత్రి శ్రీ భట్టి విక్రమార్క, ఈ ఆర్థిక సంవత్సరం నుంచి ఆ మొత్తాన్ని ?1000 కోట్లకు పెంచాలని నిర్ణయించారు. ఇందులో భాగంగానే ఏప్రిల్ నెలకు సంబంధించిన వెయ్యి కోట్ల రూపాయలను యుద్ధ ప్రాతిపదికన విడుదల చేశారు. తద్వారా పదవీ విరమణ చేసిన ఉద్యోగుల పట్ల ప్రభుత్వం అత్యంత సానుకూలంగా స్పందించింది. అక్టోబర్ 2025 వరకు పెండింగ్‌లో ఉన్న రిటైర్డ్ ఉద్యోగుల ఖాఖీ (+వఅవతీఖశ్రీ ౖాతీశీజఱఅవత్ ఖీబఅన) బకాయిలన్నింటినీ ఈ నిధులతో పూర్తిగా క్లియర్ చేశారు. తమ పదవీ విరమణ ప్రయోజనాల కోసం ఎదురుచూస్తున్న వేలాది మంది సీనియర్ సిటిజన్లకు ఇది గొప్ప ఊరటనిచ్చే



అంశం. ఉద్యోగుల ఆరోగ్య అవసరాలకు సంబంధించి మెడికల్ బిల్లులను ఒక్క రోజు కూడా ఆలస్యం చేయకుండా, ప్రాధాన్యతా క్రమంలో ఎప్పటికప్పుడు చెల్లించాలని ప్రభుత్వం అధికారులను ఆదేశించింది. ప్రస్తుతం మెడికల్ బిల్లుల చెల్లింపులు అత్యంత వేగంగా జరుగుతున్నాయి. ?మెడికల్ బిల్లులు, స్కాలర్‌షిప్‌లు, ?ఉద్యోగుల ఆరోగ్య భద్రత విషయంలో రాజీ పడకూడదని ప్రభుత్వం నిర్ణయించింది. ఒక్కరోజు కూడా జాప్యం లేకుండా మెడికల్ బిల్లుల చెల్లింపులు రెగ్యులర్‌గా జరిగేలా యంత్రాంగం చర్యలు చేపట్టింది. "ఉద్యోగులు ప్రభుత్వంలో భాగస్వాములు; వారి సమస్యలను పరిష్కరించడం మా బాధ్యత" అనే నినాదంతో ప్రభుత్వం ముందుకు వెళ్తోంది.

# మత్తు పదార్థాలపై ఉక్కుపాదం మోపాలి

**జిల్లా కలెక్టర్ హరిత**



**కొమురం భీమ్ ఆసిఫాబాద్ ప్రతినిధి, ఏప్రిల్ 29( మీడియా టుడే)**

జిల్లాలో గంజాయి సాగు చేసిన, వినియోగించిన, రవాణ ,చేసే వారిని గుర్తించి వారి పై కఠిన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ హరిత అన్నారు. బుదవారం సమీకృత కలెక్టరేట్ భవన సముదాయంలోని సమావేశ మందిరం లో జిల్లా నార్కోటిక్ కంట్రోల్ భ్యూరో సమావేశానికి అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు యువరాజ్ మోర్మాట్ అదనపు ఎస్పి అడ్మిన్ చిత్ర రంజన్, కాగజ్ నగర్ సబ్ కలెక్టర్ శ్రద్ధ శుక్లా తో కలిసి కలెక్టర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో గంజాయి సాగు, గంజాయి వినియోగం, అక్రమ రవాణ చేసే వారి పై నిఘా పెట్టి కఠిన చర్యలు తీసుకోవాలన్నారు. గంజాయి ,ఇతర మత్తు పదార్థాలు సేవించడం వల్ల ఆరోగ్యాలు పాడై కుటుంబాన్ని ఆర్థికంగా తీవ్ర నష్టాన్ని మిగిలిస్తున్నారని, మత్తులో వుండి ఎన్నో నేరాలకు కారనమౌతున్నారని కలెక్టర్ పేర్కొన్నారు. గంజాయి సాగు చేసే వారిని గుర్తించి వారికి ప్రభుత్వమూ నుండి అందే సంక్షేమ పథకాలను రద్దు చేయాలన్నారు. ప్రతి ఒక్కరికి గంజాయి సేవించడం వల్ల కలిగే నష్టాల పై అవగాహన పర్చలన్నారు. పాఠశాల విద్యార్థులు, కళాశాల విద్యార్థులకు గంజాయి, సేవించడం వల్ల ఉజ్వల భవిష్యత్తు దెబ్బతింటుందని వాటి వల్ల జరిగే నష్టాల పై విద్యార్థులకు అవగాహన కల్పించాలన్నారు. పాఠశాలల, కళాశాలల సమీపంలో వుండే పాన్ టేలాలు,కిరణా దుకాణాల పై నిఘా పెట్టాలని అన్నారు. కల్లు కశీపొండ్ లలో సి సి కెమెరాలు ఏర్పాటు చేయాలనీ తెలిపారు. ఆటో డ్రైవర్లు, బస్ డ్రైవర్లు, రోజు వారి కూలీలకు, గంజాయి సేవించడం వల్ల జరిగే నష్టాల పై అవగాహన పర్చాలన్నారు. వాహనాలు, ఆటోలను ప్రతి రోజు తనిఖీలుచేపట్టాలన్నారు. ప్రభుత్వ వసతి గృహాలు, ఆశ్రమ పాఠశాలలో డ్రగ్ వినియోగం వల్ల జరిగే నష్టాల పై విద్యార్థులకు అవగాహన కల్పించాలన్నారు. ప్రతి గ్రామములో కళాజాత బృందాలతో గంజాయి సాగు, చేసిన, సేవించిన, రవాణ చేసె వారి పై కఠిన చర్యలు ఉంటాయని ఆ దిశగా గ్రామాలలో అవగాహన కార్యక్రమాలు చేపట్టాలన్నారు. మత్తు రహిత జిల్లాగా, ఆరోగ్య కరమైన జిల్లాగా,తీర్చి దిద్దేవిదంగా అధికారులు సమన్వయం తో కృషి చేయాలన్నారు. ప్రభుత్వం చేపట్టిన ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమాలలో భాగంగా మత్తు పదార్దాలు సవించడం వల్ల జరిగే నష్టాల పై ప్రతి ఒక్కరికి తెలియ పర్చాలన్నారు. వైద్య బృందాలు , సిబ్బంది ప్రతి పాఠశాలలు , కళాశాలలను సందర్శించి విద్యార్థుల మానసిక స్థితిని, ఆరోగ్య లక్షణాలను గుర్తించాలన్నారు. సరిహద్దు రాష్టాల నుండి మత్తు పదార్దాలు అక్రమ రవాణ జరుగకుండా వాహనాలను విస్తృతంగా తనిఖీలు చేపట్టాలన్నారు. మెడికల్ షాపులలో లబించే అధిక మోతాదు మందుల విక్రయాల పై తనిఖీలు నిర్వహించాలన్నారు.ఈ సమావేశం లో సంబందిత శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# మహిళా వ్యతిరేకి కాంగ్రెస్‌కు బుద్ధి చెప్పుతాం

**బీజేపీ సంగారెడ్డి జిల్లా అధ్యక్షురాలు గోదావరి**

**రామచంద్రాపురం/ పటాన్ చెరు ప్రతినిధి, మీడియా టుడే, ఏప్రిల్ 29**

మహిళా రిజర్వేషన్ బిల్లు ను మోదీ ప్రభుత్వం తీసుకోవస్తే కాంగ్రెస్ అడ్డుకొని మహిళా ద్రోహిగా మరిందని బీజేపీ సంగారెడ్డి జిల్లా అధ్యక్షురాలు అన్నారు. సంగారెడ్డి జిల్లా పటాన్ చెరులో మహిళా ఆగ్రహ యాత్ర , కాగడాల ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మహిళా మోర్చా రాష్ట్ర అధ్యక్షురాలు శిల్పారెడ్డి, బీజేపీ రాష్ట్ర నాయకురాలు ఉమారాణి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ .మహిళలు, దళితులు, గిరిజనులు చట్టసభల్లో అడుగు పెట్టకుండా కాంగ్రెస్ దశాబ్దాలుగా అడ్డు పడుతోందన్నారు. మహిళలకు రాజ్యాధికారం దక్కకూడదనే ఉద్దేశంతో వారసత్వ పార్టీలన్నీ మహిళా రిజర్వేషన్ బిల్లును అడ్డుకున్నారని తెలిపారు. ' చట్టసభల్లో ప్రాతినిధ్యం లభిస్తుందన్న మహిళల ఆశలపై కాంగ్రెస్ నీళ్లు చల్లింది. ఇచ్చిన హామీలు




నెరవేర్చక తెలంగాణ మహిళల్ని మోసం చేసిన రేవంత్ రెడ్డి, మహిళా బిల్లును అడ్డుకొని పైశాచిక ఆనందం పొందిన విషయాన్ని మహిళా లోకం గమనిస్తోంది. అన్ని విధాల మహిళలను వంచిస్తున్న కాంగ్రెస్, దాని మిత్రపక్షాలకు మహిళామణులు తగిన బుద్ధి చెప్పే రోజు ఎంతో దూరం లేదు.' అని గోదావరి అన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ కౌన్సిలర్ విజయలక్ష్మి, నాయకురాలు భవాని, రాణి తదితరులు ఉన్నారు.

# పక్కాగా జనగణన జరగాలి

# సజావుగా ధాన్యం కొనుగోలు

**జిల్లా అదనపు కలెక్టర్ నగేష్**



**మెదక్ జిల్లా (మీడియా టుడే) ఏప్రిల్ 29**

పక్కాగా జనగణన జరగాలని , ధాన్యం సేకరణ సజావుగా నిర్వహించాలని అదనపు కలెక్టర్ నగేష్ సిబ్బందికి సూచించారు. బుధవారం నిజాంపేట మండల కేంద్రంలో జనగణన తీరును డోర్ టు డోర్ తిరిగి పరిశీలించారు అనంతరం ఫ్యాక్స్ ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ నాగేష్ మాట్లాడుతూ.. జనగణను పూర్తిస్థాయిలో నిర్వహించి ప్రజల నుంచి పూర్తి సమాచారాన్ని రాబట్టాలని, జనగణనలో ప్రజలందరినీ భాగస్వామ్యం చేయాలని సిబ్బందికి సూచించారు. అనంతరం ఫ్యాక్స్ ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేసి తూకం ప్రక్రియను పరిశీలించారు. సరిగా తూకం వేయాలని, సజావుగా ధాన్యం కొనుగోలు నిర్వహించాలని అధికారులను ఆదేశించారు.ఈ కార్యక్రమంలో స్థానిక అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

## సీఎం రేవంత్ రెడ్డిని కలిసిన

## తెలంగాణ రాష్ట్ర కొత్త డీజీపీ సీవీ ఆనంద్



**బాపట్ల కృష్ణమోహన్, మీడియా టుడే, ఏప్రిల్ 29:**

ముఖ్యమంత్రి శ్రీ ఎ. రేవంత్ రెడ్డి గారిని రాష్ట్ర డీజీపీగా నియమితులైన సీవీ ఆనంద్ గారు కమాండ్ కంట్రోల్ సెంటర్‌లో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి గారు నూతన డీజీపీ గారికి అభినందనలు తెలియజేశారు

## SSC ఫలితాల్లో శిశుమందిర్ విద్యార్థుల ప్రభంజనం

**కరీంనగర్ జిల్లా స్టాఫ్ రిపోర్టర్**
**మీడియా టుడే , ఏప్రిల్ 29 :**



కరీంనగర్ స్థానిక శ్రీ సరస్వతి శిశుమందిర్ హై స్కూల్ (ఇంగ్లీష్ మీడియం) విద్యార్థులు ూాజ 2026 పరీక్షల్లో అద్భుత విజయాన్ని సాధించారు. ఈ సంవత్సరం మొత్తం 44 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరుకాగా, అందరూ ఉత్తీర్ణులై 100% ఫలితాలను నమోదు చేశారు.ఇందులో 16 మంది విద్యార్థులు 500 పైగా మార్కులు సాధించడం విశేషం. ముఖ్యంగా ఉమ్మారెడ్డి నిశ్విత 570 మార్కులతో స్కూల్ టాప్ స్కోరర్‌గా నిలిచి ప్రతిభ చాటుకుంది.ఈ విజయానికి కృషి చేసిన విద్యార్థులు, తల్లిదండ్రులు, ఆచార్యులు మరియు పాఠశాల సిబ్బందిని పాఠశాల ప్రధానాచార్యులు మోర రణధీర్, ఇంజనీర్ కోల అన్నారెడ్డి,డాక్టర్ చక్రవర్తుల రమణచారి,ఎలగందుల సత్యనారాయణ, మెచినేని దేవేందర్ రావు, గట్టు శ్రీనివాస్, కొత్తూరు ముకుందం, డాక్టర్ ఎలాగందుల శ్రీనివాస్ పులాల శ్యామ్, తాటి రాజేశ్వర్ రావు, రాపర్తి శ్రీనివాస్, నడిపెల్లి దీన్ దయాల్, అప్పిడి వకుల దేవి,మరియు ఇతర కమిటీ సభ్యులు అభినందించారు.

## దళిత రత్న ఎల్‌విఆర్ మనవరాలని ఆశీర్వదించిన ఆర్ జె సి కృష్ణ

**మీడియా టుడే ఖమ్మం ప్రతినిధి :**



ఖమ్మం జిల్లా ఎమ్మార్పీఎస్ టీఎస్ జాతీయ ఉపాధ్యక్షుడు లంక వెంకటేశ్వర్లు ఎల్ వి ఆర్ దళితరత్న అవార్డు గ్రహీత మనవరాలు 'విన్సీ ప్రశస్త 'ముద్దుల మనవరాలకు చెవులు కుట్టించుట పుట్టినరోజు కార్యక్రమం కు ఎస్‌బి ఐ టి వ్యవస్థాపకులు మాజీ మార్కెట్ చైర్మన్ బిఆర్ఎస్ సీనియర్ నాయకులు గుండాల కృష్ణ ఆశీర్వదించడం జరిగినది. కుటుంబ సభ్యులు అందరూ అన్న కి శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది. గుండాల కృష్ణ అన్న ని శాలువాతో సత్కరించడం జరిగింది అని ఎల్ వి ఆర్ తెలిపారు.

## దళిత రత్న ఎల్‌విఆర్ మనవరాలని ఆశీర్వదించిన ఆర్ జె సి కృష్ణ

**మీడియా టుడే ఖమ్మం ప్రతినిధి :**

ఖమ్మం జిల్లా ఎమ్మార్పీఎస్ టీఎస్ జాతీయ ఉపాధ్యక్షుడు లంక వెంకటేశ్వర్లు ఎల్ వి ఆర్ దళితరత్న అవార్డు గ్రహీత మనవరాలు 'విన్సీ ప్రశస్త 'ముద్దుల మనవరాలకు చెవులు కుట్టించుట పుట్టినరోజు కార్యక్రమం కు ఎస్ బి ఐ టి వ్యవస్థాపకులు మాజీ మార్కెట్ చైర్మన్ బిఆర్ఎస్ సీనియర్ నాయకులు గుండాల కృష్ణ ఆశీర్వదించడం జరిగినది. కుటుంబ సభ్యులు అందరూ అన్న కి శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది. గుండాల కృష్ణ అన్న ని శాలువాతో సత్కరించడం జరిగింది అని ఎల్ వి ఆర్ తెలిపారు.



## సైబర్ క్రైమ్ , సమాచార మాధ్యమాల ద్వారా ఏర్పడిన

# చెడు స్నేహాల వలలో పడి అనర్థాల గురికావద్దు

**-జిల్లా కలెక్టర్ కె. హైమావతి**



**చిగురుమామిడి మండల రిపోర్టర్ : మీడియా టుడే , ఏప్రిల్ 29 :** బుధవారం సమీకృత జిల్లా కార్యాలయ సముదాయంలోని సమావేశ మందిరంలో ప్రజాపాలన- ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణ ప్రణాళికలలో భాగంగా నర్సింగ్ కళాశాల విద్యార్థులకు సైబర్ క్రైమ్ పైన నిర్వహించిన అవగాహన కార్యక్రమంలో సిద్దిపేట జిల్లా కలెక్టర్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణ ప్రక్రియ లో ఈ వారం పిల్లల భద్రత, నో డ్రగ్స్ ప్రచారం పైన అవగాహన కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు.మీకందరికీ ప్రతిదీ మాకు తెలుసు అనే భ్రమలో కలిగిన వయసు మీది. నిజం, అబద్ధం అనేది గ్రహించకుండా త్వరగా అట్రాక్టివ్ అవుతారని తెలిపారు.ముందు రోజుల్లో ఇంటర్నెట్, టెక్నాలజీ అవసరం మేరకు వాడుకోవాలని సూచించారు. మన ప్రజ్ఞ, విచక్షణతో ఎంత వరకు ఉపయోగించుకోవాలనే విజ్ఞతతో ప్రతి ఒక్కరికి కలిగిఉండాలి.వాట్సప్, పలు సోషల్ మీడియాలో రకరకాల కొత్త వారితో ఎక్కువ మంది స్నేహాలు చేస్తూ ఉంటారు. అలా చెయ్యడం వలన సమయం, చదువు, జీవితం లో చాలా అనర్థాలకు గురవుతున్నారు. చాలా మంది అక్కడక్కడ విద్యార్థులు ఆత్మహత్య చేసుకున్న సంఘటనలు చూస్తున్నాం దానికికారణం సోషల్ మీడియా స్నేహాలు మాత్రమే..కుటుంబానికి ఎక్కువ ప్రాధాన్యత ఇవ్వాలని బయట ఎంత తక్కువ మంది స్నేహితులు ఉంటే జీవితం అంత ప్రశాంతంగా ఉంటుందని తెలిపారు. పిల్లలను తల్లిదండ్రులు 20 సంవత్సరాలు పెంచారు. వారి కళలను, ఏ లక్ష్యం మేరకు చదివిస్తున్నారో ఆ లక్ష్యాన్ని చేరుకోవాలి. తల్లిదండ్రులు కళలను నెరవేర్చాలి.ఆధ్యాత్మిక భావన, యోగ, ద్యానం చేసుకుని పాసిటివ్ దృక్పథంలో కలిగిఉండాలి.బయట సమాజంలో ఎలాంటి సమస్యలు ఎదురైన ముందుగా కుటుంబ సభ్యులకు మాత్రమే తెలపాలని సూచించారు. విద్య పరంగా సమస్యలు ఎదురైతే ఉపాధ్యాయులు కు తెలపాలి. కొన్ని సమస్యలకు పరిష్కారం కాలంమే నిర్ణయిస్తుంది. చదువు, పరీక్షలు, డ్యూటీ, ఫ్యామిలీ అంతే మీ ప్రపంచం. ఒక లక్ష్యాన్ని ఎంచుకుని లక్ష్య సాధనకు నిరంతరం శ్రమించాలని జీవితంలో ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆల్ ద బెస్ట్ తెలిపారు.సోషల్ మీడియా సైబర్ క్రైమ్ లో చాలా మంది లింక్స్ ఓపెన్ చెయ్యడం, చెడు పరిచయాలను దగ్గరికి రానివ్వకూడదనీ మీ మేధస్సు మీ ఆధీనంలో ఉంచుకోవాలని మీ క్షేమం ముఖ్యం.సైబర్ క్రైమ్ మరియు డ్రగ్స్ బారిన పడకుండా జిల్లా సంక్షేమ శాఖ, పోలీస్ శాఖ వారు అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నారని ఎలాంటి ఇబ్బందులు ఎదురైతే పలు టోల్ ఫ్రీ నంబర్ స్పందించాలి.ఈ కార్యక్రమంలో జిల్లా సంక్షేమ శాఖ అధికారి శారద, సీడీపీఓ రాము, ఇంచార్జీ డిఎం అండ్ఎచ్ఓ, వన్ టౌన్ సిఐ వాసుదేవరావు, తదితరులు పాల్గొన్నారు.

# రామాయంపేట్‌లో విద్యార్థులకు సైబర్, డ్రగ్స్‌పై అవగాహన

**మెదక్ జిల్లా (మీడియా టుడే) ఏప్రిల్ 29**

సైబర్ నేరాల నివారణలో విద్యార్థుల పాత్ర కీలకండ్రగ్స్ రహిత సమాజ నిర్మాణానికి యువత సహకారం అవసరంసైబర్, డ్రగ్స్‌పై పోరులో విద్యార్థులే ముందుండాలిమెదక్ జిల్లా అదనపు ఎస్పీ విక్రమ్ కుమార్ సింగ్ ఐపీఎస్ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా నిర్వహిస్తున్న 99 రోజుల ప్రత్యేక కార్యక్రమంలో భాగంగా, మెదక్ జిల్లా పోలీస్ శాఖ ఆధ్వర్యంలో రామాయంపేట్ పట్టణ పరిధిలో విద్యార్థులకు సైబర్ నేరాలు, డ్రగ్స్ దుష్ప్రభావాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మెదక్ జిల్లా అదనపు ఎస్పీ విక్రమ్ కుమార్ సింగ్ ఐపీఎస్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఆధునిక సాంకేతిక యుగంలో సైబర్ నేరాలు రోజురోజుకూ పెరుగుతున్నాయని తెలిపారు. ముఖ్యంగా విద్యార్థులు సోషల్ మీడియా, ఆన్‌లైన్ గేమ్స్, డిజిటల్ లావాదేవీల వినియోగంలో అప్రమత్తంగా ఉండాలని సూచించారు. అపరిచితుల నుంచి వచ్చే ఫోన్ కాల్స్, సందేశాలు, ఈ-మెయిల్స్, లింక్‌లను నమ్మవద్దని, వ్యక్తిగత సమాచారం, బ్యాంకు ఖాతా వివరాలు, ఓటీపీ వంటి గోప్యమైన వివరాలను ఎవరికీ చెప్పకూడదని హెచ్చరించారు. సైబర్ మోసాలకు గురైతే వెంటనే 1930 హెల్ప్‌లైన్‌కు ఫోన్ చేయాలని లేదా సమీప పోలీస్ స్టేషన్‌ను సంప్రదించాలని సూచించారు.అదేవిధంగా యువతను లక్ష్యంగా చేసుకుని మత్తు పదార్థాల వ్యాప్తి పెరుగుతోందని అన్నారు. డ్రగ్స్ వినియోగం వ్యక్తిగత



జీవితానికే కాకుండా కుటుంబం, సమాజంపై కూడా తీవ్ర ప్రభావం చూపుతుందని వివరించారు. డ్రగ్స్‌కు అలవాటు పడితే విద్య, ఆరోగ్యం, భవిష్యత్తు ప్రమాదంలో పడతాయని తెలిపారు. చెడు స్నేహితుల ప్రభావానికి లోనుకాకుండా, తమ లక్ష్యాల సాధనపై దృష్టి పెట్టాలని విద్యార్థులకు సూచించారు.సోషల్ మీడియాను సద్వినియోగం చేసుకోవాలని, తప్పుడు ప్రచారాలు, అసభ్యకర పోస్టులు, నకిలీ అకౌంట్ల బారిన పడకుండా జాగ్రత్తగా ఉండాలని కోరారు. అనుమానాస్పద సంఘటనలు గమనించినా, మత్తు పదార్థాల విక్రయాలపై సమాచారం తెలిసినా వెంటనే పోలీసులకు తెలియజేయాలని అన్నారు.కార్యక్రమంలో తూప్రాన్ డీఎస్పీ నరేందర్ గౌడ్, రామాయంపేట్ సీఐ వెంకట రాజా గౌడ్, ఎస్ఐ బాలరాజు, అధ్యాపకులు, విద్యార్థులు, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# నియంత్రణ లేని “బెల్టు”లు పల్లెల్లో మద్యం రాజ్యం

**»»Say No to Drugsμ’ ఒక వైపు సిండికేట్ సామ్రాజ్యం మరో వైపు**



**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బ్యూరో వాసు,ఏప్రిల్29(మీడియా టుడే):** భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో ఒక వైపు అధికారులు “ఝఖఎ చీశ్ శీ ణతీబస్త్రం” అంటూ అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తూ యువతను మత్తు పదార్థాల నుంచి దూరం చేయాలని పిలుపునిస్తుండగా, మరో వైపు పినపాక మండలంలో మద్యం సిండికేట్ సామ్రాజ్యం నిర్బంధం లేకుండా విస్తరిస్తోంది. బయ్యారం పరిసరాల్లో వైన్ షాపుల సిండికేట్ ఆధ్వర్యంలో గ్రామాల వరకు మద్యం సరఫరా జరుగుతూ, బెల్ట్ షాపులు పట్టగొడుగుల్లా పెరిగిపోతున్నాయి. అధికారికంగా నిషేధితమైన ఈ బెల్ట్ షాపులే ఇప్పుడు గ్రామీణ ప్రాంతాల్లో ప్రధాన విక్రయ కేంద్రాలుగా మారడం ఆందోళన కలిగిస్తోంది.

**గల్లీ గల్లీ బెల్ట్ షాపుల జాలం...**

**కోడి కూయకముందే తెరుచుకుంటున్న బెల్ట్ దుకాణాలు...**

పినపాక మండలంలో బెల్ట్ దుకాణాల దందా హద్దులు మీరుతోంది. కోడి కూయకముందే, ఉదయం వెలుగు రాకముందే ఈ అనధికారిక మద్యం దుకాణాలు తెరుచుకుంటున్నాయి.నిబంధనలకు పూర్తిగా విరుద్ధంగా తెల్లవారుజామునే మద్యం విక్రయాలు ప్రారంభమవుతూ,రోజంతా కొనసాగుతున్నాయి. గ్రామాల్లో అధికారిక వైన్ షాపుల సమయాలు ఉన్నప్పటికీ, బెల్ట్ షాపులు మాత్రం ఎలాంటి నియంత్రణ లేకుండా నడుస్తుండటం ఆశ్చర్యం కలిగిస్తోంది.వైన్ షాపుల నుంచే సరఫరా అవుతున్న మద్యం బెల్ట్ దుకాణాలకు భారీగా చేరి, అక్కడ అధిక ధరలకు విక్రయాలు జరుగుతున్నాయి. తెల్లవారుజామునే మద్యం సేవించడం, కుటుంబాల్లో కలహాలు పెరగడం వంటి సమస్యలు తీవ్ర రూపం దాలుస్తున్నాయి. పల్లెల్లో మద్యం సులభంగా అందుబాటులో ఉండటంతో, చిన్న వయసులోనే అలవాట్లు పెరుగుతున్నాయని పెద్దలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

**బెల్ట్ షాపుల్లోనే సిట్టింగులు..**

ఇంకా ఆందోళనకర విషయం ఏమిటంటే... బెల్ట్ షాపుల్లోనే సిట్టింగులు ఏర్పాటు చేసి, బార్ అండ్ రెస్టారెంట్ మాదిరిగా చికెన్, మటన్,గుడ్లు, ఆమ్లెట్ వంటి ఆహార పదార్థాలు అందిస్తున్నారు. దీంతో యువత మద్యం వైపు మరింతగా ఆకర్షితమవుతున్నారు.వైన్ షాపుల నుంచే ఆటోలు, ద్విచక్ర వాహనాలపై కాటన్ల కొద్దీ మర్యం బెల్ట్ షాపులకు తరలిస్తున్నా అధికారులు చూసి చూడనట్లు వ్యవహరిస్తున్నారనే విమర్శలు వెల్లువెత్తు తున్నాయి .నియంత్రణ లేకుండా సాగుతున్న మద్యం సరఫరా అటు యువత ఇటు మధ్యతరగతి కుటుంబాలపై తీవ్రమైన ప్రభావం చూపుతోందని సామాజికవేత్తలు హెచ్చరిస్తున్నారు.

**స్పందించని ఎక్సైజ్ శాఖ.**

ఇంత బహిరంగంగా అమ్మకాలు జరుగుతున్నా ఎక్సైజ్ శాఖ స్పందించకపోవడం తీవ్ర విమర్శలకు దారితీస్తోంది. బెల్ట్ దుకాణాలపై దాడులు జరగకపోవడం, బాధ్యులపై చర్యలు లేకపోవడం వెనుక కారణాలపై అనుమానాలు వ్యక్తమవుతున్నాయి.క్షేత్రస్థాయిలో చర్యలు లేకపోవడం, బెల్ట్ షాపులపై దాడులు జరగకపోవడం వల్లే సిండికేట్ మరింత బలపడుతోందనే అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. అధికారులు ప్రచారాలకు మాత్రమే ప్రాధాన్యతను ఇస్తూ...చర్యలు తీసుకోవడంలో మాత్రం విఫలమౌతున్నారనే విమర్శలు వెల్లువెత్తుతున్నాయి.ఇప్పటికైనా అధికారులు కఠిన చర్యలు తీసుకుని సిండికేట్ దందాను అరికట్టి, బెల్ట్ షాపులను పూర్తిగా నిర్మూలించాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు.ఫిర్యాదు చేయడానికి ప్రయత్నించినా ఎక్సైజ్ అధికారులు ఫోన్లు కలవడం లేదని, కలిసినా లిఫ్ట్ చేయరని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

## ప్రభుత్వ పాఠశాలలో అద్భుత విజయం

**మీడియా టుడే గరిడేపల్లి ఏప్రిల్ 29:**



గరిడేపల్లి మండలంలోని (ఎస్ఎస్ సి) పదవ తరగతి పరీక్షా ఫలితాలు(2026) ఈ క్రింది విధంగా ఉన్నవి మండలంలోని ఎనిమిది (8)జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలు కేజీబీవీ (1) మోడల్ స్కూలు(1) ప్రైవేట్ పాఠశాల(1) మొత్తం 11 పాఠశాలలు కలవు మండలంలో 263 మంది విద్యార్థులకు గాను 261 మంది విద్యార్థిని విద్యార్థులు ఉత్తీర్ణులైనారు 99.23 పర్సెంట్ ఉత్తీర్ణత సాధించారు 150 మంది బాలురు 113 మంది బాలికలు గాను ఇద్దరు బాలురు మాత్రమే ఫెయిల్ అయినారు, మండలంలో అత్యధిక మార్కులతో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల గరిడేపల్లి, విద్యార్థి నాగార్జున పు మని బ్రహ్మచారి తండ్రి ధర్మచారి, 548 మార్కులతో ప్రథమ స్థానం పొందినారు,అదేవిధంగా జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల రాయినిగూడెం, విద్యార్థిని బి.వెన్నెల తండ్రి అంజయ్య 542 మార్కులతో మండలంలో రెండవ స్థానములో ఉత్తీర్ణత సాధించారు, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల కీతావారిగూడెం, విద్యార్థి నకిరేకంటి భార్గవ్ తండ్రి ఉపేందర్ 535 మార్కులతో మూడవ స్థానంలో ఉత్తీర్ణత సాధించారు, మండలంలో 11 పాఠశాలల్లో 9 పాఠశాలల్లో 100 శాతంఉత్తీర్ణత సాధించారు,మంచి ఉత్తీర్ణత సాధించినందుకు గాను, అత్యధిక ప్రతిభ కనబరిచిన విద్యార్థిని, విద్యార్థుల లకు వారి తల్లిదండ్రులకు, విద్యాభివృద్ధికి తోడ్పడినటువంటి ఉపాధ్యాయిని, ఉపాధ్యా యులకు మండల ప్రజలకు మండల విద్యాధికారి పానుగోతు చత్రు నాయక్ అభినందనలు కృతజ్ఞతలు, తెలియజేశారు,ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు సాయిల్, ఖాజా మొయినుద్దీన్, సిఆర్పిలు అశోక్ కుమార్, రామకృష్ణ,మణి, నాగేంద్రమ్మ, ,కోటయ్య పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సుడిగాలి పర్యటన



**కరీంనగర్ జిల్లా స్టాఫ్ రిపోర్టర్ : మీడియా టుడే, ఏప్రిల్ 29 :** తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ ఎస్సీ సెల్ చైర్మన్, మానకొండూర్ ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ బుధవారం మానకొండూర్ నియోజకవర్గంలో సుడిగాలి పర్యటన చేశారు. ఈ సందర్భంగా ఆయన పలు వివాహాది శుభకార్యాలకు హాజరయ్యారు. సిద్దిపేట జిల్లా చిన్నకోడూర్ మండలం మల్లారం గ్రామంలోని ఉజ్వల కన్వెన్షన్ హాల్లో జరిగిన ఇల్లంతకుంట మండలం జవహరిపేట గ్రామానికి చెందిన అన్నాడి జమున – నాగిరెడ్డి దంపతుల కుమారుడు మహేందర్ రెడ్డి వివాహానికి డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ హాజరై నూతన వధూవరులను ఆశీర్వదిస్తూ శుభాకాంక్షలు తెలిపారు.

**వల్లంపట్లలో**

ఇల్లంతకుంట మండలం వల్లంపట్ల గ్రామ పంచాయతీ వార్డు సభ్యుడు మాందాల నరేందర్ వివాహం ఇటీవల వివాహం జరుగగా, ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ బుధవారం వారి స్వగృహానికి వెళ్లి నూతన వధూవరులను ఆశీర్వరించారు.

**కందికట్కూర్ లో...**

ఇల్లంతకుంట మండలం కందికట్కూర్ గ్రామంలో పాత్రికేయుడు జక్కుల శ్రీనివాస్ దంపతులు నూతనంగా నిర్మించుకున్న ఇందిరమ్మ ఇంట్లోకి బుధవారం గృహప్రవేశం జరిగింది. ఈ కార్యక్రమానికి మానకొండూర్ ఎమ్మెల్యే, టీపీసీసీ ఎస్సీ సెల్ చైర్మెన్ డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ హాజరయ్యారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ దంపతులకు అభినందిస్తూ శుభాకాంక్షలు తెలియజేశారు.

**రేకుర్తిలో...**

గన్నేరువరం మండలం చొక్కరావుపల్లి గ్రామానికి చెందిన చిట్కూరి లక్ష్మీ – అనంత రెడ్డి దంపతుల కుమారుడు కరుణాకర్ రెడ్డి వివాహం కరీంనగర్ జిల్లా కేంద్రంలోని రేకుర్తి రాజశ్రీ గార్డెన్స్ లో జరిగింది. ఈ వివాహ వేడుకకు మానకొండూర్ ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో ఇల్లంతకుంట,గన్నేరువరం మండలా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కోమటిరెడ్డి భాస్కర్ రెడ్డి, ముస్కు ఉపేందర్ రెడ్డి, మండల పరిషత్ మాజీ అధ్యక్షుడు ఊట్కూరి వెంకట రమణారెడ్డి, పార్టీ నాయకులు అల్లూరి శ్రీనాథ్ రెడ్డి,కొమ్మెర రవీందర్ రెడ్డి, తాళ్లపల్లి సంపత్ గౌడ్, జువ్వాడి మదన్మోహన్ రావు, ఆకుల వెంకన్న, చెప్యాల శ్రీనివాస్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

**సీతారాంపూర్ లో...**

కరీంనగర్ మండలం సీతారాంపూర్ లోని రెడ్డి కన్వెన్షన్ హాల్లో గన్నేరువరం మండలం సాంబయ్యపల్లి గ్రామానికి చెందిన కళ్ళెం సత్తవ్వ – గంగారెడ్డి దంపతులు పుత్రిక వివాహం బుధవారం జరిగింది.ఈ వివాహానికి ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలిసి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన నూతన వధూవరులను ఆశీర్వదించారు.

# పదవ తరగతిలో వంద శాతం హ్యాట్రిక్ విజయంతో దాట్ల హై స్కూల్ ప్రభంజనం

**మీడియా టుడే ఖమ్మం ప్రతినిధి :** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన పదవ తరగతి ఫలితాల్లో దంతాలపల్లి మండలం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు నూటికి నూరు శాతం ఉత్తిర్ణత సాధించి ప్రభంజనం సృష్టించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు కొమ్మవరపు కృష్ణయ్య మాట్లాడుతూ ఈ సంవత్సరం తో వరుసగా మూడు సంవత్సరాలు వందశాతం ఫలితాలు సాధించామని, ప్రస్తుతం వచ్చిన ఫలితాల్లో 570 మార్కులతో కొమ్ము పల్లవి ప్రథమ, 562 మార్కులతో తూర్పాటి నవ్య ద్వితీయ,528 మార్కులతో దోరపల్లి వెంకటేష్ తృతీయ స్థానంలో నిలిచారాని, దీనికంతటికి కారణం మా ఉపాధ్యాయుల వృత్తి నిబద్దత, తల్లి దండ్రులు, ఊరు పెద్దల సహకారం ఉందని తెలియ చేస్తూ పిల్లలందరికి అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా పాఠశాల ఉపాధ్యాయులు విజయ్ కుమార్, స్వప్న, రమేష్, సునీత, ప్రేమ్ కుమార్, రామయ్య, సాయి కుమార్, రోషిణి, యాకస్వామి, మాధవి, రిషిత తదితరులు అభినందనలు తెలిపారు.



## ఫీజు రీయంబర్స్మెంట్ విద్యాసంస్థల బంద్ నేపథ్యంలో బీఆర్ఎస్ యూత్ ఈ భాగాన్ని ముందస్తు అరెస్ట్

గరిడేపల్లి మీడియా టుడే ఏప్రిల్ 29:



ఫీజు రీయంబర్స్మెంట్ సమస్యలపై విద్యాసంస్థల బంద్ పిలుపు నేపథ్యంలో బీఆర్ఎస్ పార్టీ మండల యువజన నాయకులను గరిడేపల్లి పోలీసులు ముందస్తుగా అరెస్ట్ చేశారు. బీఆర్ఎస్ మండల యూత్ కార్యదర్శి పెండెం సుందరయ్యతో పాటు పెండెం శంకర్, పెండెం శ్రీను, కప్పు అంజి, పెండెం విఘ్నేష్, మండవ శివలను పోలీసులు అదుపులోకి తీసుకున్నట్లు సమాచారం.ప్రభుత్వం విద్యార్థుల సమస్యలను వెంటనే పరిష్కరించాలని, ఫీజు రీయంబర్స్మెంట్ బకాయిలను విడుదల చేయాలని నాయకులు డిమాండ్ చేశారు. ప్రజాస్వామ్య హక్కులను అణచివేయడానికి ప్రభుత్వం ముందస్తు అరెస్టులకు పాల్పడుతోందని వారు ఆగ్రహం వ్యక్తం చేశారు.

## నాలుగు లేబర్ కోడులను రద్దు చేసేవరకు పోరాటం

### సమ సమాజ నిర్మాణమే ఏఐటియుసి లక్ష్యం

మీడియా టుడే గరిడేపల్లి ఏప్రిల్ 29:



నాలుగు లేబర్ కోడ్ లను రద్దు చేసే వరకు కార్మికులు పోరాడాలని. దోపిడి రహిత సమాజాన్ని నిర్మించడమే ఏఐటీయూసీ లక్షమని. అంతర్జాతీయ కార్మిక దినోత్సవం మే డే ను ఘనంగా నిర్వహించాలని ఏఐటీయూసీ మండల అధ్యక్షులు బెజ్జం రమేష్ కార్మికులను కోరారు. గరిడేపల్లి మండల కేంద్రంలోని ఏఐటీయూసీ కార్యాలయంలో భవన నిర్మాణ కార్మికుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అసంఘటిత రంగంలో పనిచేస్తున్న కార్మికులందరికీ పని భద్రత కల్పించాలని ఆయన ప్రభుత్వాన్ని కోరారు. మే ఒకటవ తారీఖున జరిగే మేడే కార్యక్రమంలో ఏఐటియుసి,అనుబంధ భవన నిర్మాణ కార్మికులు,ఇతర కార్మికులు అందరూ పాల్గొని ఘనంగా నిర్వహించాలని ఆయన కార్మిక లోకాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో భవన నిర్మాణ కార్మిక సంఘం జిల్లా సహాయ కార్యదర్శి ఎడవల్లి వెంకటేశ్వర్లు, సీనియర్ నాయకులు పెద్ద మస్తాన్,ఆనంద రావు, నెమిలి వీరయ్య, మాచర్ల రవి, తిరుపతయ్య,సతీష్ పిట్టా రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు, తదితరులు పాల్గొన్నారు

## ఉత్తంకుమార్ రెడ్డిని విమర్శించే అర్హత నీకు లేదు ఒంటె ఏద్దు నరసింహారెడ్డి

### గరిడేపల్లి సర్పంచ్ ఫోరంలో అధ్యక్షుడు గుండు రామంజిగౌడ్

మీడియా టుడే గరిడేపల్లి ఏప్రిల్ 29:



గరిడేపల్లి మండల కేంద్రంలో బుధవారం పత్రికాముఖంగా మండల సర్పంచ్ల ఫోరం అధ్యక్షులు రామంజిగౌడ్ మాట్లాడుతూ ఒంటె..ఏద్దు ..నరసింహారెడ్డి నువ్వు ఒక బీఆర్ఎస్ నాయకునివా, లేక ఏమన్నా బ్రో కరువా అసలు మా నాయకుని మీద నువ్వు దేంట్లో పోల్తావు, అసలు ఆయనకి నీకు పోలికేంటీ మా సార్ ని విమర్శించే స్థాయా నీద, నీ పేరులోనే ఉంది ఒంటె ఎద్దు రెండు జంతువుల పేరు ఉన్ననరసింహారెడ్డి ఒళ్ళు దగ్గర పెట్టుకొని మాట్లాడు లేదంటే తగిన గుణపాఠం చెప్పాల్సి వస్తుంది మా సార్ కి నీకు నక్కకి నాగలోకానికి తేడా ఉంది మచ్చలేని మా నాయకుని మీదనా నువ్వు మాట్లాడేది కనీసం జనక్షేత్రంలో వార్డు నెంబర్ గా కూడా గెలవలేనోనివీ నువ్వు ! వేలకోట్లు అభివృద్ధి తీసుకొచ్చి హుజూర్నగర్ నియోజకవర్గాన్ని కనీ విని ఎరుగని రీతిలో అభివృద్ధి చేస్తుంటే నీ కండ్లు కనబడటం లేదా చెవులు వినపడటం లేదా వందల కోట్లతో లిఫ్ట్ ఇరిగేషన్ను ఎర్రగట్టు దగ్గర వ్యవసాయ క్షేత్రం అయితే నేమి మన రామస్వామి గుట్ట దగ్గర 2160 ఇండ్లు ప్రతి పేదవాడికి రేషన్ కార్డు ఇస్తున్నారంటే మేము ధైర్యంగా చెప్తున్నాం మా ఉత్తమ కుమార్ రెడ్డి సలవే అని ఈరోజు ప్రతి ఇంట్లో సన్నబియ్యం ఇస్తున్నారంటే అది కేవలం మా ఉత్తమ అన్న సలవే ప్రతి ఒక్క పేదవాడి కళ్ళల్లో ఆనందం చూడాలని మా ఉత్తమన్న తపన ఇంకా చెప్పుకుంటు పోతే వందల కోట్లుతో హుజూర్నగర్ నియోజకవర్గాన్ని ప్రతి విలేజ్ లోసిసి రోడ్లు డ్రైనేజీలు స్కూల్ బిల్డింగులు గ్రామపంచాయతీ బిల్డింగులు ఎస్సీ కమిటీ హాల్ మెయిన్ ఊర్లలో సబ్స్టేషన్ను గ్రంథాలయాలు వెటర్నరీ హాస్పిటల్స్ ఇంకా హుజూర్నగర్ గవర్నమెంట్ హాస్పిటల్ 50 కోట్లతో మిషన్స్ తీసుకొచ్చి సుందరీకరణంగా తీర్చి దిద్దిండు అది నీకు కనపడట్లేదా ఏ ఊరికి ఏమి అభివృద్ధి కావాలన్నా చేస్తుంటే ఇంకా మాకేం కావాలి !నరసింహారెడ్డి ఒళ్ళు దగ్గర పెట్టుకొని మాట్లాడు నరసింహారెడ్డి నువ్వు మాట్లాడిన మాటలు బేసరతుగా వెనుకకీ తీసుకొని క్షమాపణ చెప్పాలి లేదంటే నీకు తగిన గుణపాఠం చెప్పాల్సి వస్తుంది గుర్తు పెట్టుకో ఇది మేము నీకు హెచ్చరిస్తున్నమనుకో లేదంటే మంచితనంగా చెప్తున్నాం అనుకో నీకు చెప్తున్నం తర్వాత జరిగే పరిణామాలు చాలా తీవ్రంగా ఉంటాయి నరసింహారెడ్డి ఏదైనా ఆలోచించి మాట్లాడటం నేర్చుకో అసలు అక్రమ సంపాదన అంటున్నావ్ రుజువు చేస్తావా మా నాయకుడి మీద మేము బహిరంగ చర్చకు వస్తాం టైం నువ్వే చెప్పు ప్లేస్ నువ్వే చెప్పు డేట్ నువ్వే చెప్పు ఎప్పుడైనా ఎక్కడైనా రడీ గుర్తుపెట్టుకో నీకిది ఫస్ట్ అండ్ లాస్ట్ చెప్పేది తర్వాత నీ ఇష్టం ఖబర్దార్.

# ఏజెన్సీ యువతకు ఉపాధి అవకాశాలను కల్పించడమే ప్రధాన లక్ష్యం

### కొంగరకలాన్లో ముఖ్యమంత్రి చేతుల మీదుగా జరిగిన గిరిదర్శక్ కార్యక్రమంఓ

### ప్రారంభోత్సవంలో పాల్గొన్న జిల్లా ఎస్పీ రోహిత్ రాజు



**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బ్యూరో వాసు,ఏప్రిల్29(మీడియా టుడే):** కేంద్ర హోం మంత్రిత్వ శాఖ భద్రాద్రి కొత్తగూడెం,ములుగు జిల్లాలను ప్రత్యేక దృష్టి ఉన్న జిల్లాలుగా గుర్తించడం జరిగింది. గతంలో మావోయిస్టుల ప్రభావం అధికంగా ఉన్న ఏజెన్సీ ప్రాంతాలలో ఇప్పుడు నివసించే యువతకు ఉపాధి అవకాశాలను కల్పించడమే లక్ష్యంగా మంగళవారం కొంగరకళాన్లో రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేతుల మీదుగా ప్రారంభమైన పలు అభివృద్ధి కార్యక్రమాలలో భాగంగా గిరిదర్శక్ కార్యక్రమాన్ని కూడా ప్రారంభించారు. భద్రాచలం, పర్ణశాల,కిన్నెరసాని వంటి ఆధ్యాత్మిక,ఆహ్లాదకరమైన పర్యాటక ప్రాంతాలు కలిగిన భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలోని మారుమూల ఏజెన్సీ ప్రాంతాల్లో నివసించే 18 నుండి 35 సంవత్సరాల వయసు కలిగిన యువకులను గుర్తించి వారికి తగిన శిక్షణను ఇప్పించి ఇట్టి పర్యాటక స్థలాలలో వారిని నియమించే కార్యక్రమమే ఈ గిరిదర్శక్.మొదటి విడుతలో భాగంగా పదిమంది యువకులను గుర్తించి వారికి 21 నుండి 28 రోజుల పాటు జిల్లాలోని ఆయా ప్రదేశాల గురించి అవగాహన,మాట్లాడే తీరు,ప్రకృతి వన్యప్రాణుల గురించి జ్ఞానం,ప్రథమ చికిత్స వంటి విషయాలలో శిక్షణ ఇప్పించడం జరుగుతుందని ఎస్పీ రోహిత్ రాజు తెలిపారు.అటవీ,దేవాదాయ పర్యాటక,గిరిజనాభివృద్ధి శాఖలతో సమన్వయంతో పోలీసు శాఖ ఈ అభ్యర్థులను ఎంపిక చేయడం జరుగుతుందని తెలిపారు.గిరిజన గ్రామాల్లో అవగాహన కార్యక్రమాలు నిర్వహించి మాట్లాడే నైపుణ్యం,ఆత్మవిశ్వాసం,స్థానిక జ్ఞానం ఆధారంగా అభ్యర్థులను ఎంపిక చేసి తదుపరి సరైన శిక్షణ ఇప్పించడం జరుగుతుందని తెలియజేశారు.శిక్షణ పొందిన అభ్యర్థులకు వేతనాన్ని కల్పిస్తూ జిల్లాలోని వివిధ పర్యాటక ప్రదేశాల్లో భర్తీ చేయడం జరుగుతుందని తెలిపారు.ఇప్పటివరకు అభివృద్ధికి దూరంగా ఉన్న ఏజెన్సీ ప్రాంత ప్రజలను అభివృద్ధి వైపు నడిపించడమే లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం తరపున ఇతర శాఖల సమన్వయంతో పోలీస్ శాఖ పలు అభివృద్ధి కార్యక్రమాలను చేపడుతూనే ఉంది.వినూత్నంగా చేపడుతున్న ఈ గిరిదర్శక్ కార్యక్రమం ద్వారా ఎంతోమంది గిరిజన యువతకు మేలు జరుగుతుందని భావిస్తున్నామని ఎస్పీ ఆకాంక్షించారు.

# ఉపాధ్యాయ కుటుంబానికి 'ఐక్య' భరోసా

### రాష్ట్ర అధ్యక్షులు చావా రవి



**మీడియా టుడే గరిడేపల్లి ఏప్రిల్ 29:**

టీఎస్ యుటి ఎఫ్ కుటుంభ సంక్షేమ నిధి నుండి రూ. 6 లక్షల చెక్కు అందజేతబాధితులకు అండగా నిలవడమే మా లక్ష్యం అని రాష్ట్ర అధ్యక్షులు చావా రవి అన్నారు కష్టకాలంలో ఉన్న తోటి ఉపాధ్యాయ కుటుంబానికి తెలంగాణ రాష్ట్ర ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ కొండంత అండగా నిలుస్తుందని టీఎస్ యుటిఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు చావా రవి అన్నారు ఇటీవల అనారోగ్యంతో అకాల మరణం చెందిన గరిడేపల్లి మండలం, గారకుంట తండా ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు, టీఎస్యూటీఎఫ్ సీనియర్ నాయకులు భానోత్ నాగేశ్వరరావు కుటుంబానికి సంఘం తరపున ఆరు లక్షలు ఆర్థిక సాయం బుధవారం ఆయన సొంత గ్రామమైన రేగులగడ్డ తండాలో భార్య ఆదిలక్ష్మి కి అందించారు.ఈ సందర్భంగా చావా రవి మాట్లాడుతూ, ఉపాధ్యాయుల్లో భరోసా నింపేందుకు మూడేళ్ల క్రితం ప్రవేశపెట్టిన 'కుటుంబ సంక్షేమ నిధి' పథకం అద్భుత ఫలితాలనిస్తోందని అన్నారు. ఇప్పటివరకు చనిపోయిన 59 మంది ఉపాధ్యాయుల కుటుంబాలకు సుమారు రూ. 3.5 కోట్ల రూపాయలను సంఘం సభ్యుల నుండి సేకరించి అందించినట్లు పేర్కొన్నారు"ఒక్కరి కోసం అందరం.. అందరి కోసం ప్రతి ఒక్కరం" అనే నినాదంతో ఈ పథకం కొనసాగుతోందని, దేశంలో ఏ ఇతర ఉపాధ్యాయ సంఘం ఇటువంటి సాహసోపేతమైన, గొప్ప నిర్ణయం తీసుకోలేదని ఆయన స్పష్టం చేశారు. ఎఫ్ డబ్ల్యూ ఎఫ్ చైర్మన్ ఎం. రాజశేఖర్ రెడ్డి మాట్లాడుతూ, అకస్మాత్తుగా కుటుంబ పెద్దను కోల్పోయి వీధిన పడిన ఉపాధ్యాయ కుటుంబాలకు ఈ ఆర్థిక సాయం ఎంతో ఊరటనిస్తుందని పేర్కొన్నారు. కేవలం వృత్తిపరమైన పోరాటాలే కాకుండా, సామాజిక బాధ్యతగా తమ సభ్యుల సంక్షేమానికి కట్టుబడి ఉన్నామని చెప్పారు. ?గ్రామ సర్పంచ్ సరోజా నాగేశ్వరరావు, మాజీ సర్పంచ్ వెంకటేశ్వర్లు మాట్లాడుతూ ఒక ఉపాధ్యాయుడు మరణిస్తే రాష్ట్ర స్థాయి నాయకులు స్వయంగా గ్రామానికి వచ్చి ఆ కుటుంబాన్ని ఆదుకోవడం వారి నిబద్ధతకు నిదర్శనమని కొనియాడారు.ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు ఎన్. సోమయ్య, ప్రధాన కార్యదర్శి ఎస్. అనిల్ కుమార్, రాష్ట్ర కోశాధికారి వై. సైదులు సహా పలువురు జిల్లా, మండల నాయకులు, ఉపాధ్యాయులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# హాతిరామ్ బాబాజీ మఠం ఉత్తర ద్వారం వెంటనే తెరవాలి

### - టిటిడి చైర్మన్ బి.ఆర్.నాయుడు ను కలిసిన ఎమ్మెల్సీ శంకర్ నాయక్

**మిర్యాలగూడ, ఏప్రిల్ 29 (మీడియా టుడే)**



బుధవారం టిటిడి బోర్డు చైర్మన్ బి.ఆర్.నాయుడు ను ఆదివాసి కాంగ్రెస్ చైర్మన్, ఎమ్మెల్సీ శంకర్ నాయక్ కలసి బంజారా సమాజానికి ఆరాధ్యమైన హాతిరామ్ మఠాన్ని పునరుద్ధరించి, భవిష్యత్తు తరాలకు అందించాలని కోరారు. ఎమ్మెల్సీ మాట్లాడుతూ భారతదేశంలోని సుమారు 15 కోట్ల బంజారా సమాజం ఆరాధ్య దైవంగా భావించే బాదావత్ ఆశారాం బల్చోద్ (హాతిరామ్ బాబాజీ) ఆధ్యాత్మిక వారసత్వాన్ని తరతరాలకు అందించాలనే గొప్ప సంకల్పంతో ప్రతి బంజారా భక్తుడు వెంకటేశ్వర స్వామి దర్శనం అనంతరం హాతిరామ్ మఠానికి భోగ్ బండి సమర్పించి పూజించడం అనాదిగా కొనసాగుతున్న సంప్రదాయంమనీ, ఇటీవల దేశ ప్రధానమంత్రి హాతిరామ్ బాబాజీని బంజారా సమాజానికి చెందినవారని గుర్తించి ప్రకటించడం ఎంతో ఆనందదాయకమని అన్నారు. ఇదే సమయంలో హాతిరామ్ బాబాజీ మఠానికి సంబంధించిన ఉత్తర ద్వారం అనేక సంవత్సరాలుగా మూసివేయబడటం ఆందోళనకర విషయం. ఈ ద్వారం ద్వారా భక్తులు మాత్రమే కాకుండా పూజారులు కూడా సంప్రదాయ ప్రకారం సేవలు నిర్వహించే అవకాశం ఉండేది. ప్రస్తుతం ఉత్తర ద్వారం మూసివేయబడటం వలన భక్తులు, పూజారులు తీవ్ర అసంతృప్తిని వ్యక్తం చేస్తున్నారనీ అన్నారు. హాతిరామ్ మఠం నుండి వచ్చే ప్రసాదంతోనే వెంకటేశ్వర స్వామి వారి పూజలు ప్రారంభమవుతున్నాయి అనేది విశేషం. కాబట్టి తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలలో ఉన్న దాదాపు 40 లక్షల లంబాడీ బంజారా భక్తుల తరపున, దేశవ్యాప్తంగా ఉన్న బంజారా సమాజం తరపున, ముఖ్యమంత్రిని వినమ్రంగా కోరుతున్నాము. హాతిరామ్ బాబాజీ మఠం ఉత్తర ద్వారాన్ని వెంటనే తిరిగి ప్రారంభించగలరు. గత ప్రభుత్వం హాతిరామ్ బాబాజీ మఠానికి ట్రస్ట్ ఏర్పాటు చేయాలని ఇచ్చిన హామీ ఇప్పటికీ అమలుకాలేదు. ఈ అంశంపై మేము గతంలో టిటిడి చైర్మన్ బి.ఆర్.నాయుడు ని కలసి వినతిపత్రం అందజేశామనీ అన్నారు. ఈ సందర్భంగా టిటిడి బోర్డు చైర్మన్ బి.ఆర్.నాయుడు సానుకూలంగా స్పందించి, మే 6 లోపు జరిగే టిటిడి బోర్డు సమావేశంలో ఈ పిటిషన్పై చర్చించి తగిన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. అదేవిధంగా తిరుమల తిరుపతి దేవస్థానంలో ప్రత్యేక పూజలు కూడా నిర్వహించారు. బంజారా సమాజం ఆధ్యాత్మిక భావోద్వేగాలను గౌరవిస్తూ, హాతిరామ్ బాబాజీ మఠానికి సంబంధించిన సమస్యలను త్వరితగతిన పరిష్కరించాలని ప్రభుత్వాన్ని విజ్ఞప్తి చేస్తున్నామనీ అన్నారు. ఇట్టి కార్యక్రమంలో మాజి పార్లమెంటు సభ్యులు సీతారాం నాయక్, ఎస్టీ సెల్ సభ్యులు రాంబాబు నాయక్ పాల్గొన్నారు.

## ప్రతీ బంక్ని తనిఖీ చేసి ఇందనపు నిల్వలను పరిశీలించాలి

### కలెక్టర్ సందీప్ కుమార్ ఝూలి

**జనగామ జిల్లా మీడియా టుడే ఏప్రిల్29:**



డీజిల్,పెట్రోల్ సరఫరా పైన అధికారులు నిరంతరం పర్యవేక్షణ చేయాలని ప్రజలు ఆందోళన చెందవద్దని జనగామ జిల్లా కలెక్టర్ సందీప్ కూమర్ ఝూ అన్నారు. బుధవారం రోజు కలెక్టరేట్ లోని మినీ కాన్ఫరెన్స్ హల్ లో జిల్లాలో పెట్రోలు,డీజిల్ సరఫరాపై పెట్రోలియం సంస్థల ప్రతినిధులు,వివిధ శాఖల అధికారులతో ఎనర్జీ కమిటీ సమన్వయ సమావేశాన్ని కలెక్టర్ నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లాలో వివిధ పెట్రోలియం సంస్థలలో ఉన్న పెట్రోలు,డీజిల్ నిల్వల గురించిన వివరాలను అధికారులను, ఆయా సంస్థల ప్రతినిధులను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు.అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ తహసీల్దార్, పోలీస్, లీగల్ మెట్రాలాజి అధికారులు నిరంతరం ప్రతీ బంక్ ని తనిఖీ చేసి ఇందన నిల్వలను పరిశీలించాలని,జిల్లాలో పెట్రోలు, డీజిల్ కృతిమ కొరత సృష్టించకూడదని,బాటిళ్లు, క్యాన్లలో పోయడం ద్వారా వాహన దారులకు ఇబ్బందులు కలుగుతున్నాయని,పెట్రోల్ బంకుల్లో క్యూలో ఉన్న వాహన దారులకు పెట్రోల్, డీజిల్ పోయాలని,ప్రజల అవసరాలకు అనుగుణంగా పెట్రోలియం సంస్థ ల ప్రతినిధులు కూడా ఏ రోజుకు ఆరోజు ఇండెంట్ ప్రకారంగా ఇందనం సరఫరా అయ్యేలా చూడాలన్నారు.ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ బెన్ షాలోం,ఆర్డీవో లు గోపీరామ్, వెంకన్న, జిల్లా రవాణా శాఖ అధికారి శ్రీనివాస్ గౌడ్,సివిల్ సప్లై డి ఏం హతీ రామ్,లీగల్ మెట్రాలాజి అధికారి ఝూన్సీ,జిల్లా వైద్య శాఖ అధికారి మల్లికార్జున రావు,వివిధ సంక్షేమ శాఖల అధికారులు,పెట్రోలియం సంస్థల ప్రతినిధులు,తదితరులు పాల్గొన్నారు.

# మాత శిశు సంక్షేమ ప్రభుత్వం మనది

## గ్రామ సర్పంచ్ దూలం మమత సతీష్ గౌడ్



**జనగామ జిల్లా కొడకండ్ల మీడియా టుడే ఏప్రిల్ 29:**
తెలంగాణ రాష్ట్రంలో లో ప్రజా పాలన ప్రభుత్వం మాత శిశు సంక్షేమం కోసం కృషి చేస్తుందని సర్పంచ్ దూలం మమత సతీష్ గౌడ్ అన్నారు. బుదవారంరోజు మండల కేంద్రంలోని అంగన్వాడీ కేంద్రాల సముదాయం లో ఏర్పాటు చేసిన గ్రాడ్యూషన్ డే, వెల్కమ్ డే సెలబ్రేషన్స్ లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ అంగన్వాడీ కార్యకర్తలు సెంటర్ లలో మాత శిశు పోషణ కోసం చేస్తున్న సేవలను కొనియాడారు. ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో ఎంఎల్ఏ యశ్వస్విని రెడ్డి సహకారం తో కనీస సౌకర్యాలను ఏర్పాటు చేస్తాం అని, ఉచితంగా స్కూల్ యూనిఫాంలు, అందిస్తున్నట్లు తెలిపారు.ఈ కార్యక్ర మంలో ఉపసర్పంచ్ మొహమ్మద్ షన్ను,వార్డ్ సభ్యులు, అందే అరుణ్ కుమార్, శివరాత్రి వెంకన్న, ఐ సిడిఎస్ సూపర్ వైజర్ సరళ, ఏఎన్ఎం సైదమ్మ , అంగన్వాడీ కార్యకర్తలు ఆశలు, తల్లి దండ్రులు, చిన్నారులు తదితరులు పాల్గొన్నారు

# విద్యా రంగంలో కొడకండ్లకు పెద్ద పీఠ

## ధరావత్ సురేష్ నాయక్



**జనగామ జిల్లా మీడియా టుడే ఏప్రిల్29:**
కొడకండ్లను విద్యారంగంలో ముందు ఉంచేందుకు ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలోఎంఎల్ఏ యశ్వస్విని రెడ్డి , పాలకుర్తి నియోజకవర్గ ఇంఛార్జి వర్యులు ఝూన్సీ రాజేందర్ రెడ్డి కృషి చేస్తున్నట్లు కొడకండ్ల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు దరావత్ సురేష్ నాయక్ అన్నారు. బుదవారం రోజు మండల కేంద్రంలోని బస్ స్టాండ్ చౌరస్తాలో జడ్పీహెచ్ఎస్ కొడకండ్ల పాఠశాలను తెలంగాణ పబ్లిక్ స్కూల్ గా ఎంపిక చేయడం పట్ల ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, యశ్వస్విని రెడ్డి, ఝూన్సీ రాజేందర్ రెడ్డి చిత్ర పటాలకు స్తానిక సర్పంచ్ దూలం మమత సతీష్ గౌడ్ తో కలిసి పాలాభిషేకం నిర్వహించారు. అనంతరం మాట్లాడుతూ కొడకండ్ల విద్యాకేంద్రంగా అభివృద్ధి కాబోతుందని ఇంటిగ్రేటెడ్ స్కూల్ , తెలంగాణ పబ్లిక్ స్కూల్ మంజూరు పట్ల హర్షం వ్యక్తం చేశారు. పేద ప్రజలకు కార్పొరేట్ పాఠశాల రీతిలో ప్రభుత్వ పాఠశాల లో విద్యార్థులకు మెరుగైన సదుపాయాలు అందించాలని ఇక్కడ ఎంఎల్ఏ యశ్వస్విని రెడ్డి సహకారం చేస్తున్నట్లు వివరించారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు మసురం రవీందర్, గ్రామాల సర్పంచ్ లు,మార్కెట డైరెక్టర్ లు, వార్డ్ సభ్యులు, పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# అర్హులకు మాత్రమే ఇందిరమ్మ ఇండ్లు కేటాయించాలి

## - మాల జన సమితి నియోజకవర్గ అధ్యక్షులు చెట్టి సురేష్




**అశ్వాపురం,ఏప్రిల్ 29(మీడియా టుడే):**
అశ్వాపురం మండల కేంద్రంలో మాల జన సమితి ఆధ్వర్యంలో నిర్వహించిన సమావే శంలో పినపాక నియోజకవర్గ అధ్యక్షులు చెట్టి సురేష్ మాట్లాడుతూ, మండలంలో ఇందిరమ్మ ఇండ్లు రెండవ విడత లబ్ధిదారుల ఎంపికలో అధికారులు పారదర్శకత పాటించి నిరుపేదలను అర్హులను జాబితాలో చేర్చాలని, గ్రామ సభ ద్వారా అర్హులను గుర్తించి విచారణ జరిపిన తర్వాతే తుది జాబితా ప్రకటించాలని ప్రభుత్వ నిబంధనలు చెబుతున్నాయని ఈ సందర్భంగా గుర్తు చేశారు. కానీ కొందరు వ్యక్తులు మా పేర్లు లిస్ట్ లో వచ్చేసాయని లిస్టు ఫైనల్ అయిపోయింది అని ముందుగానే ప్రచారం చేస్తున్నారు.. కావున రెండవ విడత ఇందిరమ్మ ఇండ్ల ఎంపికలో అనర్హుల పేర్లు ముందుగానే చేర్చారనే ఆరోపణలపై విచారణ జరపాలని అధికారులను కోరారు.. అనర్హుల పేర్లు జాబితాలో చేర్చడం వలన నిజమైన నిరుపేదలకు ఇండ్లు లేని అర్హులకు అన్యాయం జరిగే అవకాశం ఉందని దీని ద్వారా ప్రభుత్వ నిధులు దుర్వినియోగం జరిగే ప్రమాదం ఉందని అన్నారు.ఇందిరమ్మ ఇండ్ల ఎంపిక విషయంలో అనర్హుల పేర్లు చేర్చి అవకతవకలు జరిగిన పక్షంలో జిల్లా హౌసింగ్ ఆఫీసర్ -జిల్లా కలెక్టర్ కు ఫిర్యాదు చేస్తామని హెచ్చరించారు...ఈ కార్యక్రమంలో మాలజనసమితి మండల అధ్యక్షులు చెట్టి మనోజ్, జూపల్లి ధ్రువ కుమార్, బత్తుల కిరణ్ తదితరులు పాల్గొన్నారు

# పదో తరగతి పరీక్ష ఫలితాల్లో మెదక్ పాఠశాల విద్యార్థుల హవా

**మెదక్ జిల్లా (మీడియా టుడే) ఏప్రిల్ 29**
తెలంగాణ ట్రైబల్ వెల్ఫేర్ పాఠశాల మెదక్ లో పదవ తరగతి పరీక్ష ఫలితాల్లో 100 శాతం ఉత్తీర్ణత సాధించామని తెలుపుటకు సంతోషిస్తున్నామని ప్రిన్సిపాల్ చీ. కళ్యాణి తెలిపారు. అంతేకాకుండా 26 మందికి 500 పైగా మార్కులు వచ్చాయని తెలిపారు..ఈ అకాడమిక్ సంవత్సరంలో పాఠశాల విద్యార్థులు పట్టుదలతో ఉదయం, సాయంత్రం అదనపు తరగతులు, స్టడీ అవర్స్ నిర్వహించి ఈ ఫలితాలు పొందామని సంతోషం వ్యక్తం చేశారు. ప్రతీ రోజు సాయంత్రం ప్రత్యేక చేతిరాత నైపుణ్య తరగతులు నిర్వహించామని తెలిపారు.ఈ సందర్భంగా ఉపాధ్యాయ బృందానికి, విద్యార్థులకు అభినందనలు తెలిపారు.

# మెదక్ జిల్లా విద్యాధికారి విజయ మెదక్ జిల్లా విద్యా రంగానికి చేసిన సేవలు అమోఘం




**మెదక్ జిల్లా (మీడియా టుడే) ఏప్రిల్ 29**
నవంబర్ 21 2025 రోజు మెదక్ జిల్లా విద్యాధికారిగా పదవి బాధ్యతలు స్వీకరించిన శ్రీమతి విజయ సుమారుగా 6 నెలల పాటు జిల్లా విద్యాధికారిగా అందించిన సేవలు... విజయ ఈనెల 31వ తేదీ ఉద్యోగ విరమణ చేస్తున్న సందర్భంగా ఈరోజు మెదక్ జిల్లా కేంద్రంలో బుధవారం రోజు మెదక్ జిల్లా మెదక్ జిల్లా గెజిటెడ్ ప్రధానోపాధ్యాయుల సంఘం ఆధ్వర్యంలో ఉద్యోగ విరమణ అభినందన సభ ఏర్పాటు చేయడం జరిగింది. అభినందన సభకు అధ్యక్షత వహించిన మెదక్ జిల్లా గెజిటెడ్ ప్రధానోపాధ్యాయుల సంఘం అధ్యక్షులు నాచారం మధు మోహన్ మాట్లాడుతూ... విజయ విద్యారంగంలో మెదక్ జిల్లాకు చేసిన సేవలను కొనియాడారు , సమయపాలన మరియు క్రమశిక్షణతో ఉండడం ఆమెకు వెన్నతో పెట్టిన విద్య అని, ఆమె హయంలోనే మెదక్ జిల్లా కేంద్రం కు పదవ తరగతి మూల్యాంకల కేంద్రం మంజూరు కావడం అభినందించదగ్గ విషయమని ఆయన అన్నారు ఉపాధ్యాయ వర్గాల్లో ఏ సమస్య వచ్చినా చాలా సున్నితంగా పరిష్కరించే వారని , విజయ ఈరోజు ఉద్యోగ విరమణ చేస్తున్న సందర్భంగా అభినందనలు తెలియజేశారు. గెజిటెడ్ ప్రధానోపాధ్యాయుల సంఘం మెదక్ జిల్లా ప్రధాన కార్యదర్శి సత్యం మాట్లాడుతూ సుమారుగా 6 నెలల పాటు జిల్లా విద్యాధికారిగా బాధ్యతలు స్వీకరించిన విజయ చాలా తక్కువ సమయంలోనే అందరి మన్ననలను పొందాలని, ప్రతిరోజు ఏదో ఒక పాఠశాలలో తనిఖీ చేస్తూ అక్కడ ఉన్నటువంటి సమస్యలను అక్కడే పరిష్కరించే వారిని ఆయన అన్నారు .ఈ ఉద్యోగ విరమణ కార్యక్రమం లో మెదక్ జిల్లా పరీక్షల విభాగం అధికారి కరుణాకర్, అకాడమిక్ మానిటరింగ్ అధికారి సుదర్శన్ మూర్తి, గెజిటెడ్ ప్రధానోపాధ్యాయుల సంఘం రాష్ట్ర బాధ్యులు పర్వతి సత్యనారాయణ, వెంకట స్వామి, ప్రతాప్ రెడ్డి, మండల విద్యాధికారులు విట్టల్, ఉమారాణి, గంగుబాయి , మరియు గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులు శ్రీనివాస్ , రామేశ్వర ప్రసాద్, సత్యనారాయణ, సాయిరెడ్డి , జిల్లా సైన్స్ అధికారి రాజి రెడ్డి, మెదక్ జిల్లా నుండి ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయులు భారీ సంఖ్యలో హాజరైనారు. పదవి విరమణ పొందుతున్న డీఈవో విజయ మాట్లాడుతూ తనకు గత ఆరు నెలల నుండి జిల్లాలో ఉన్న ఉపాధ్యాయులు,సర్వ శిక్ష అభియాన్, తదితర సిబ్బంది ఇప్పటివరకు తనకు సహకరించినందుకు ధన్యవాదాలు తెలిపారు.

# ఎస్సీ డిపార్ట్మెంట్ విద్యార్థుల ప్రభంజనం

## - ఉప సంచాలకులు సాంఘిక సంక్షేమ శాఖ ఖమ్మం

**మీడియా టుడే ఖమ్మం ప్రతినిధి :**
నేడు విడుదలైన ఎస్ ఎస్ సి ఫలితాలలో ఎస్సీ డెవలప్మెంట్ డిపార్ట్మెంట్ విద్యార్థులు సత్తా చాటినారుజిల్లాలో 39 వసతి గృహాలలో పదవ తరగతి పరీక్షలకు హాజరైన విద్యార్థినీ విద్యార్థులు 516 మందికి గాను 474 మంది ఉత్తీర్ణులవటం సంతోషమని ఉపసంచాలకులు గుడికందుల జ్యోతి నేడు ఒక ప్రకటనలో హర్షం వెలిబుచ్చారు ఈ విద్యార్థుల విజయం వెనుక వసతి గృహ సంక్షేమాధికారులు సహాయ సంక్షేమాధికారుల కృషి ఎంతో ఉన్నదని వారిని అభినందించారు. సత్తుపల్లి బాలికల వసతి గృహానికి చెందిన విద్యార్థిని ఆర్. కార్తీక 557 మార్కులు సాధించి సంక్షేమ వసతి గృహాల్లో బాలికల విభాగంలో సత్తా చాటిందని మరియు బాలుర వసతి గృహం సత్తుపల్లి విద్యార్థి యం.తన్విష్ 552 మార్కులు సాధించి బాలుర విభాగం లో మొదటి వరుసలో నిలిచాడని ఆమె తెలిపారు ఈ సందర్భంగా విద్యార్థినీ విద్యార్థులు విద్యలో ఉన్నత స్థానానికి ఎదగాలని వారి ఎదుగుదలలో సాంఘిక సంక్షేమ శాఖ వెన్నంటే ఉంటుందని ఈ శాఖ ద్వారా అందించే కార్పొరేట్ కళాశాల ప్రవేశాలు ఉపకార వేతనాలు తదితర పథకాలను విద్యార్థులు అందిపుచ్చుకొని జీవితములో పైకి రావాలని కోరారు. విద్యార్థిని విద్యార్థులు ఈ స్థాయిలో ఉత్తీర్ణత సాధించ టానికి వసతి గృహాలలో ప్రత్యేక శ్రద్ధ వహించి వారికి ట్యూటర్లను ఏర్పాటు చేసి మరియు 100 రోజుల ప్రణాళిక అమలు చేయటం, ప్రత్యేక మెనూ అందజేయటం స్టడీ మెటీరియల్ ఎగ్జామ్ మెటీరియల్అందజే యటం వంటి కార్యక్రమాలు వలన విద్యార్థులు ఈ స్థాయిలో ఫలితాలు అందిపుచ్చుకున్నారని ఆమె తెలిపారు కావున ఎస్సీ విద్యార్థినీ విదార్థులు అందరూ తమకు దగ్గరలో గల వసతి గృహాలలో ప్రవేశాలు పొంది వారి భవిష్యత్తుకి రాచబాట ఏర్పాటు చేసుకోవాలని ఆమె సూచించారు.

KHAMMAM DISTRICT
SSC RESULTS FOR MARCH-2026

| | Boys | Girls | Total |
|---|---|---|---|
| TOTAL | 345 | 171 | 516 |
| PASSED | 311 | 163 | 474 |
| Pass% | 90.14% | 95.32% | 91.86 |

# అక్కన్నపేట మండలంలో కాంగ్రెస్ పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశం

## ముఖ్య అతిథిగా మంత్రి పొన్నం ప్రభాకర్


**చిగురుమామిడి మండల రిపోర్టర్ మీడియా టుడే , ఏప్రిల్ 29 :**
కాంగ్రెస్ పార్టీ ముఖ్య నేతల సమావేశంలో పాల్గొన్న పీసీసీ జనరల్ సెక్రటరీ సౌజన్య,ఆత్మా కమిటీ చైర్మన్ ఐలయ్య,వివిధ గ్రామాల సర్పంచ్ లు,పార్టీ ముఖ్య నేతలు.మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ.ధాన్యం కొనుగోలు గతంలో ఆఫ్ లైన్లో ఉండేది..ఇప్పుడు ఆన్లైన్ చేయడం జరిగింది వ్యక్తిగతంగా ఎలాంటి ఇబ్బంది ఉండదు ఏమైనా ఉంటే అధికారులు పరిష్కారం చేస్తారు.తేమ శాతం సరైన విధంగా ఉండి కూడా కొనుగోలు చేయలేకపోతే సమస్యలు వస్తాయిధాన్యం కొనుగోలుపై ప్రతి గ్రామంలో ఐదుగురు సభ్యులతో కమిటీ వేయాలి.గ్రామాల్లో తాగునీటి సరఫరాలో సమస్యలు రావద్దు. ఆయా గ్రామాల్లో శాశ్వత పరిష్కారం చూపాలి బావులు పుడుకతీత, పైప్ లైన్ వేయడం,తదితర అంశాలపై పరిష్కారం చూడపడానికి ఐదుగురు తో కమిటీ వేయాలి.జూన్ లో పాఠశాలలు పునఃప్రారంభం కాగానే బడిబాట కార్యక్రమంలో ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థుల సంఖ్య పెరిగేలా అందరు ఇన్వాల్వ్ కావాలి ప్రత్యేకంగా ఐదుగురు సభ్యులతో కమిటీ వేయాలి.పాఠశాలల ఆహ్లాదకర వాతావరణం ఉండేలా పెయింట్స్ వేయడం,మౌలిక సదుపాయాలు కల్పించడం,టీచర్లు ఏర్పాటు చేయడం బాధ్యత ప్రభుత్వం వర్ష కాలంలో వన మహోత్సవం




కార్యక్రమంలో బాగంగా ప్రతి ఒక్కరు ఒక మొక్క నాటాలి..అందుకు ప్రతి గ్రామంలో ఐదుగురు సభ్యులతో కమిటీ వేయాలి అక్కన్నపేట మండలానికి సిద్దిపేట ప్రభుత్వ మెడికల్ కాలేజీ ఆధ్వర్యంలో ప్రతి గ్రామంలో హెల్త్ క్యాంప్ లు ఏర్పాటు చేయాలి అందరూ ఆరోగ్య పరీక్షలు చేసుకోవాలి.ఈ కమిటీ లు బాధ్యత గా వ్యవహరించినప్పుడే గ్రామాల్లో సమస్యలు తొలుగుతాయి.గ్రామాల వారిగా వేరు వేరుగా కూర్చొని కమిటీల సబ్యుల పేర్లు ఇవ్వాలి.


# శ్రీ మట్టపల్లి లక్ష్మీ నరసింహా స్వామి కళ్యాణానికి తరలి రండి

## గౌడ సత్రం ప్రధాన కార్యదర్శి గుండు గురవయ్య గౌడ్



**మీడియా టుడే గరిడేపల్లి ఏప్రిల్ 29:**
పవిత్ర కృష్ణా నది తీరాన వెలిసిన పంచనరసింహా క్షేత్రములకు ప్రముఖంగా బాసిల్లుచున్న మన మట్టపల్లి శ్రీ లక్ష్మీనరసింహస్వామి క్షేత్రంలో ఏప్రిల్ 30 శుక్రవారం రాత్రి 12 గంటల రెండు నిమిషాలకు తెల్లవారితే శనివారం స్వామివారి కల్యాణ ఉత్సవములు జరుగుతున్నాయి, కావున మన గౌడ అన్నదాన సత్రంలో గౌడ దాతలు ఇచ్చిన విరాళాలు ధనం వస్తువులు వగైరాల తో మహా అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నాం కావున గౌడ సహోదరులు గౌడ కులస్తులు అందరూ మట్టపల్లి లక్ష్మీనరసింహస్వామి కళ్యాణం తిలకించుకొని తప్పకుండా మన గౌడ సత్రంలో భోజనం చేసి పోవాలని కోరుకుంటున్నా వారు గౌడ సత్రం ప్రధాన కార్యదర్శి గుండు గురవయ్య గౌడ్.

# బీరంగూడలో చలివేంద్రం ప్రారంభించిన కాట శ్రీనివాస్ గౌడ్




**అమీన్ పూర్ ప్రతినిధి, మీడియా టుడే, ఏప్రిల్ 29 :**
పటాన్ చెరు నియోజకవర్గంలోని అమీన్ పూర్ మున్సిపాలిటీ బీరంగూడ డివిజన్ పరిధిలోని ఐక్యత హోమ్స్ వద్ద, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు శ్రీ రమేష్ యాదవ్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని పటాన్ చెరు నియోజకవర్గ ఇంచార్జ్ శ్రీ కాట శ్రీనివాస్ గౌడ్ ప్రారంభించారు. ఈ సందర్భంగా శ్రీ కాట శ్రీనివాస్ గౌడ్ గారు మాట్లాడుతూ, తీవ్ర వేసవి పరిస్థితుల్లో ప్రజలకు తాగునీటి సౌకర్యం కల్పించడం ఎంతో అవసరమని తెలిపారు. ఇటువంటి సేవా కార్యక్రమాలు ప్రజలకు ఉపశమనాన్ని అందించడమే కాకుండా, సమాజంలో సేవా భావాన్ని పెంపొందిస్తాయని అన్నారు.

## రామంతాపూర్‌లో అమ్మవారి విగ్రహ ప్రతిష్ఠ మహోత్సవ కార్యక్రమంలో ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి

**బాపట్ల కృష్ణమోహన్, మీడియా టుడే, ఏప్రిల్ 29:**



రామంతాపూర్‌లోని శ్రీ శ్రీ శ్రీ మహాంకాళమ్మ దేవాలయంలో అమ్మవారి విగ్రహ ప్రతిష్ఠ మహోత్సవం భక్తి శ్రద్ధలతో, వైభవంగా నిర్వహించారు. ఈ పవిత్ర కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి హాజరై ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, అమ్మవారి ఆశీస్సులతో ప్రజలందరూ సుఖశాంతులతో, ఆయురారోగ్యాలతో జీవించాలని కోరుకున్నారు. దేవాలయాలు మన సంస్కృతి, సంప్రదాయాల ప్రతీకలని, ఇలాంటి ఆధ్యాత్మిక కార్యక్రమాలు సమాజంలో ఐక్యతను పెంపొందిస్తాయని తెలిపారు. మహోత్సవంలో వేద పండితులు నిర్వహించిన ప్రత్యేక హోమాలు, పూజలు భక్తులను ఆకట్టుకున్నాయి. భారీ సంఖ్యలో భక్తులు హాజరై అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## బీఆర్ఎస్ మెంబర్షిప్ డ్రైవ్ విజయవంతం చేయాలి

**మాజీ ఎమ్మెల్యే,బీఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు రేగా కాంతారావు**

**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బ్యూరో వాసు,ఏప్రిల్29(మీడియా టుడే):**



జిల్లాలో త్వరలో నిర్వహించనున్న బీఆర్ఎస్ పార్టీ మెంబర్షిప్ డ్రైవ్‌ను విజయవంతం చేయాలని పార్టీ జిల్లా అధ్యక్షులు రేగా కాంతారావు పిలుపునిచ్చారు. ఈ మేరకు ఆయన ఒక ప్రకటన విడుదల చేశారు. జిల్లాలోని ఐదు నియోజకవర్గాల్లో మెంబర్షిప్ డ్రైవ్‌ను విజయవంతం చేయడానికి పార్టీ నాయకులు, కార్యకర్తలు సమన్వయంతో ముందుకు రావాలని సూచించారు. ప్రతి గ్రామపంచాయతీలో జెండా దిమ్మెలకు గులాబీ రంగు పూసి, పార్టీ నినాదాలతో సిద్ధం చేయాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో మండల, టౌన్ అధ్యక్షులు, మాజీ ప్రజాప్రతినిధులు, సర్పంచులు, యువజన, మహిళా నాయకులు, ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ వర్గాల ప్రతినిధులు, కార్మిక సంఘాల నాయకులు, సోషల్ మీడియా కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొనాలని కోరారు. పార్టీ బలోపేతానికి మెంబర్షిప్ డ్రైవ్ కీలకమని పేర్కొంటూ, ప్రతి కార్యకర్త బాధ్యతగా తీసుకుని విజయవంతం చేయాలని రేగా కాంతారావు పిలుపునిచ్చారు.

## ఎమ్మార్వో కి వినతి పత్రం ముస్లిం మైనార్టీ స్మశాన వాటికన్ కాపాడాలి

**సర్పంచ్ మండవ వెంకటాద్రి**



**మునగాల ఏప్రిల్ 29 (మీడియా టుడే)–:**

మునగాల మండల తాసిల్దార్ కి కలకోవ గ్రామంలో మైనార్టీ స్మశాన వాటిక స్థలం ఆక్రమణకు గురైనందున అట్టి స్థలాన్ని సర్వే చేసి హద్దు రాళ్లు బాధించి స్మశాన వాటికను ముస్లిం సోదరులకు అందచేయాలని, సర్పంచ్ వెంకటాద్రి ఎమ్మార్వో ని మంగళవారం కోరారు, వినతిపత్రం అందజేసినారు ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ మండవ వెంకటాద్రి, మాజీ సర్పంచ్ చిర్ర శ్రీనివాస్. మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు. మండవ చంద్రయ్య, గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు. పనస శంకర్, సిపిఎం గ్రామ శాఖ కార్యదర్శి సురభి వెంకటనారాయణ, అనంతు కోటిలింగం, సురభి శ్రీరాములు, తదితరులు పాల్గొన్నారు

## తెలంగాణ ఉద్యమకారుల ఫోరం నడిగూడెం మండల అధ్యక్షులుగా చిలక రమేష్

**తెలంగాణ ఉద్యమకారుల ఫోరం నడిగూడెం మండల అధ్యక్షులుగా**

**చిలక రమేష్ గారిని నియమిస్తూ తెలంగాణ ఉద్యమకారుల**

**ఫోరం సూర్యపేట జిల్లా అధ్యక్షులు గుండెపంగు.రమేష్ నియామక పత్రాన్ని అందించారు**



**నడిగూడెం, ఏప్రిల్ 29 ( మీడియా టుడే):**

ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన తెలంగాణ ఉద్యమకారుల ఫోరం నడిగూడెం మండల అధ్యక్షులు చిలక రమేష్ మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం ఉద్యమకారులకు ఇస్తానన్న హామీలను వెంటనే నెరవేర్చే దిశగా త్వరలో ఒక కమిటీని ఏర్పాటు చేస్తుందని దానివల్ల తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా అమరులైన కుటుంబాలకు,జైలు పాలైన ఉద్యమకారులందరికి న్యాయం జరుగుతుందని, ఉద్యమకారులంత ఐక్యంగా పనిచేయాలని కోరుతూ నా నియామకానికి సహకరించిన తెలంగాణ ఉద్యమకారుల ఫోరం వ్యవస్థాపక రాష్ట్ర అధ్యక్షులు చీమ.శ్రీనివాస్ గారికి సూర్యాపేట జిల్లా ఉద్యమకారుల ఫోరమ్ అధ్యక్షులు గుండపంగు.రమేష్ గారికి, కోదాడ నియోజకవర్గం ఉద్యమకారులు అందరికీ కృతజ్ఞతలు తెలిపారు.. ఇంకా ఈ కార్యక్రమంలో తెలంగాణ ఉద్యమకారుల ఫోరం నాయకులు ఎల్లేశ్వరరావు, మునగాల మండల అధ్యక్షులు పోలంపల్లి వెంకటేశ్వర్లు, మాతంగి సురేష్ తదితరులు పాల్గొన్నారు

# మతాలు, పాలకులు మారినా కులవ్యవస్థ మారలేదు

**-కుల నిర్మూలన జరగకుండా సోషలిస్ట్ వ్యవస్థ సాధ్యం కాదు.**

**-సాంస్కృతిక ఉద్యమాలు ముఖ్య భూమిక కావాలి - బహుముఖ పోరాటాలతోనే కుల నిర్మూలన.**

**-అన్ని సంఘాలతో కలిసి ప్రభుత్వంపై ఒత్తిడి -కెవిపిఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి స్కైలాబ్ బాబు.**



**మీడియా టుడే ఖమ్మం ప్రతినిధి :**

కుల నిర్మూలన జరగకుండా మానవ సమానత్వం రాదనీ, మానవ సమానత్వం రాకుండా సోషలిస్ట్ వ్యవస్థ సాధ్యం కాదని కులవివక్ష వ్యతిరేక పోరాట సంఘం (కెవిపిఎస్) రాష్ట్ర ప్రధాన కార్యదర్శి స్కైలాబ్ బాబు తెలిపారు. కుల వివక్ష వ్యతిరేక పోరాట సంఘం (కేవీపీఎస్) జిల్లా అధ్యక్షులు ముత్తమాల ప్రసాద్ అధ్యక్షతన బుధవారం న ఖమ్మం లోని రమణగుట్ట ప్రాంతంలో జిల్లా స్థాయి కులరహిత సమానత్వ సాంస్కృతిక ఉత్సవాల ముగింపు కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా స్కైలాబ్ మాట్లాడుతూ బహుముఖ పోరాటాలతోనే కుల నిర్మూలన జరుగుతుందన్నారు. కుల నిర్మూలన కోరుకునే సంఘాలన్ని ఐక్యంగా ప్రభుత్వంపై ఒత్తిడి పెంచేందుకు కార్యాచరణ చేపట్టాలని ఆయన సూచించారు. దేశంలో మతాలు మారినా, పాలకులు మారినా, స్వాతంత్ర్యం తర్వాత పాలించే పార్టీలు మారినా కుల వ్యవస్థ పోలేదని ఆయన గుర్తుచేశారు. కులం పునాది, దాని వేళ్లు చాలా వైపులా వ్యాపించి ఉన్నాయనీ, దాన్ని ప్రజల మనసుల నుంచి పెకళించి వేయడం అంత సులభమేమి కాదన్నారు. విజ్ఞాన సమాజం, చదువుకున్న వారుండే హైదరాబాద్ లాంటి మహానగరంలో కూడా కుల వివక్ష కనిపిస్తుందంటే కుల నిర్మూలన లక్ష్యానికి ఎంత దూరంలో ఉన్నామో అర్థం చేసుకోవాలని కోరారు. కుల భావనకు, కుల సిద్ధాంతాలకు వ్యతిరేకంగా పోరాడాలి. కులం దైవ సృష్టి. అది సమాజ సామరస్యతకు ఉపయోగం. కులం పాటించడం నా జన్మహక్కు..అనే ఆలోచనలను కులం వల్ల ప్రయోజనం ఉన్న కొంత మంది వ్యాపింపజేస్తున్నారు. అలాంటి వారికి కులం వల్ల లాభం లేకుండా చేయాలి. కులవ్యవస్థ ఉంటే తక్కువ వేతనంతో కూలీలు దొరుకుతారు. కార్మికులను, రైతులను విభజించి భూస్వాములు, యజమానులు లాభపడతారు. 1857 వరకు సంస్కరణలకు ప్రయత్నించిన బ్రిటీష్ పాలకులు కులంలో వారి ప్రయోజనం చూసుకుని వదిలేశారు. ముస్లిం పాలకుల హయాంలోనూ అదే జరిగింది. స్వాతంత్రం తర్వాత పాలించే పార్టీలు మారినా కులవ్యవస్థ కొనసాగుతూనే ఉంది. అధికారం, దోపిడీ, పని చేయకుండే సంపద పోగు చేసుకునే వారికి కులంతో లాభం. కులం తనంతట తాను పోదు. ఆ భావజాలాన్ని బద్ధలు కొట్టాలి. అన్ని రంగాల్లోనూ కుల నిర్మూలన కోసం ప్రయత్నాలు జరగాలి. సాంస్కృతిక రంగంలో ఈ దిశగా ఎక్కువ ప్రయత్నాలు జరగాలి. కుల వ్యవస్థపై పోరాటమే అంబేద్కర్ కు నిజమైన నివాళి. వాయిద్యాలు, జానపద పాటలు నిరక్ష్యరాస్యులైన గ్రామీణుల నుంచి వచ్చాయనీ, వాటిని వారి కోసమే ఉపయోగించాలి. శత్రువు వాటిని కుల వ్యవస్థనుకాపాడుకునేందుకు ఉపయోగించుకుంటున్నారు. దాన్ని తిప్పికొట్టాలి. కులాలు సమానం కాకుండా సామరస్యత ఎలా సాధ్యం? అన్ని కులాలు సమానమే అయినప్పుడు అసలు కులమెందుకు? అనేది సమర్థించే వారు చెప్పాలి. కుల సామరస్యత అనేది బోగస్. కుల నిర్మూలనే జరగాలి. అంబేద్కర్ కుల నిర్మూలన అంశాన్ని రాజ్యాంగంలో చేర్చేందుకు ప్రయత్నిస్తే నాడు అడ్డుకున్నారు. సాంస్కృతిక రంగంలో కుల నిర్మూలన ముఖ్య భూమికగా మారాలి. అని ఆయన సూచించారు.

**కెవిపిఎస్ జిల్లా ఉపాధ్యక్షురాలు మాచర్ల భారతి మాట్లాడుతూ**

కులరహిత సమాజ వ్యతిరేక శక్తులను గద్దె దించితేనే కుల నిర్మూలన సాధ్యమవుతుందని వారు తెలిపారు. కులరహిత సమ సమాజం కోసం అందరం కలిసికట్టుగా పోరాడుదామని ఆయన పిలుపునిచ్చారు. కుల వ్యవస్థ వద్దంటున్న శక్తులన్ని సంఘటితం కావాలని సూచించారు. గత నెల రోజులుగా కేవీపీఎస్ గ్రామ స్థాయి నుంచి రాష్ట్ర స్థాయి వరకు అనేక కార్యక్రమాలను చేపట్టిందని తెలిపారు. ఆర్ఎస్ఎస్, బీజేపీలు కులాన్ని పెంచిపోషిస్తున్నాయని విమర్శించారు. అంటరానితనం, కుల వ్యవస్థ నిర్మూలించాలని అంబేద్కర్ రాజ్యాంగాన్ని ఇస్తే, ఆ రాజ్యాంగాన్నే మార్చాలనీ, నిర్వీర్యం చేయాలనీ, ఇచ్చిన హక్కులను కాల రాయాలనీ, సామాజిక ఉద్యమాలను అణచివేస్తూ, ప్రక్కదారి పట్టిస్తూ మత రాజకీయాలు చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. కులరహిత సమాజం కోసం పోరాడే శక్తులు, దోపిడీ రహిత సమాజం కోసం కలిసి రావాలని కోరారు. ఆ దిశగా ఒక కార్యాచరణ రూపొందించుకుని కేవీపీఎస్ ముందుకెళ్తుందని తెలిపారు.

**సామాజిక ప్రజా సంఘాల నాయకులు మాట్లాడుతూ**

కుల రహిత సమాజం కోసం కెవిపిఎస్ కొనసాగిస్తున్న కృషి అభినందనీయమన్నారు కుల వివక్ష అంటరానితనం పూర్తిగా మారిపోయిందని చెబుతున్న వాళ్లు కుల దురహంకార హత్యలను గుర్తించడం లేదన్నారు కులం పేరుతో జరిగే దౌర్జన్యాలు దేశ సరిహద్దుల్లో చనిపోయిన సైన్యం కంటే కూడా మనదేశంలో ఆధిపత్య అగ్రకులాల దౌర్జన్యాలకు అట్టడుగు పేదలు ఆహుతయ్యారని చెప్పారు. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కులం పునాదుల పైన ఒక జాతిని ఒక నీతిని నిర్మించలేమన్న విషయాన్ని ప్రతి సామాజిక సంఘ కార్యకర్త తమ గమనంలో ఉంచుకోవాలన్నారు. కులానికి పునాదిగా ఉన్న మనువాద వ్యవస్థ మూలాలను పెకిలించాలని పిలుపునిచ్చారు. ఉద్యోగులు అధికారుల స్థాయిలో కూడా కుల వివక్ష అంటరానితనం కొనసాగుతుందని చెప్పారు

**కెవిపిఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి నందిపాటి మనోహర్ మాట్లాడుతూ**

కుల వివక్ష రూపం మార్చుకుందే తప్ప సమాజం నుంచి పూర్తిగా తొలగిపోలేదని తెలిపారు. గ్రామాల్లో ప్రత్యక్షంగా, పట్టణాల్లో పరోక్షంగా కనిపిస్తూనే ఉందన్నారు. కులంతార వివాహాలు చేసుకున్న వారి పట్ల కులదుహరంకార హత్యలు, దాడులు జరుగుతున్న హిందూ సమ్మేళనాలు నిర్వహిస్తున్న నాయకులు మాట్లాడరెందుకు? అని ఆయన ప్రశ్నించారు. గరికపాటి నరసింహారావు, చినజీయర్ స్వామిలు కులాన్ని పొగుడ్తూ మాట్లాడే మాటలను ఆయన ఎండగట్టారు. కులం లేని సమాజం కోసం కమ్యూనిస్టులు, ప్రగతిశీల శక్తులు, ఇతరులు కలిసి రావాలని కోరారు. కేంద్రంలో బీజేపీ, రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీలు పేదలు, దళితులు, అణగారిన వర్గాలకు ఇచ్చిన హామీలు అమలు చేయకుండా అణచివేస్తున్నాయని విమర్శించారు. సాంస్కృతిక సారథితో కుల నిర్మూలన ప్రచారం నిర్వహించాలనీ, దళిత క్రైస్తవులకు ఎస్సీ హోదా వర్తించదని సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పుపై కేంద్ర ప్రభుత్వమే సుప్రీంకోర్టు బెంచ్ కు వెళ్లాలనీ, చేవెళ్ల డిక్లరేషన్ అమలు చేయాలనీ, హిందూ సమ్మేళనాల్లో మనిషిని మనిషిగా గుర్తిస్తారా? అనే అంశాలపై గ్రామ స్థాయి నుంచి ఇతర సంఘాలతో కలిసి ఐక్య ఉద్యమాలు చేయనున్నట్టు ఆయన ప్రకటించారు. ఈ కార్యక్రమంలో కెవిపిఎస్ జిల్లా ఉపాధ్యక్షులు బండి రమేష్, వ్యకాస జిల్లా అధ్యక్షులు మెరుగు సత్యనారాయణ, జిల్లా ఉపాధ్యక్షులు యర్రా శ్రీనివాసరావు, సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి టి. విష్ణు, అకడమిక్ కన్వీనర్ బండారు రమేష్, టిపిఎస్కె జిల్లా కన్వీనర్ పారుపల్లి ఝాన్సీ, పిఎన్ఎం జిల్లా అధ్యక్షులు నామాలక్ష్మీనారాయణ, కెజికెఎస్ జిల్లా అధ్యక్షులు బోడపట్ల సుదర్శన్, టిఎంహెచ్ డి రాష్ట్ర అధ్యక్షులు కోరిపల్లి శ్రీనివాస్, బీసీ సంఘం నాయకులు కత్తి నెహ్రూ, బహుజన నాయకులు పి వి సిద్ధార్థ, పాగి వెంకన్న, పమ్మి రవి, కౌలువుల సంఘం నాయకులు కోటేశ్వరరావు, కెవిపిఎస్ జిల్లా నాయకులు కొమ్ము శ్రీను, పాపిట్ల సత్యనారాయణ, నకరికంటి చిరంజీవి, కర్లకుంట నరేష్, అద్దంకి విప్లవ్ కుమార్, గుమ్మడి భిక్షం, ఎస్ కె సైదులు, సత్యం, జార్జి తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి

**మెదక్ జిల్లా (మీడియా టుడే) ఏప్రిల్ 29**

వెల్దుర్తి మండలంలోని ఆరెగూడెం గ్రామం సమీపంలో మంగళవారం నాడు రాత్రి జరిగిన రోడ్డు ప్రమాదంలో ఒక వ్యక్తి మృతి చెందాడు. ముగ్గురు గాయపడ్డారు. వారిలో ఒకరి పరిస్థితి విషమంగా ఉన్నట్లు సమాచారం. పోలీసులు, స్థానికుల కథనం ప్రకారం, ధర్మారం గ్రామానికి చెందిన మారికంటి శంకర్ (36) వెల్దుర్తికి వచ్చి ద్విచక్ర వాహనంపై ప్రయాణిస్తుండగా, అక్కములకు చెందిన చింతల రాజమణి, అండుగులపల్లి గ్రామానికి చెందిన వినేష్ తన ద్విచక్ర వాహనంపై పద్మను తీసుకువెళ్తున్నాడు. ఇండియన్ గ్యాస్ గిడ్డంగి సమీపంలో ఎదురెదురుగా వస్తున్న రెండు ద్విచక్ర వాహనాలు ఢీకొన్నాయి. ఈ ప్రమాదంలో శంకర్ వాహనం అదుపుతప్పి పడిపోయింది. శంకర్‌కు తలకు తీవ్ర గాయాలై అక్కడికక్కడే మరణించాడు. మరోవైపు, అండుగులపల్లి గ్రామానికి చెందిన వినేష్ తీవ్రంగా గాయపడ్డాడు. అతని పరిస్థితి విషమంగా ఉన్నట్లు తెలిసింది. ఇద్దరు మహిళలు గాయపడగా, వారిని చికిత్స కోసం ఆసుపత్రికి తరలించారు. మృతుడు శంకర్‌కు అతని తల్లిదండ్రులు విజయ, ఆనంద్, భార్య స్వప్న, ఒక కుమార్తె, ఒక కుమారుడు ఉన్నారు. కుటుంబ సంరక్షణలో ఉన్న కుమారుడు పని కోసం గ్రామానికి వచ్చి రోడ్డు ప్రమాదంలో మరణించాడు. రోడ్డుపై వరి ధాన్యం ఆరవేయడం వల్లే



తమ కుమారుడు మరణించాడని ఆరోపిస్తూ కుటుంబ సభ్యులు, బంధువులు కన్నీరు పెట్టుకున్నారు. వరి ధాన్యం అరవేసిన వారిపై చర్య తీసుకోవాలని కుటుంబ సభ్యులు అధికారులను కోరారు. గతంలో రైతులు ఇష్టానుసారంగా వరి ధాన్యం ఆరబెట్టడం వల్ల ఈ రోడ్డుపై అనేక ప్రమాదాలు జరిగాయి అని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ ఘటనకు స్పందించిన పోలీసులు, బాధ్యులపై చర్య తీసుకుంటామని హామీ ఇచ్చారు. దీంతో గ్రామ ప్రజల ఆందోళనలు విరమిచ్చారు . కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు వెల్దుర్తి ఎస్.ఐ. రాజు కేసు నమోదు చేసి, మృతదేహాన్ని పోస్ట్‌మార్టం కోసం తూప్రాన్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.

### 99 రోజుల ప్రజా పాలన కార్యక్రమంలో భాగంగా

## చాతుర్య ఇంజినీరింగ్ ఇండస్ట్రీలో ఫైర్ సేఫ్టీ అవగాహన

**మణుగూరు ,ఏప్రిల్ 29(మీడియా టుడే):**

99 రోజుల ప్రజా పాలన కార్యక్రమంలో భాగంగా అగ్నిమాపక శాఖ ఆధ్వర్యంలో ఫైర్ సేఫ్టీపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమం చాతుర్య ఇంజినీరింగ్ ఇండస్ట్రీలో నిర్వహించగా, సంస్థలో పనిచేస్తున్న కార్మికులకు అగ్ని ప్రమాదాల నివారణ, భద్రతా చర్యలపై ప్రాయోగికంగా వివరించారు. ఈ సందర్భంగా అగ్నిమాపక శాఖ అధికారులు మాట్లాడుతూ, పరిశ్రమల్లో చిన్న నిర్లక్ష్యం కూడా పెద్ద ప్రమాదాలకు దారి తీస్తుందని హెచ్చరించారు. అగ్ని ప్రమాదాలు సంభవించినప్పుడు వెంటనే తీసుకోవాల్సిన చర్యలు, ఫైర్ ఎక్స్టింగ్విషర్ల వినియోగ



విధానం, అత్యవసర సమయంలో బయటపడే మార్గాల గురించి కార్మికులకు వివరణ ఇచ్చారు. ప్రత్యేకంగా గ్యాస్ సిలిండర్లు, విద్యుత్ పరికరాల వినియోగంలో జాగ్రత్తలు పాటించాలని సూచించారు. కార్మికులు ఎప్పటికప్పుడు అప్రమత్తంగా ఉండి, భద్రతా నిబంధనలు కచ్చితంగా పాటిస్తే ప్రమాదాలను నివారించవచ్చని తెలిపారు. ఈ కార్యక్రమంలో పరిశ్రమ యాజమాన్యం,అగ్నిమాపక సిబ్బంది నరేష్,విష్ణు,కార్మికులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# త్రాగునీటికి దిక్కులేని ప్రభుత్వ ఆసుపత్రి

- ప్రభుత్వ నిర్లక్ష్యంపై ఆగ్రహం వ్యక్తం చేసిన

డా. గోగుల రాణా ప్రతాప్ రెడ్డి



**వరంగల్ జిల్లా బ్యూరో ఏప్రిల్ 29,మీడియా టుడే.**

వరంగల్ జిల్లాలో కోట్ల రూపాయల వ్యయంతో అభివృద్ధి చేశామని చెప్పుకుంటున్న ప్రభుత్వ మెడికల్ కాలేజీ మరియు ప్రభుత్వ ఆసుపత్రిలో ప్రాథమిక సదుపాయాలే లేకపోవడం తీవ్ర ఆందోళన కలిగిస్తోంది. ముఖ్యంగా రోగులకు త్రాగడానికి కనీసం శుద్ధి చేసిన నీరు కూడా అందుబాటులో లేకపోవడం ప్రభుత్వ వైఫల్యాన్ని బట్టబయలు చేస్తోంది.

నర్సంపేట ప్రభుత్వ ఆసుపత్రిని సందర్శించిన బీజేపీ వరంగల్ జిల్లా ప్రధాన కార్యదర్శి డా. గోగుల రాణా ప్రతాప్ రెడ్డి, అక్కడ చికిత్స పొందుతున్న రోగులను పరామర్శించారు. కుక్క కాటుకు గురై చికిత్స పొందుతున్న బాధితులు సహా పలువురు రోగులు ఆసుపత్రిలో త్రాగునీరు లేక తీవ్ర ఇబ్బందులు పడుతున్నామని ఆయన దృష్టికి తీసుకువచ్చారు.

ఈ సందర్భంగా ఆసుపత్రి సూపరింటెండెంట్ మరియు ఆర్ఎంఓ వద్ద రోగులు ఎదుర్కొంటున్న సమస్యలను వివరించిన ఆయన, పేద ప్రజలపై నిర్లక్ష్యం వహిస్తూ త్రాగునీటి వంటి ప్రాథమిక అవసరాలపైనా శ్రద్ధ చూపకపోవడాన్ని తీవ్రంగా తప్పుబట్టారు. ప్రభుత్వ యంత్రాంగం స్పందించకపోతే తాము స్వయంగా త్రాగునీటి సదుపాయం కల్పించేందుకు సిద్ధంగా ఉన్నామని హెచ్చరించారు.ప్రభుత్వ ఆసుపత్రుల్లో ఇలాంటి పరిస్థితులు కొనసాగడం దురదృష్టకరమని, వెంటనే సంబంధిత అధికారులు చర్యలు తీసుకుని రోగులకు త్రాగునీటి సౌకర్యం కల్పించాలని డా. గోగుల రాణా ప్రతాప్ రెడ్డి డిమాండ్ చేశారు.

# హవేలి ఘనపూర్ మండలం కూచనపల్లి జడ్పీహెచ్ఎస్ పాఠశాలలో 10వ తరగతి పరీక్ష ఫలితాల్లో శత శాతం ఉత్తీర్ణత

**మెదక్ జిల్లా (మీడియా టుడే) ఏప్రిల్ 29**



మెదక్ జిల్లా, హవేలీ ఘనపూర్ మండలం కూచన్ పల్లి పాఠశాల నందు 103 విద్యార్థులు మూడు సెక్షన్లలో విద్యను అభ్యసించారు. వీరందరూ పదో తరగతి పరీక్షల్లో పూర్తిస్థాయి ఉత్తీర్ణత సాధించారు. దివ్య అనే విద్యార్థిని 561 మార్కులు సాధించడంతో పాఠశాల ఉపాధ్యాయులు మల్లారెడ్డి,ఎవీ మధుసూదన్ విద్యార్థులకు శుభాకాంక్షలు తెలిపారు.

# మంత్రి సీతక్కకు ఉత్తమ సేవా పురస్కారం ప్రదానం




**బాపట్ల కృష్ణమోహన్, మీడియా టుడే, ఏప్రిల్ 29:**

శ్రీనివాస రామానుజన్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో మంత్రి సీతక్క ఎమ్మెల్యే ఉత్తమ సేవా పురస్కారాన్ని అందుకున్నారు. హైదరాబాద్‌లోని మాదాపూర్‌లోని శిల్పకళా వేదికలో వేలాది మంది విద్యార్థుల సమక్షంలో జరిగిన ఒక ఘనమైన కార్యక్రమంలో మాజీ ఉపరాష్ట్రపతి ఎం. వెంకయ్య నాయుడు ఈ పురస్కారాన్ని ప్రదానం చేశారు.ప్రజా జీవితంలో, ముఖ్యంగా గ్రామీణాభివృద్ధి, మహిళలు మరియు పిల్లల సంక్షేమం కోసం ఆమె చేసిన విశిష్ట సేవలకు గుర్తింపుగా ఈ పురస్కారాన్ని అందించారు. ఈ కార్యక్రమానికి పలువురు ప్రముఖులు, అధికారులు హాజరై ఆమె చేసిన సేవలను ప్రశంసించారు.ఈ సందర్భంగా మంత్రి సీతక్క మాట్లాడుతూ, వెంకయ్య నాయుడు చేతుల మీదుగా ఈ పురస్కారాన్ని అందుకోవడం గౌరవంగా ఉందని అన్నారు. ప్రజా సేవలో ఆయనకున్న సుదీర్ఘ అనుభవానికి గొప్ప గౌరవం ఉందని, ఆయన మార్గదర్శకత్వం దేశానికి ఎంతో విలువైనదని ఆమె పేర్కొన్నారు.విద్యార్థులను ఉద్దేశించి ఆమె మాట్లాడుతూ, నిరంతర కృషితోనే విజయం సాధ్యమవుతుందని నొక్కిచెప్పారు. స్పష్టమైన లక్ష్యాలను నిర్దేశించుకుని, వాటిని సాధించేందుకు కృషి చేయాలని ఆమె వారిని కోరారు. విద్యార్థి జీవితంలో చేసే కఠోర శ్రమ గౌరవప్రదమైన జీవితాన్ని అందిస్తుందని, చదువు పట్ల అంకితభావం ఉన్నత శిఖరాలను చేరుకోవడానికి సహాయపడుతుందని ఆమె పేర్కొన్నారు. విద్య ఆత్మగౌరవాన్ని పెంపొందిస్తుందని, అది ఎవరూ తీసివేయలేని శాశ్వత సంపద అని ఆమె అన్నారు.తన వ్యక్తిగత ప్రయాణాన్ని పంచుకుంటూ, తాను 10వ తరగతి తర్వాత చదువును మధ్యలోనే ఆపేశానని, కానీ ఆ తర్వాత తిరిగి చదువును కొనసాగించి, ప్రజా సేవతో పాటు ఎల్.ఎల్.బి, ఎల్.ఎల్.ఎం, పి.హెచ్.డి పూర్తి చేశానని ఆమె తెలిపారు.రాష్ట్రంలో 10వ తరగతి ఫలితాల్లో ములుగు జిల్లా అగ్రస్థానం సాధించడం పట్ల ఆమె సంతోషం వ్యక్తం చేశారు. ఉపాధ్యాయుల క్రమశిక్షణతో కూడిన బోధన, మాజీ కలెక్టర్ దివాకర్ ఆధ్వర్యంలో జిల్లా యంత్రాంగం సమర్థవంతమైన సమన్వయం వల్లే ఈ విజయం సాధ్యమైందని ఆమె పేర్కొన్నారు. అద్భుతమైన ఫలితాలు సాధించిన విద్యార్థులందరినీ ఆమె అభినందించారు.ఈ కార్యక్రమానికి మంత్రి కొండా సురేఖ, ప్రముఖ పాత్రికేయుడు వెంకట్ నారాయణ, ఇతర ప్రముఖులు హాజరయ్యారు.

# సైబర్ క్రైమ్, డ్రగ్స్, బాలల రక్షణపై అవగాహన కార్యక్రమం





**వరంగల్ జిల్లా బ్యూరో ఏప్రిల్ 29,మీడియా టుడే.**

తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రజా పాలన--ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణలో భాగంగా నర్సంపేట మున్సిపల్ పరిధిలో మెప్మా కార్యాలయంలో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని ICDS, మెప్మా మరియు పోలీస్ శాఖలు సంయుక్తంగా ఏర్పాటు చేశాయి.జణూూ మధురిమ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో సైబర్ క్రైమ్, బాలల రక్షణ, యువతను మాదకద్రవ్యాల బారినుండి కాపాడడం, యాంటీ డ్రగ్స్ నిర్మూలనపై అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన మున్సిపల్ చైర్‌పర్సన్ పెండెం శ్రీలక్ష్మీ రామానంద్ మాట్లాడుతూ, ఆధునిక సాంకేతికత వినియోగంలో జాగ్రత్త అవసరమని పేర్కొన్నారు. సెల్‌ఫోన్ల వినియోగం పెరుగుతున్న నేపథ్యంలో సైబర్ నేరాలు అధికమవుతున్నాయని, తల్లిదండ్రులు పిల్లల ప్రవర్తనపై ఎప్పటికప్పుడు నిఘా ఉంచాలని సూచించారు. పిల్లల్లో మార్పులు గమనించిన వెంటనే స్పందించి సరైన దిశలో నడిపించాలని తెలిపారు. షీ టీమ్, సైబర్ క్రైమ్ సేవలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.యువత చెడు అలవాట్లకు దూరంగా ఉండి తమ భవిష్యత్తుపై దృష్టి పెట్టాలని, మాదకద్రవ్యాలకు బానిసలైతే జీవితం నాశనమవుతుందని హెచ్చరించారు. డ్రగ్స్ విక్రయాలు, రవాణా గురించి సమాచారం తెలిసిన వెంటనే పోలీసులకు తెలియజేయాలని పిలుపునిచ్చారు. డ్రగ్స్ రహిత సమాజ నిర్మాణం కోసం ప్రతి పౌరుడు బాధ్యత వహించాలని తెలిపారు.మున్సిపల్ కమిషనర్ కాటన్ భాస్కర్ మాట్లాడుతూ, ఆధునిక టెక్నాలజీని సానుకూల దిశలో వినియోగించాలని సూచించారు. విద్యార్థులు వేసవి సెలవులను కంప్యూటర్ శిక్షణ, శారీరక దారుఢ్యం కోసం ఉపయోగించుకోవాలని అన్నారు.జ× ముష్కే శ్రీనివాస్ మాట్లాడుతూ, పిల్లలు తప్పు దారిలో వెళ్లే ముందు వారి ప్రవర్తనలో మార్పులు కనిపిస్తాయని, తల్లిదండ్రులు వాటిని గమనించాలని తెలిపారు. డ్రగ్స్‌కు అలవాటు పడే ముందు సిగరెట్ అలవాటు ప్రారంభమవుతుందని, అలాంటి సంకేతాలు కనిపిస్తే వెంటనే జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. సైబర్ నేరాలు ఏ రూపంలోనైనా జరిగే అవకాశం ఉన్నందున ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలని చెప్పారు. సైబర్ మోసాలకు గురైతే వెంటనే 1930 హెల్ప్‌లైన్‌కు సమాచారం ఇవ్వాలని సూచించారు.అంగన్వాడీ రాష్ట్ర అధ్యక్షురాలు నల్లా భారతి మాట్లాడుతూ, సైబర్ క్రైమ్, డ్రగ్స్, బాలల రక్షణపై మహిళా సంఘాలతో కలిసి అవగాహన ర్యాలీలు నిర్వహిస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో టౌన్ ఎస్సై గూడ అరుణ్ కుమార్, ×జణూ సూపర్వైజర్ అరుణ, షీ టీమ్ నాగభవ్య, డాక్టర్ శ్రావణ్, కౌన్సిలర్లు రామోజు రోజా రాణి, పొన్నాల మనీషా, వేల్పుల శ్రీలత, మెప్మా సిబ్బంది, అంగన్వాడీ టీచర్లు, ఆశా కార్యకర్తలు, కిశోర బాలికలు పాల్గొన్నారు.

# తెలంగాణ జన సమితి 8వ ఆవిర్భావ దినోత్సవం ఘనంగా నిర్వహణ

**వరంగల్ జిల్లా బ్యూరో ఏప్రిల్ 29,మీడియా టుడే.**

నర్సంపేట పట్టణంలోని తెలంగాణ జన సమితి పార్టీ కార్యాలయంలో పార్టీ 8వ ఆవిర్భావ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ఉపాధ్యక్షుడు అంబటి శ్రీనివాస్ పార్టీ జెండాను ఆవిష్కరించారు.ఈ సందర్భంగా అంబటి శ్రీనివాస్ మాట్లాడుతూ, తెలంగాణ జన సమితి పార్టీ గత ఎనిమిదేళ్లుగా ప్రజల పక్షాన నిలబడి వారి సమస్యలపై నిరంతరం పోరాటం చేస్తూ తన ప్రత్యేకతను చాటుకుంటోందని అన్నారు. ప్రస్తుత రాజకీయాల్లో డబ్బు ప్రభావం పెరిగినప్పటికీ, ప్రజా సమస్యలను కేంద్రంగా చేసుకుని ముందుకు సాగుతున్న పార్టీగా తెలంగాణ జన సమితి నిలిచిందని పేర్కొన్నారు.రైతులు, ఆదివాసీలు, నిరుద్యోగులు, కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలను ప్రధాన అజెండాగా తీసుకుని ఉద్యమం కొనసాగిస్తోందని తెలిపారు. ప్రజల సమస్యల పరిష్కారం కోసం పార్టీ ఎప్పటికప్పుడు పోరాట పథంలోనే ముందుకు సాగుతుందని స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో




వరంగల్ జిల్లా అధ్యక్షుడు షేక్ జావీద్, రాష్ట్ర కమిటీ సభ్యులు గుంటి రామచంద్ర, మెహబూబా అలీ, మహమ్మద్ సందాని, గుంటి సంజీవ, మహమ్మద్ ఆసిఫ్, అక్టం రాజు, ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

# ఊటూరులో వైభవంగా బోడ్రాయి పునఃప్రతిష్ఠా మహోత్సవాలు





**మీడియా టుడే న్యూస్ మానకొండూరు,ఏప్రిల్ 29.**

మానకొండూర్ మండలం ఊటూరు గ్రామంలో శ్రీ లక్ష్మీ భూలక్ష్మీ సమేత శీతలాదేవి (బోడ్రాయి) ప్రతిష్ఠాపన మహోత్సవాలు బుధవారం ఆధ్యాత్మిక శోభతో అత్యంత వైభవంగా ప్రారంభమయ్యాయి. ఐదు రోజుల పాటు జరిగే ఈ వేడుకల్లో భాగంగా మొదటిరోజు వేద పండితుల మంత్రోచ్చారణల మధ్య గణపతి పూజ, యాగశాల ప్రవేశం నిర్వహించారు.గురువారం ఉదయం 10 గంటల నుంచి ఆడబిడ్డలు , గ్రామ ప్రజలు మహిళలు భక్తులు నవధాన్యాలతో ఆలయానికి చేరుకుని బిందాలతో విగ్రహాలకు జలాభిషేకం నిర్వహించనున్నారు. మే 1న (శుక్రవారం) ఉదయం బస్టాండ్ ఆవరణలో విగ్రహ ప్రతిష్ఠాపన, అనంతరం అన్నదానం ఉంటుంది. మే 3న (ఆదివారం) ఉదయం పోచమ్మ బోనాలు, సాయంత్రం బోడ్రాయి వద్ద పట్నం వేసి కథా పఠనం, ఊరు కట్టడి కార్యక్రమాలు జరగనున్నాయి. చివరి రోజైన సోమవారం మే 4న బంధుమిత్రులకు విందు భోజనాలు, ఆడబిడ్డలకు బియ్యం పోసే కార్యక్రమం ఉంటుందని అలాగే గ్రామంలో పండుగ వాతావరణం నెలకొనగా, భక్తుల సౌకర్యార్థం అన్ని ఏర్పాట్లు పూర్తి చేశామని పాలక వర్గం,బొడ్రాయి ఉత్సవ కమిటీ తెలిపారు .

# ఘనంగా ముగిసిన మూడు రోజుల చిల్డ్రన్ సమ్మర్ క్యాంప్ విబిఎస్

**కోదాడ, ఏప్రిల్ 29 (మీడియా టుడే)-:**



మూడు రోజులుగా పాస్టర్ యేసయ్య ఆధ్వర్యంలో జరుగుతున్న సమ్మర్ చిల్డ్రన్ విబిఎస్ చిల్డ్రన్ క్యాంప్ ఘనంగా నిర్వహించారు చిన్న పిల్లలు ఎండాకాలం తీసుకోవాల్సిన జాగ్రత్తలు ఆరోగ్య విషయాలు చదువు పట్ల శ్రద్ధ పెద్దలపట్ల గౌరవం చదువుకోనవలసిన ఆవశ్యకత తల్లిదండ్రులను గురువులను సన్మానించడం వంటి విషయాలు ఎన్నో నేర్పించారు. పిల్లలు ఎంతగానో ఆధ్యాత్మికంగా మానసికంగా ఉల్లాసవంతంగా గడిపారు చిన్నపిల్లల నాట్యాలు పెద్దలను ఎంతో ఆకర్షించాయి స్టీఫెన్ పాల్ పప్పేడ్ షో చిన్న పిల్లలను ఎంతగానో ఆకట్టుకున్నాయి. చివరి రోజున కోదాడ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మాజీ సర్పంచ్ ఎర్నేని బాబు మాట్లాడుతూ పిల్లలు రేపటి పౌరులని వారిని ఆరోగ్యంగా ఉల్లాసంగా ఉంచడం ద్వారా ఆధ్యాత్మిక జ్ఞానం అందుతుందని ఇలాంటి కార్యక్రమాలు నిర్వహించిన యేసయ్యను అభినందించారు. మున్సిపాలిటీ వైస్ చైర్మన్ దేవరపల్లి మల్లేశ్వరి మాట్లాడుతూ చిన్న పిల్లలు దేవుని స్వభావం గల వారిని వారి పట్ల ఎంత జాగ్రత్త తీసుకొని వారికి ఎన్నో ఆధ్యాత్మి విషయాలు నేర్పిస్తున్నారు అని ఇలాంటి విషయాలు వారి భవిష్యత్తుకు పునాది లాంటివని అన్నారు ఈ కార్యక్రమం నిర్వహించిన యేసయ్యను అభినందించారు ఈ కార్యక్రమంలో మాజీ క్రిస్టియన్ మున్సిపల్ కోఆప్షన్ సభ్యురాలు వంటేపాక జానకి ఏసయ్య నియోజకవర్గ కాంగ్రెస్ నాయకులు గుండెపంగు రమేష్ పి ఆర్ టి యు రాష్ట్ర గౌరవ అధ్యక్షులు బొల్లికొండ కోటయ్య గిరిజన టీచర్స్ రాష్ట్ర నాయకులు జగ్గు నాయక్ కోదాడ పట్టణ ఎస్సీ సెల్ కాంగ్రెస్ నాయకులు రాంబాబు మైక్రో ఆర్టిస్ట్ ఏనుష్ తదితరులు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇండ్ల ఆకస్మిక తనిఖీ

**మీడియా టుడే న్యూస్ మానకొండూరు ఏప్రిల్ 29.**

మానకొండూరు మండలంలో అదనపు రెవేన్యూ కలెక్టర్ శ్రీనివాస రెడ్డి ముంజంపల్లి మరియు మానకొండూర్ గ్రామాలలో ఇందిరమ్మ ఇళ్ల గృహ నిర్మాణాలకు సంబంధించి పూర్తి స్థాయిలో నిర్మాణము జరిగిన ఇండ్లను ఆకస్మికంగా తనిఖీ చేశారు . ముంజంపల్లి గ్రామంలోని వరి ధాన్యం కొనుగోలు కేంద్రమును పరిశీలించి కొనుగోలు ప్రక్రియ వేగవంతం చేయాలని తెలిపారు.

వారి వెంట తహశీల్దార్ విజయ్ కుమార్, ఎంపీడీవో వరలక్ష్మి, హౌసింగ్ ఏఈ కృష్ణ, జీపీవో సాగర్ తదితరులు పాల్గొన్నారు.



## ఎమ్మెల్యే పద్మావతి సహకారంతో అన్ని వార్డులకు మౌళిక సదుపాయాలు కల్పిస్తాం

అభివృద్ధి లో కోదాడ మున్సిపాలిటిని అగ్ర స్థానంలో నిలుపుతాం

దశల వారీగా అన్ని వార్డులకు సీసీలు, డ్రైనేజీలు ఇతర వసతులు కల్పిస్తాం.

వార్డు కు సంబంధించిన ఏసమస్య ఉన్నా స్థానిక కౌన్సిలర్ ద్వారా నా దృష్టి కి తేవాలి.

**20వ వార్డు లో కల్వర్టు ప్రారంభోత్సవం చేసిన మునిసిపల్ చైర్ పర్సన్ కుసుమ వెంకట్ రత్నం బాబు.**



**కోదాడ, ఏప్రిల్ 29 (మీడియా టుడే)–:**
ఎమ్మెల్యే పద్మావతి సహకారం తో అన్ని వార్డులకు మౌళిక సదుపాయాలు కల్పిస్తాం అని కోదాడ మున్సిపల్ ఛైర్మన్ ఎర్నేని కుసుమ వెంకట్ రత్నం బాబు అన్నారు. గురువారం కోదాడ మున్సిపల్ పరిధి లోని 20వ వార్డు లో నూతనంగా నిర్మించిన కల్వర్టు ప్రారంభించి మాట్లాడారు.కోదాడ పట్టణం లో దశల వారీగా అన్ని వార్డులకు సీసీ లు, డ్రైనేజీలు ఇతర వసతులు కల్పిస్తాం అన్నారు.వార్డు కు సంబంధించిన ఏసమస్య ఉన్నా స్థానిక కౌన్సిలర్ ద్వారా నా దృష్టికి తేవాలనీ ఆ సమస్య ను ఎమ్మెల్యే పద్మావతి దృష్టి కి తీసుకెళ్ళి పరిష్కరిస్తామన్నారు. జిల్లా లో కోదాడ మున్సిపాలిటీ నీ అగ్ర స్థానంలో నిలుపుతాం అన్నారు. వార్డుల్లో పెండింగ్ లో ఉన్న పనులు త్వరితగతిన పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ మల్లీశ్వరి, కమీషనర్ రమాదేవి, స్థానిక కౌన్సిలర్ నాగేశ్వరావు, సీనియర్ నాయకులు క్షత్రయ్య నెమ్మది దేవమని తదితరులు ఉన్నారు.

## పదవ తరగతి ఫలితాల్లో కాకతీయ మోడల్ స్కూల్ విద్యార్థుల సత్తా

**దేవరకద్ర మండల టాపర్ సుమయ్య**

**మహబూబ్నగర్ మీడియా టుడే ప్రతినిధి**



బుధవారం ప్రకటించిన పదవ తరగతి ఫలితాలలో దేవరకద్ర మండలంలోని అత్యధిక మార్పు సాధించి మండల టాపరుగా నిలిచింది. 600 మార్కులు గాను 568 మార్కులతో సుమయ్య మండలంలోని మొదటి స్థానాన్ని సాధించింది. 500 కు పైగా 21 మంది విద్యార్థినీ విద్యార్థులు సాధించారు. అలాగే 100% ఫలితాలు సాధించినట్లు యాజమాన్యం ప్రకటించింది. మండల స్థాయిలో మొదటి స్థానంలో నిలిచిన సుమయ ను పాఠశాల కరస్పాండెంట్ రాయిరెడ్డి, ప్రిన్సిపల్ ఎలియాస్ కోలా మరియు ఉపాధ్యాయ బృందం అభినందించారు. ప్రతి సంవత్సరం ఇలాంటి అద్భుత ఫలితాలు సాధించడానికి సహకరిస్తున్న తల్లిదండ్రులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ విజయానికి కారకులైన ఉపాధ్యాయ బృందం తో పాటు తల్లిదండ్రులు మరియు విద్యార్థులకు అభినందనలు తెలిపారు.

## పదవ తరగతి ఫలితాల్లో బాయ్స్ 2 ప్రభంజనం

**మీడియా టుడే న్యూస్ కరీంనగర్**
**ఏప్రిల్ 29.**




కరీంనగర్ పదవ తరగతి పరీక్ష ఫలితాల్లో మైనార్టీ గురుకుల పాఠశాల కరీంనగర్ బాయ్స్ -2 ప్రభంజనం సృష్టించింది. శత శాతం ఫలితాలతో సత్తా చాటింది. 55 మంది విద్యార్థులు పరీక్షలు రాయగా 55 మంది ఉత్తీర్ణత సాధించారు. వారిలో శ్రీకాంత్ రెడ్డి 558, తాజ్ బాబా 557, సాయి తేజ 554, అసిఫ్ 550, రఫిక్ పాషా 549 మార్కులు సాధించారు. కాగా 540 పైగా మార్కులు 9 మంది విద్యార్థులు, 500 మార్కులకు పైగా మార్కులు 22 మంది సాధించారు. ఈ సందర్భంగా విద్యార్థులను, ఉపాధ్యాయులను పాఠశాల ప్రిన్సిపాల్ డాక్టర్ కనపర్తి సురేష్ అభినందించారు.

## ఖబర్దార్ ఒంటెద్దు నరసింహారెడ్డి

**కాంగ్రెస్ పార్టీ మండల పార్టీ అధ్యక్షుడు కో ప్పుల జైపాల్ రెడ్డి**



**మునగాల ఏప్రిల్ 29 మీడియా టుడే–:**
తెలంగాణ రాష్ట్ర గౌరవనీటిపారుదల శాఖ మంత్రివర్యులు ఉత్తమ్ కుమార్ రెడ్డిగారిపై అనుచిత వ్యాఖ్యలు చేసిన బిఆర్ఎస్ నాయకుడు ఒంటెద్దు నరసింహారెడ్డి పై మునగాల మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కొప్పుల జైపాల్ రెడ్డి గారు నిప్పులు చెరిగారు ఈరోజు కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో మండల అధ్యక్షుడు కొప్పుల జైపాల్ రెడ్డి, విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో హుజూర్నగర్ కోదాడ నియోజకవర్గాల అభివృద్ధిని చూసి బిఆర్ఎస్ నాయకులు ఓరవలేక రాష్ట్ర మంత్రివర్యులు పై అనుచిత వాక్యాలు చేయటం సిగ్గుచేటని ఆయన అన్నారు ఇట్టి కార్యక్రమంలో ఐఎన్టియుసి జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ కాసర్ల శ్రీనివాస్ గారు కాంగ్రెస్ పార్టీ మండల ప్రధాన కార్యదర్శి జిలే పల్లి వెంకటేశ్వర్లు కాంగ్రెస్ పార్టీ నాయకులు పిట్టల శ్రీనివాస్ బిట్టు వెంకటేశ్వర్లు బిట్టు లింగయ్య కోట ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు

## పలు శుభకార్యాలలో పాల్గొన్న మున్సిపల్ చైర్పర్సన్



**వరంగల్ జిల్లా బ్యూరో ఏప్రిల్ 29,మీడియా టుడే.**
నర్సంపేట పట్టణంలో జరిగిన పలు శుభకార్యాలలో మున్సిపల్ చైర్పర్సన్ పెండెం శ్రీలక్ష్మీ రామానంద్ పాల్గొన్నారు. పట్టణ అభివృద్ధితో పాటు ప్రజల ఆనందాలలో భాగస్వామ్యం కావడం తన బాధ్యతగా భావిస్తున్నట్లు ఈ సందర్భంగా తెలిపారు.పట్టణంలోని 25వ వార్డు నివాసితులు ఏదరబోయిన రాజు అశ్వినీ దంపతుల నూతన ఇందిరమ్మ ఇంటి గృహప్రవేశ కార్యక్రమంలో పాల్గొని ప్రారంభోత్సవం చేశారు. అనంతరం వారికి శుభాకాంక్షలు తెలిపారు.అలాగే 10వ వార్డు నివాసితులు కొలువుల వెంకటేశ్వర్లు పద్మ దంపతుల గృహప్రవేశ కార్యక్రమానికి హాజరై కొత్త ఇంటిని ప్రారంభించి శుభాకాంక్షలు అందించారు.తరువాత ముగ్ధంపురం 11వ వార్డు కౌన్సిలర్ చీకటి స్వరూప ఓదెలు కుమార్తె వివాహ వేడుకలో పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించారు.ఈ కార్యక్రమాలలో మున్సిపల్ వైస్ చైర్మన్ గంధం నరేందర్ గుప్తా, మున్సిపల్ కమిషనర్ కాటం భాస్కర్, మున్సిపల్ కౌన్సిలర్లు మాదాసి రవి, పొన్నాల మనీషా ప్రకాష్, బాణాల ప్రసన్న శ్రీనివాస్, శ్రీరామోజు రోజారాణి, వేల్పుల శ్రీలత, ఇస్లావత్ రమ, మాజీ ఎంపీటీసీ కాట ప్రభాకర్, పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పంబి వంశీకృష్ణతో పాటు పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## కథనం వచ్చిందే గానీ బస్ స్టాండ్ కష్టాలు పోలేదు

- ఉప్పల్ బస్ స్టాప్ వద్ద సమస్యలపై మళ్లీ ముసుగు నిర్లక్ష్యం
- మరుగుదొడ్లు లేవు... చీకట్లోనే ప్రయాణికుల నిరీక్షణ- "మీడియా టుడే" కథనానికి కదిలిన అధికారులు
- తాత్కాలికం పేరుతో తూతూమంత్రం ఏర్పాట్లు - టీజీఎస్ఆర్టీసీ కార్గో సేవలు ఎప్పుడో






**ఉప్పల్, ఏప్రిల్ 28 (మీడియా టుడే ప్రతినిధి):**
ఉప్పల్ నల్లచెరువు కట్ట వద్ద ఉన్న తాత్కాలిక బస్ స్టాప్‌పై "మీడియా టుడే"లో వెలువడిన కథనం అధికారులను ఒక్కసారిగా కదిలించినా, ప్రజల అసలు కష్టాలపై మాత్రం మళ్లీ అదే పాత నిర్లక్ష్యం బహిర్గతమైంది. హడావుడిగా కుర్చీలు, తాగునీటి కుండలు పెట్టి చేతులు దులుపుకున్న అధికారులు, ప్రాథమిక సదుపాయాల కల్పనలో మాత్రం పూర్తిగా విఫలమయ్యారని ప్రజలు మండిపడుతున్నారు.అత్యవసరమైన మరుగుదొడ్ల సదుపాయం ఇప్పటికీ లేకపోవడంతో మహిళలు, వృద్ధులు తీవ్ర అవస్థలు పడుతున్నారు. గంటల తరబడి బస్సుల కోసం వేచి ఉండే ప్రయాణికులకు కనీస మానవీయ సౌకర్యాలు కూడా లేకపోవడం అధికారుల నిర్లక్ష్యానికి అద్దం పడుతోంది.రాత్రివేళల్లో లైటింగ్ ఏర్పాటు చేశామని అధికారులు చెప్పుకుంటున్నప్పటికీ, అక్కడి పరిస్థితి మాత్రం భయానకంగా మారుతోంది. సరైన వెలుతురు లేక చీకట్లోనే ప్రయాణికులు నిలబడాల్సి వస్తోంది. మహిళలు, విద్యార్థినులు భయాందోళనల మధ్య ప్రయాణం సాగించాల్సిన దుస్థితి నెలకొంది.ఇదిలా ఉంటే "తాత్కాలికం" పేరుతో నెలల తరబడి అర్థాంతర ఏర్పాట్లు కొనసాగించడం ప్రజల్లో తీవ్ర ఆగ్రహానికి దారితీస్తోంది. పూర్తి స్థాయి బస్ షెల్టర్‌తో పాటు టీజీఎస్ఆర్టీసీ కార్గో సేవలను తక్షణమే ప్రారంభించాలని స్థానికులు గట్టిగా డిమాండ్ చేస్తున్నారు.

## కుక్కలకు నుజ్జయిన తొంటి ఎముక, భుజం ఎముక

**శస్త్రచికిత్సలతో తొడ, భుజం బొక్కలకు రాడ్లు, ప్లేట్లు - ఒకే రోజు రెండు మేజర్ ఆపరేషన్స్**

**కోదాడ, ఏప్రిల్ 29 (మీడియా టుడే)–:**
వివరాల్లోకి వెళ్తే కోదాడకు ఒక వైపు ఉన్న కమఠంపల్లి మండలం మంచ్యాతండ నుండి భుజం ఎముక చితికిన ఒక కుక్క , మరో పక్కన ఉన్న నూతనకల్ పోలుమల్ల గ్రామమునుండి తొంటి విరిగిన ఎముకతో రెండు కుక్కలు వైద్యం కోసం కోదాడ పట్టణ ప్రాంతీయ పశువైద్యశాలకి తీసుకువచ్చారు వాటి యజమానులు మఠంపల్లి మంచ్యా తండా గ్రామానికి చెందిన ఒక జంతు ప్రేమికుడి కుక్కకి రాత్రి అనుకొని ప్రమాదంలో నుజ్జు నుజ్జుగా తొంటి బొక్క విరిగింది. ప్రేమతో సాకుతున్న కుక్క కాలు విరిగి బాధతో విలవిల లాడుతుంటే వైద్యం కోసం కోదాడ ప్రాంతీయ పశు వైద్యశాలకు తీసుకు వచ్చారు.కుక్కలను పరీక్షించిన అసిస్టెంట్ డైరెక్టర్ డా పి పెంటయ్య ఉదయం ఒకటి లంచ్ విరామం వెంటనే మరొకటి రెండు కుక్కలకు నుజ్జు నుజ్జయిన ఎముకలను దగ్గరకు చేర్చి రాడ్స్ వేసి జత చేసి విడిపోకుండా ప్లేట్లు మరియు సర్క్లేజ్ వైరు తో బిగించి విజయవంతంగా



ఆర్థోపెడిక్ శస్త్ర చికిత్సలు ముగించి పోలుమల్ల కుక్కకి భుజం మఠంపల్లి కుక్కకి తొంటి పనిచేసేలా చేశారు. సుదూరం నుండి ప్రయాసలకోర్చి కోదాడ వచ్చినందుకు ఎముకలు విరిగి తల్లడిల్లుతున్న తమ పెంపుడు జంతువులు తిరిగి లేచి నడవడంతో జంతు యజమానులు ఆనందం వ్యక్తం చేశారు శస్త్ర చికిత్సలో కోదాడ మండల పశువైద్యాధికారి డా భూక్యా మధు, నూతనకల్ మండల పశువైద్యాధికారి డా కట్టెల శంకర్ సిబ్బంది రాజు, చంద్రకళ పాల్గొన్నారు.

## పదవ తరగతి ఫలితాలు నూటికి నూరు శాతం ఫలితాలు

**సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల- శ్రీ సాయి పబ్లిక్ స్కూల్**

**బాలికల ఉన్నత పాఠశాల**




**నడిగూడెం, ఏప్రిల్29 (మీడియా టుడే):**
స్థానిక సాంఘిక సంక్షేమ బాలికల గురుకుల పాఠశాలలో 10వ తరగతి వార్షిక పరీక్షల్లో విద్యార్థులు నూరు శాతం ఫలితాలను సాధించినట్లు ప్రిన్సిపాల్ చింతలపాటి వాణి తెలిపారు. 78 మంది విద్యార్థులు పరీక్షలు రాయగా అంత ఉత్తీర్ణులై నూరు శాతం ఫలితాలు సాధించినట్లు తెలిపారు. కె. శ్రావణి 546 మార్కులు సాధించి మండల స్థాయిలో రెండవ ర్యాంకు సాధించారు.బి. సంజన, వి. యశ్విత 541 మార్కులు సాధించి మండల స్థాయిలో తృతీయ ర్యాంకు సాధించారు. నూరు శాతం ఫలితాలు సాధించడం పట్ల ప్రిన్సిపాల్ వాణి ఉపాధ్యాయులను అభినందించారు. మండల స్థాయిలో టాపర్లుగా నిలిచిన ముగ్గురు బాలికలను అభినందించారు. మరిన్ని విజయాలు సాధించాలని ఆకాంక్షించారు.నూరు శాతం ఫలితాలు సాధించిన బాలికల ఉన్నత పాఠశాల నడిగూడెం విద్యార్థులు. 500 కు పైగా మార్కులు సాధించిన విద్యార్థులు నలుగురు. 28 మంది పరీక్ష రాయగా 28 మంది ఉత్తీర్ణత సాధించినట్లు పాఠశాల ప్రిన్సిపాల్ కరుణ తెలిపారు.పదవ తరగతి ఫలితాల్లో 100% ఉత్తీర్ణత సాధించిన శ్రీ సాయి పబ్లిక్ స్కూల్ విద్యార్థులు నడిగూడెం శ్రీ సాయి పబ్లిక్ స్కూల్ లో పదవ తరగతి విద్యార్థులు ప్రభంజనం సృష్టించారు 100% విద్యార్థులు ఉత్తీర్ణత సాధించినట్లు పాఠశాల ప్రిన్సిపాల్ సులోచన కరస్పాండెంట్ బి మహేష్ తెలిపారు పాఠశాల చెందిన బి మధులత 536 మార్కులతో పాఠశాల టాపర్గా నిలిచిందన్నారు బి కార్తిక్ 519 మార్కులు కీర్తన 511 మార్కులు కరిష్మా 510 మార్కులు రాకేష్ 506 మార్కులు భువన్ ప్రకాష్ 506 మార్కులు సాధించి ఉత్తమ ప్రతిభ కనబరిచినట్లు వారు తెలిపారు ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులను అభినందించారు

## కేసుల సత్వర పరిష్కారం కోసం కృషి చేయాలి

**జిల్లా న్యాయమూర్తి ఎ.వీరయ్య**

**కొమురం భీమ్ ఆసిఫాబాద్ ప్రతినిధి, ఏప్రిల్ 29,(మీడియా టుడే)**
జిల్లా న్యాయస్థాన సముదాయంలో కొనసాగుతున్న అండర్ ట్రయల్ కేసుల సత్వర పరిష్కారం కోసం కృషి చేయాలని జిల్లా న్యాయమూర్తి ఎ.వీరయ్య అన్నారు. బుధవారం జిల్లా కేంద్రంలోని జిల్లా న్యాయస్థాన సముదాయంలో గల కార్యాలయంలో సీనియర్ సివిల్ జడ్జి– జిల్లా న్యాయ సేవ అధికారి వి. సంకేత్ మిత్ర, జిల్లా కలెక్టర్ కె. హరిత, జూనియర్ సివిల్ జడ్జ్ జె.అనంతలక్ష్మి, ప్రత్యేక సబ్ –జైల్ పర్యవేక్షకులు ప్రేమ్ కుమార్ లతో కలిసి కేసులకు సంబంధించి



సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా న్యాయమూర్తి మాట్లాడుతూ జిల్లాలో ఉన్న అండర్ ట్రయల్ కేసులకు సంబంధించి కేసుల సత్వర పరిష్కారం కోసం అధికారులు సమన్వయంతో కృషి చేయాలని తెలిపారు. అండర్ ట్రయల్ కేసులలో కక్షిదారుల పరిస్థితి, వివరాలు అడిగి తెలుసుకున్నారు. చార్జ్ షీట్ వేసిన/వేయని కేసులకు సంబంధించి వివరాలు ఎప్పటికప్పుడు నమోదు చేయాలని తెలిపారు. బెయిల్ మంజూరు అయిన వెంటనే నిర్ణీత నిబంధనలను పాటిస్తూ సంబంధిత వ్యక్తులను విడుదల చేయాలని, అండర్ ట్రియల్ కేసులపై ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు

మీడియా టుడే
గురువారం, ఏప్రిల్ 30, 2026

## మెదక్ జిల్లా టాపర్ గా సిద్ధ ప్రణతి




బుధవారం తెలంగాణ రాష్ట్రంలో విడుదలైన టెన్త్ క్లాస్ ఫలితాల్లో మెదక్ జిల్లా పెద్ద శంకరంపేట శ్రీ సాయి చైతన్య హై స్కూల్ స్టూడెంట్ సిద్ధ ప్రణతి 600 మార్పులు గాను 587 మార్కులు తెచ్చుకొని మెదక్ జిల్లా టాపర్ గా నిలిచింది. అంతేకాకుండా పరీక్షకు హాజరైన 26 మంది స్టూడెంట్స్ లో 18 మంది స్టూడెంట్స్ 520 పైగా మార్కులు తెచ్చుకొని తమ ప్రతిభను నిరూపించారు. శ్రీ సాయి చైతన్య స్కూలుకు మంచి పేరు తీసుకువచ్చిన స్టూడెంట్స్ ను అభినందించి, మెదక్ జిల్లా టాపర్ సిద్ధ ప్రణతిని స్కూల్ యాజమాన్యం శాలువాతో సన్మానించింది. మంచి రిజల్ట్స్ తీసుకురావడంలో అంకితభావంతో పనిచేసిన స్కూల్ స్టాఫ్ ను శ్రీ సాయి చైతన్య మేనేజ్మెంట్ ప్రత్యేకంగా అభినందించారు. స్టూడెంట్స్ ను చదువుతోపాటు అన్ని రంగాల్లో మెరుగుపరచడమే శ్రీ సాయి చైతన్య స్కూల్ మేనేజ్మెంట్ ప్రధాన లక్ష్యమని గంగాధర్ గౌడ్, భూమేశ్వర్ గౌడ్, ప్రిన్సిపల్ శ్రీకర్ గౌడ్ లు ఈ సందర్భంగా తెలియజేసి ఉత్తమ ఫలితాలు సాధించిన స్టూడెంట్స్ అందరికీ అభినందనలు తెలియజేశారు

## అన్నపూర్ణ రిజర్వాయర్ సందర్శన

**అనంతగిరి పోచమ్మ ఆలయంలో జిల్లా కలెక్టర్**

**గరిమ అగ్రవాల్, ఎస్పీ మహేష్ బి గితే పూజలు**

**రాజన్న సిరిసిల్ల జిల్లా స్టాఫ్ రిపోర్టర్ : మీడియా టుడే , ఏప్రిల్ 29 :**



ఇల్లంతకుంట మండలం అనంతగిరి గ్రామ శివారులోని అన్నపూర్ణ రిజర్వాయర్ ను జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్, ఎస్పీ మహేష్ బి గితే బుధవారం సందర్శించారు. రిజర్వాయర్ సామర్థ్యం, నీటి నిల్వ, తదితర వివరాలను సంబంధిత అధికారులను అడిగి తెలుసుకున్నారు. అంతకముందు అనంతగిరి పోచమ్మ దేవాలయాన్ని కలెక్టర్, ఎస్పీ దర్శించుకున్నారు. ఈ సందర్భంగా వారికి ఆలయ అర్చకులు పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. ఆలయ చరిత్ర, ప్రాముఖ్యత, వివరాలను ఆలయ అధికారులను జిల్లా కలెక్టర్, ఎస్పీ అడిగి తెలుసుకున్నారు. గ్రామంలో పారిశుధ్య నిర్వహణ సమర్థవంతంగా నిర్వహించాలని, పంచాయతీ సిబ్బంది పారిశుధ్య పనులు సక్రమంగా చేపట్టేలా పర్యవేక్షణ చేయాలని పంచాయతీ కార్యదర్శికి జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ సూచించారు


## కోదాడ డివిజన్ టాపర్గా హరి, సంతోష్



**కోదాడ, ఏప్రిల్ 29 (మీడియా టుడే)-:**

కోదాడ మండలంలోని 15 జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఏడు పాఠశాలలు 100% ఉత్తీర్ణత సాధించాయి. పీఎం శ్రీ బాలుర ఉన్నత పాఠశాలకు చెందిన బలుసుపాటి హరి, జిల్లా పరిషత్ నల్లబండగూడెం ఉన్నత పాఠశాలకు చెందిన సంతోష్ 572 మార్కులు సాధించి డివిజన్ టాపర్లుగా నిలిచారు. మండల స్థాయిలో 98 శాతం మంది విద్యార్థులు ఉత్తీర్ణత సాధించారు. గుడిబండ తొగర్రాయి ఎర్రవరం కూచిపూడి కాపుగల్లు చిమిర్యాల బాలాజీ నగర్ పాఠశాలలు 100% ఉత్తీర్ణత సాధించాయి. ప్రతిభ చూపిన విద్యార్థులకు 100% ఉత్తీర్ణత సాధించిన పాఠశాలలకు మండల విద్యాశాఖ పక్షాన అభినందనలు మండల విద్యాధికారి ఎండి సలీం షరీఫ్ బుధవారం ఓ ప్రకటనలో తెలిపారు.

## వ్యవసాయ కూలి బిడ్డ పేదరికాన్ని జయించి పట్టుదలతో చందన టెన్త్ ఫస్ట్ క్లాస్



**మీడియా టుడే న్యూస్ ?చిన్నంబావి, ఏప్రిల్ 29**

చిన్నంబావి: పదో తరగతి ఫలితాల్లో వనపర్తి జిల్లా చిన్నంబావి మండల ఘనత ఒక ఎత్తయితే, నిరుపేద కుటుంబం నుండి వచ్చిన ఓ అమ్మాయి విజయం మరో ఎత్తు. మంగలి శేఖర్, మాధవి దంపతులు వ్యవసాయ పనులు చేసుకుంటూ కొప్పునూర్ లో నివసిస్తున్నారు. తమ కష్టాన్ని కళ్లారా చూసిన వారి కుమార్తె టి. చందన, కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయంలో చదువుకుంటూ అద్భుతమైన ప్రతిభ కనబరిచింది.?నిన్న వెలువడిన ఫలితాల్లో చందన 540/600 మార్కులు సాధించి మండల స్థాయిలో మూడో స్థానంలో నిలిచింది. తన తల్లిదండ్రుల కష్టాన్ని వృధా చేయకూడదనే పట్టుదలతో చదివి ఈ విజయం అందుకున్నానని ఆమె ఆత్మవిశ్వాసంతో తెలిపింది. భవిష్యత్తులో అగ్రికల్చర్ పాలిటెక్నిక్ చేసి, వ్యవసాయ రంగంలో స్థిరపడతానని ఆమె ఆకాంక్షను వ్యక్తం చేసింది. మండలంలో వచ్చిన 99.54% చారిత్రాత్మక విజయంతో పాటు, పేదరికాన్ని జయించి చందన సాధించిన విజయం అందరికీ స్ఫూర్తిదాయకంగా నిలిచింది. మండల అధికారులు, స్థానిక నాయకులు చందన ప్రతిభను ప్రత్యేకంగా అభినందించారు.

# అన్నారంలో బిజెపి మండల కార్యవర్గ సమావేశం

**పార్టీ పటిష్టతకు-నూతన కార్యవర్గం పనిచేయాలి**




**మీడియా టుడే న్యూస్ మానకొండూర్ ఏప్రిల్ 29.**

మానకొండూర్ మండలంలోని అన్నారం గ్రామంలో లక్ష్మీ వెంకటేశ్వర ఫంక్షన్ హాల్ లో బిజెపి మండల కార్యవర్గ సమావేశాన్ని బిజెపి మండల అధ్యక్షులు కంది రాజిరెడ్డి అధ్యక్షతన నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా బిజెపి మాజీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఇనుగొండ నాగేశ్వర్ రెడ్డి గారు హాజరై మాట్లాడుతూ నూతన మండల కార్యవర్గానికి శుభాకాంక్షలు తెలియజేశారు. కార్యకర్తలు సమన్వయంతో పనిచేసి మండలంలో పార్టీ పటిష్టతకు పని చేయాలని పిలుపునిచ్చారు. వచ్చే నెల 12న కేంద్ర హోం శాఖ సహాయ మంత్రివర్యులు మంత్రివర్యులు బండి సంజయ్ కుమార్ గారి ఆధ్వర్యంలో నిర్వహించబోయే హిందూ ఏక్తా యాత్రకు మండల పరిధిలోని గ్రామాల నుండి హిందూ బంధువులందరినీ అధిక సంఖ్యలో హాజరు అయ్యేవిధంగా కృషి చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు రంగు భాస్కరచారి,మాజీ మండల అధ్యక్షులు బొంగోని శ్రీనివాస్ గౌడ్, లక్ష్మీపూర్ ఉపసర్పంచ్ రాపాక ప్రవీణ్,ఓబీసీ మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు అప్పని తిరుపతి, ఓబీసీ మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి లక్ష్మణచారి, జిల్లా గౌడ సెల్ కన్వీనర్ పూదరి రమణ, మండల నాయకులు సోన్నకుల శ్రీనివాస్, వంగల ఆంజనేయులు,కత్తి ప్రభాకర్, తాడూరి కిరణ్ రెడ్డి,మండల ప్రధాన కార్యదర్శిలు శీలం కుమార్, భాషబోయిన ప్రదీప్ యాదవ్, ఉపాధ్యక్షులు మీసా రమణయ్య, ఎదులాపూరం అశ్విన్ తేజ, పోచంపల్లి శ్రీనివాస్, కార్యదర్శులు మార్క సుమతి, కొల శ్రీనివాస్, బొంపెల్లి రమేష్,కిసాన్ మోర్చా మండల అధ్యక్షులు అడప రవి, బీజేవైఎం మండల అధ్యక్షులు కొండ్ర వరప్రసాద్,మహిళ మోర్చా అధ్యక్షురాలు విజయ, కార్యవర్గ సభ్యులు, రాజగోపాల్ రెడ్డి, నాయకులు: రాధారపు అనిల్, ఎ దేవేందర్, జంగిలి రాకేష్,దాడి ప్రవీణ్, పూసాల శంకర్,మాదాసు కుమార్,సాయవేణి సంపత్, మీస రాజేష్,శంకర్,పాల్గొన్నారు

# పారిశుద్ధ్యంలో కోదాడ పట్టణాన్ని అగ్రస్థానంలో నిలపాలి

**పట్టణ ప్రజలు పారిశుధ్యం సహకరించాలి - ఇండ్ల లోని చెత్తాచెదారాన్ని వీధుల్లో పడేయకుండా సిబ్బందికి అప్పగించాలి**

**తడి చెత్త పొడి చెత్త వేరు చేసి సిబ్బందికి ఇవ్వాలి - కోదాడ పట్టణ పారిశుద్ధ్యానికి తొలి ప్రాధాన్యత**

**31 వ వార్డు ప్రజా పాలన సమావేశం లో మునిసిపల్ చైర్ పర్సన్ కుసుమ, వైస్ చైర్మన్ దేవరపల్లి మల్లేశ్వరి**

**కోదాడ, ఏప్రిల్ 29 (మీడియా టుడే)-:**

కోదాడ పట్టణం పారిశుధ్యనికి ప్రజలు సహకరించి పారిశుధ్యం లో కోదాడ ను జిల్లా లో అగ్రస్థానంలో నిలపాలని కోదాడ మున్సిపల్ చైర్ పర్సన్ ఎర్నేని కృష్ణ వెంకటరత్నం బాబు అన్నారు. గురువారం కోదాడ పట్టణంలోని 31 అవార్డులో బొమ్మరిల్లు అపార్ట్మెంట్ వద్ద ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణ లో భాగంగా నిర్వహించిన వార్డు సభ లో వారు మున్సిపల్ కమీషనర్ రమాదేవి తో కలిసి మాట్లాడారు.ఇండ్ల లోని చెత్తాచెదారాన్ని వీధుల్లో పడేయకుండా సిబ్బందికి అప్పగించాలన్నారు. చెత్త సేకరణ సిబ్బంది రాక పోయినా,తమ సమస్యలు తన దృష్టి కి తేవాలన్నారు.తడి చెత్త పొడి చెత్త వేరు చేసి సిబ్బందికి ఇవ్వాలన్నారు. పారిశు ధ్యం తోనే ఆరోగ్యం కలుగుతుందన్నారు.ప్రతి వార్డు కు దోమలు వ్యాప్తి చెందకుండా దోమల మంది పిచికారి చేయించా మన్నారు.పారిశుద్ధ్యమే ప్రధాన లక్ష్యం అని ఎమ్మెల్యే పద్మావతి సహకారం తో పారి శుద్ధ్యం కు మరిన్ని నిధులు మంజూరు చేయించి ప్రజల ఆరోగ్యాలకు అండగా ఉంటామన్నారు. ఈ కార్యక్రమంలో శానిటరీ ఇన్స్పెక్టర్ సురేష్,సీనియర్ అసిస్టెంట్ రాజయ్య,




వార్డ్ ఆఫీసర్ గురుస్వామి మున్సిపాలిటీ సిబ్బంది వార్డు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# రైతు వేదికలో ప్రొఫెసర్ జయశంకర్, తెలంగాణ



**మెదక్ జిల్లా, కౌడిపల్లి (మీడియా టుడే) ఏప్రిల్ 29**

వ్యవసాయ విశ్వవిద్యాలయం వ్యవసాయ కళాశాల, రాజేంద్రనగర్ వారి ఆధ్వర్యంలో..రైతు ముంగిట్లో శాస్త్రవేత్తలు- అన్నదాతల అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగింది,ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి, డాక్టర్. టీ.ప్రభాకర్ రెడ్డి అసోసియేట్ ప్రొఫెసర్ ముందుగా అవగాహన అంశాల గురించి చర్చించారు తదుపరి వరిలో ఉన్న రకాలను, సూచించడం జరిగింది, దీనితోపాటుగా వరిలో సమగ్ర ఎరువల యజమాన్యం, చెడు భూముల యజమాన్యం, పచ్చిరొట్ట ఎరువులు వాడకం, సేంద్రీయ పద్ధతులను అవలంబించడం, వలన భూసారం పెరిగి మంచి నాణ్యమైన దిగుబడులను పొందవచ్చని సూచించారు, రైతులను ఉద్దేశించి ఎం, హారిక అసిస్టెంట్ ప్రొఫెసర్ వ్యవసాయ కళాశాల రాజేంద్రనగర్ వారు రైతులకు వారికి ప్రత్యామ్నాయ కూరగాయ పంటలైన టమాటా, మిరప, పుచ్చకాయ, వేసవిలో ఆకు కూరగాయలను తక్కువ సమయంలో అధిక దిగుబడి వస్తుందని సూచించారు సేంద్రీయ పద్ధతిలో కూరగాయలను సాగు తెగుళ్ల పురుగుమందులను పిచికారిలో తీసుకోవలసిన జాగ్రత్తలు గురించి వివరించారుకృష్ణ గౌడ్ సర్పంచ్ కౌడిపల్లి, రైతులను శాస్త్రవేత్తల వ్యవసాయ అధికారి సూచనలు తీసుకొని వ్యవసాయం చేయాలని కోరారు, ఈ కార్యక్రమంలో శ్వేతా ఉపసర్పంచ్, కౌడిపల్లి వ్యవసాయ అధికారి, స్వప్న, మరియు62 మంది రైతులు పాల్గొన్నారు.

# అర్హులైన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇండ్లు

**రాష్ట్ర కార్మిక, ఉపాధి శిక్షణ, కర్మాగార, గనులు భూగర్భ శాఖ మంత్రి గడ్డం వివేకానంద**

**మంచిర్యాల జిల్లా ప్రతినిధి తేళ్ల విజయ్ / మీడియా టుడే,ఏప్రిల్ 29, 2026**

నిరుపేదలకు ప్రభుత్వం అందిస్తున్న ఇందిరమ్మ ఇండ్లు అర్హులైన ప్రతి ఒక్కరికి కేటాయించడం జరుగుతుందని రాష్ట్ర కార్మిక, ఉపాధి శిక్షణ, కర్మాగార, గనులు భూగర్భ శాఖ మంత్రి గడ్డం వివేకానంద అన్నారు. బుధవారం జిల్లాలోని చెన్నూర్ మండలం బావురావుపేట గ్రామంలో ఏర్పాటు చేసిన కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ తో కలిసి హాజరయ్యారు. ఈ సందర్భంగా రాష్ట్ర మంత్రి మాట్లాడుతూ అర్హత కలిగి ఇందిరమ్మ ఇండ్లు రానివారు ఆందోళన చెందవలసిన అవసరం లేదని, అర్హులైన ప్రతి ఒక్కరికి అందించే విధంగా చర్యలు తీసుకుంటామని తెలిపారు. 100 ఇందిరమ్మ ఇండ్లు ప్రారంభానికి సిద్ధంగా ఉన్నాయని, మిగిలిన ఇండ్లు పురోగతిలో ఉన్నాయని తెలిపారు. రహదారుల విస్తరణలో భాగంగా బావురావుపేట గ్రామం నుండి కత్తెరసాల వరకు 5 కోట్ల రూపాయలు, బావురావుపేట నుండి కాచనపల్లి వరకు 3 కోట్ల రూపాయలతో పనులు చేపట్టడం జరిగిందని, త్వరగా పూర్తిచేసే విధంగా అధికారులు చర్యలు తీసుకోవాలని తెలిపారు. చెన్నూరు నియోజకవర్గ పరిధిలో రహదారులు, మురుగు కాలువల అభివృద్ధి పనులు చేపట్టడంతో పాటు ప్రజలకు నీటి సమస్య లేకుండా చర్యలు తీసుకుంటున్నామని, పారిశుద్ధ్య నిర్వహణ పకడ్బందీగా చేపడుతున్నామని తెలిపారు. భూ నిర్వాసితులకు 26 కోట్ల రూపాయల నష్టపరిహారం మంజూరు చేయడం జరిగిందని తెలిపారు. బోర్ వెల్ ల ఏర్పాటు ద్వారా నీటి సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకోవడం జరుగుతుందని, చెన్నూర్ నియోజకవర్గ పరిధిలో 300 బోర్ వెల్స్ ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. ప్రజల సమస్యల పరిష్కారానికి ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటామని తెలిపారు. చెన్నూరు పరిధిలో హైమాస్ లైట్లు ఏర్పాటు చేయడం జరుగుతుందని, ఇందిరమ్మ ఇండ్ల పథకం మొదటి విడతలో దాదాపు 5 వేల 500 కోట్ల రూపాయలు విడుదల



చేయడం జరిగిందని, ఈ విడతలో ఇండ్లు పొందిన లబ్ధిదారులు చేపట్టిన నిర్మాణ పనులకు దశలవారీగా క్షేత్రస్థాయిలో పరిశీలించి బిల్లులు చెల్లించడం జరుగుతుందని తెలిపారు. 2వ విడత కార్యక్రమాన్ని జూన్ మాసంలో ప్రారంభించేందుకు చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. ఆర్.టి.సి. కార్మికుల సమస్యలు పరిష్కరించి, వారి హక్కులను రక్షించేందుకు కమిటీ వేసి తదుపరి చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. నిరుద్యోగ యువతకు విదేశాలలో ఉపాధి అవకాశాలు కల్పించడంలో భాగంగా జర్మన్ భాషను నేర్పించి ఉద్యోగ కల్పన దిశగా కృషి చేస్తున్నామని తెలిపారు. అడ్వాన్స్ టెక్నాలజీ సెంటర్, స్కిల్ డెవలప్మెంట్ సెంటర్ ద్వారా నిరుద్యోగ యువతకు శిక్షణ ఇచ్చి ఉపాధి అవకాశాలు పెంపొందించడం జరుగుతుందని తెలిపారు. అనంతరం గ్రామంలో ఇందిరమ్మ ఇంటి నూతన గృహప్రవేశ కార్యక్రమానికి హాజరయ్యారు .అంతకుముందు చెన్నూర్ మండల కేంద్రంలో గల శాసనసభ్యుల క్యాంపు కార్యాలయంలో జిల్లా కలెక్టర్, తహసిల్దార్లు రాఘవేంద్రరావు, వనజ రెడ్డి లతో కలిసి లబ్ధిదారులకు కల్యాణ లక్ష్మి/ షాదీ ముబారక్ చెక్కులను పంపిణీ చేశారు.జిల్లా కలెక్టర్ అధికారులతో కలిసి చెన్నూరు మండల కేంద్రంలోని 100 పడకల ప్రభుత్వ ఆసుపత్రి, వెనుకబడిన తరగతుల సంక్షేమ వసతి గృహం, ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నిర్మాణ పనులను పరిశీలించారు. అధికారులు నిరంతరం పర్యవేక్షిస్తూ పనులు వేగవంతం చేసేలా చర్యలు తీసుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ముదిరెడ్డి ఆదిరెడ్డి ఆశయాలను సాధిద్దాం

### ఆదిరెడ్డి నీ చంపిన ఆయన ఆశయాన్ని చంపలేదు

### మల్లు లక్ష్మి. సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యురాలు ఐద్వా రాష్ట్ర కార్యదర్శి .



**కోదాడ, ఏప్రిల్ 29 (మీడియా టుడే)–:**
మునగాల పరగణ ప్రజల ముద్దుబిడ్డ ఆ ప్రాంత ప్రజల మన్నలను పొందిన ప్రజా నాయకుడు ముదిరెడ్డి ఆదిరెడ్డి ఆశయ సాధన కోసం యువత ముందుకు రావాలని సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యురాలు, ఐద్వా రాష్ట్ర కార్యదర్శి మల్లు లక్ష్మి యువతకు పిలుపునిచ్చారు. స్థానిక కోదాడ పట్టణం సుందరయ్య భవన్లో ముదిరెడ్డి ఆదిరెడ్డి 29వ వర్ధంతి సభ సిపిఎం పట్టణ కార్యదర్శి ఎం ముత్యాలు అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా మల్లు లక్ష్మి మాట్లాడుతూ మునగాలపరంగన నరసింహుల గూడెం జగన్నాధపురం కరివిరాల తదితర గ్రామాలలో పేద ప్రజలు రైతులు అనేక కష్టాలకు నష్టాలకు బానిసలై బ్రతుకుతున్న ఆ రోజుల్లో గ్రామ గ్రామాన గ్రామసభలు పెట్టి రైతులను ప్రజలను చైతన్యం చేసి ఉండడానికి ఇల్లు లేని ప్రజలకు ప్రభుత్వ బంజరాయి భూములను పేదలకు పంచిన చరిత్ర ఆదిరెడ్డి కే దక్కిందని వారన్నారు. ఆదిరెడ్డి ఎదిగితే ఈ ప్రాంతంలో ఎర్రజెండా ఎదుగుతుందని కొంతమంది అరాచక కాంగ్రెస్ శక్తులు ఆయన్ని దారి కాచి అతి దారుణంగా కత్తుల గొడ్డలితో నరికి చంపారని వారన్నారు. వారిని చంపిన వారి ఆశయాన్ని చంపలేరని వారి ప్రతి రక్తపు బొట్టు 100 మంది కార్యకర్తలతో సమానమని నేటికీ ఆ ప్రాంతంలో ఎర్రజెండా రెపరెపలాడుతుందని వారన్నారు. సిపిఎం జిల్లా కార్యదర్శి మల్లు నాగార్జున రెడ్డి మాట్లాడుతూ కోదాడ నియోజకవర్గ రైతు సంఘం నాయకుడిగా పార్టీ డివిజన్ కమిటీ సభ్యుడిగా పనిచేస్తూ రైతులను పేదలను ఏకం చేయడంలో ఆదిరెడ్డి అందే వేసిన చెయ్యని వారన్నారు. అనునిత్యం కార్యకర్తలకు అందుబాటులో ఉంటూ ప్రజా సమస్యలే నా ధ్యేయంగా అంటూ పనిచేస్తూ ఎర్రజెండాను ఈ ప్రాంతంలో ముందుకు తీసుకెళ్లి పనిచేసిన గొప్ప వ్యక్తి ఆది రెడ్డి అని వారు కొనియాడారు. వారి ఆశయ సాధన కోసం ప్రతి ఒక్కరు ముందుకు రావాలని వారన్నారు ఈ యొక్క వర్ధంతి సభలో సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ములకలపల్లి రాములు పార్టీ జిల్లా కమిటీ సభ్యులు పల్లె వెంకటరెడ్డి జిల్లా నాయకులు మేదరమెట్ల వెంకటేశ్వరరావు వట్టెపు సైదులు సిపిఎం కోదాడ పట్టణ కార్యదర్శి ముత్యాలు, వి నారాయణ,అనంతగిరి మండల కార్యదర్శి రాపోలు సూర్యనారాయణ, హుజూర్నగర్ రూరల్ మండల కార్యదర్శి పోస్సనబోయిన హుస్సేన్, పట్టణ నాయకులు షేక్ జానీ, ఎన్ పాపాచారి, జంగపల్లి, శ్రీను, వెంకటేశ్వర్లు వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

# అర్హులైన వారందరికీ ఇందిరమ్మ ఇళ్లు ఇవ్వాలన్నదే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం

### మానకొండూర్ ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి

**మీడియా టుడే న్యూస్ మానకొండూరు ఏప్రిల్ 29**
ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలను మరింత వేగిరంగా పూర్తి చేసేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుందని మానకొండూర్ ఎమ్మెల్యే, టీపీసీసీ ఎస్సీ సెల్ చైర్మన్ డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ అన్నారు . మానకొండూర్ మండలం కొండపలకల గ్రామంలో బొంగోని కవిత-కృష్ణ, బొల్లం ఉమ-శ్రీనివాస్ దంపతులు నూతనంగా నిర్మించుకున్న ఇందిరమ్మ ఇళ్ల గృహప్రవేశాలకు బుధవారం ఆయన హాజరయ్యారు. ఈ సందర్భంగా డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ మాట్లాడుతూ ఇందిరమ్మ ఇళ్ల మంజూరు పొందిన లబ్ధిదారులు సకాలంలో నిర్మాణాలు పూర్తి చేసుకోవాల్సి ఉంటుందన్నారు. ఇళ్ల నిర్మాణాలు మరింత వేగిరంగా పూర్తి చేసేలా ప్రభుత్వం చర్యలు చేపట్టిందన్నారు. అర్హులైన వారందరికీ ఇందిరమ్మ ఇళ్లు ఇవ్వాలన్నదే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని ఆయన పేర్కొన్నారు. గూడు లేని నిరుపేద కుటుంబాలకు ఇందిరమ్మ ఇంటి పథకం సొంతింటి కలను సాకారం చేస్తున్నదని, అందుకే ఈ పథకానికి విశేష ఆదరణ లభిస్తున్నదని చెప్పారు. రాష్ట్ర ప్రభుత్వం కూడా ఈ పథకం అమలుపై ప్రత్యేక శ్రద్ధ చూపిస్తున్నదని ఆయన చెప్పారు. అంతేకాకుండా ఇళ్ల నిర్మాణాలకు సంబంధించిన సమస్యలు సత్వరం పరిష్కరించడం, దశల వారీ బిల్లుల చెల్లింపుల్లో జాప్యాన్ని నివారించడం వంటి తదితర సమస్యలతోపాటు రెవెన్యూశాఖకు సంబంధించిన పలు అంశాలపై గురువారం హైదరాబాద్ లో ఉమ్మడి కరీంనగర్ జిల్లాస్థాయి సమావేశం జరుగుతుందని, ఈ సమావేశంలో ఉమ్మడి జిల్లా ఇంచార్జీ మంత్రి, ప్రభుత్వ



ప్రత్యేక కార్యదర్శులు, ఎంపీలు, ఎమ్మెల్సీలు,ఎమ్మెల్యేలు, ఆయా జిల్లాల కలెక్టర్లు తదితరులు పాల్గొంటారని డాక్టర్ కవ్వంపల్లి వివరించారు. ఈ సమావేశంలో తీసుకునే నిర్ణయాలు లబ్ధిదారులకు మేలు చేకూర్చేవిధంగా ఉంటాయనే ఆశాభావాన్ని ఆయన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మానకొండూర్ మండల కాంగ్రెస్ అధ్యక్షుడు నందగిరి రవీంద్రచారి, కొండపలకల సర్పంచ్ మాడ లక్ష్మి-తిరుపతిరెడ్డి, పార్టీ గ్రామశాఖ అధ్యక్షుడు రాములు గౌడ్, పార్టీ నాయకులు తోట శ్రీనివాస్, గడ్డం మార్కండేయ,నాగరాజు, బండి సంపత్, బండి వీరయ్య, పింగళి రవీందర్ రెడ్డి, కోంద్ర సురేష్, ఇర్ఫాన్ తదితరులు పాల్గొన్నారు.

# మ్యాపింగ్ ప్రక్రియ పకడ్బందీగా చేపట్టాలి


### స్పెషల్ గ్రేడ్ డిప్యూటీ కలెక్టర్, పరిశీలకులు ఆర్.దశరథ్



**మంచిర్యాల జిల్లా ప్రతినిధి తేళ్ల విజయ్ / మీడియా టుడే,ఏప్రిల్ 29, 2026:**
ప్రత్యేక సమగ్ర ఓటర్ల జబితా సవరణలో మ్యాపింగ్ ప్రక్రియ పకడ్బందీగా చేపట్టాలని స్పెషల్ గ్రేడ్ డిప్యూటీ కలెక్టర్, మంచిర్యాల ప్రత్యేక సమగ్ర సవరణ కార్యక్రమం పరిశీలకులు ఆర్.దశరథ్ అన్నారు. బుధవారం జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయంలోని కలెక్టర్ సమావేశ మందిరంలో జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) వి. రాములు, మంచిర్యాల రాజస్వ మండల అధికారి శ్రీనివాస్ రావు, ప్రత్యేక ఉప పాలనాధికారి చంద్రకళ లతో కలిసి అన్ని మండలాల తహసిల్దార్లు, ఎన్నికల విభాగం అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా స్పెషల్ గ్రేడ్ డిప్యూటీ కలెక్టర్, పరిశీలకులు మాట్లాడుతూ ప్రత్యేక సమగ్ర సవరణ కార్యక్రమంలో మ్యాపింగ్ శాతాన్ని పెంపొందించడం అత్యవసరమని తెలిపారు. అన్ని అసెంబ్లీ నియోజకవర్గాలకు సంబంధించిన 2002 ఓటర్ల జాబితాలు ఓటర్ సర్వీస్ పోర్టల్ లో అందుబాటులో ఉన్నాయని తెలిపారు. జిల్లా, మండల స్థాయి అధికారులు తమ పరిధిలో పని చేస్తున్న ఉద్యోగులు (రెగ్యులర్, ఒప్పంద, పొరుగు సేవలు, దినసరి, ఇతరులు), వారి కుటుంబ సభ్యులు తాము నమోదు చేయబడిన పోలింగ్ కేంద్రాలకు సంబంధించిన బూత్ స్థాయి అధికారులను సంప్రదించి 2002 ఓటర్ల జాబితాలో ఎన్నికల మ్యాపింగ్ ప్రక్రియను పూర్తి చేసేందుకు తగిన చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఫారం 6, 7, 8 ద్వారా అందిన దరఖాస్తులను నిబంధనల ప్రకారం పరిశీలించి త్వరగా పరిష్కరించాలని, మరణించిన, ఇతర ప్రాంతాలకు మారిన ఓటర్ల వివరాలను గుర్తించి ఎన్నికల సంఘం నిబంధనలకు లోబడి పరిశీలించి వివరాలను ధ్రువీకరించి తొలగించాలని/ సవరించాలని తెలిపారు. ఒకే నియోజకవర్గంలో చిరునామా మార్చుకున్న ఓటర్లకు నోటీసులు జారీ చేసి సరైన చిరునామాలో ఓటు నమోదు చేయాలని, ఇతర నియోజకవర్గాలు మారిన ఓటర్లను ప్రస్తుత జాబితా నుండి తొలగించాలని తెలిపారు. జిల్లాలో డబుల్ ఓటర్లను గుర్తించి తొలగించాలని, ఓటరు జాబితా సమగ్ర సవరణ కార్యక్రమం పై ప్రజలలో అవగాహన కల్పించేందుకు దినపత్రికలు, స్థానిక ఛానల్లలో స్క్రోలింగ్ నిర్వహించాలని తెలిపారు. జిల్లాలో ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ కార్యక్రమాన్ని అధికారులు సమన్వయంతో కృషి చేసి విజయవంతం చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు, ఎన్నికల విభాగం అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## గద్వాల మున్సిపాలిటీలో నూతన కో-ఆప్షన్ సభ్యులుగా ఎన్నికైన వారిని సన్మానించిన ఎమ్మెల్యే

**జోగులాంబ గద్వాల జిల్లా మీడియా టుడే ప్రతినిధి (ఏప్రిల్ 29)**
గద్వాల మున్సిపాలిటీలో 2026 సంవత్సరానికి గాను కో-ఆప్షన్ సభ్యులుగా నలుగురు సభ్యులు ఎన్నికైనట్లు ఎ.సరళమ్మ ఎం.డి. షరీఫ్ మహంకాళి కరుణాకర్ జి.అనిత (అలియాస్ జి.సునిత) ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు మున్సిపల్ కమిషనర్ జానకి రాములు తెలిపారు నూతనంగా ఎన్నికైన నాలుగురు కో ఆప్షన్ సభ్యులను ఈరోజు ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం



నందు ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి శాలువా కప్పి పుష్పగుచ్ఛం ఇచ్చి ఘనంగా సత్కరించారు ఈ సందర్భంగా నూతనంగా వెనకైనా వారు మాట్లాడుతూమున్సిపల్ కోఆప్షన్ నెంబర్ గా మాకు అవకాశం కల్పించినందుకు ఎమ్మెల్యేకి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారుఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ తుమ్మల జయలక్ష్మి నరసింహులు యాదవ్ వైస్ చైర్మన్ శంకర్ కౌన్సిలర్స్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## పదవ తరగతి ఫలితాల్లో సత్తా చాటిన శ్రీ చైతన్య




**జగిత్యాల మీడియా టుడే- ఏప్రిల్ 29**
పదవ తరగతి ఫలితాలలో శ్రీ చైతన్య విద్యార్థుల ప్రభంజనం మొత్తం మన తెలంగాణ రాష్ట్రంలోని అన్ని పాఠశాలలో కన్నా అత్యధిక మార్కులు 597 సాధించి తెలంగాణ రాష్ట్రంలో మొదటి స్థానంలో నిలిచారు,మన జగిత్యాలలో గల కృష్ణానగర్ లోని శ్రీ చైతన్య పాఠశాల విద్యార్థులు అత్యధిక మార్కులు 591 లు ఇద్దరు విద్యార్థులు సాధించి జగిత్యాల జిల్లాలోని ప్రథమ స్థానంలో నిలిచారు ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపల్ టి.సచిన్ హర్షం వ్యక్తం చేశారు, విద్యార్థులను సన్మానించారు అదేవిధంగా అత్యధిక మార్కులు సాధించినందుకు విద్యార్థుల తల్లిదండ్రులు పాఠశాల బృందానికి తమ కృతజ్ఞతలు తెలియజేశారు ఈ కార్యక్రమంలో ఏజీ ఎం రాజు, వైస్ ప్రిన్సిపల్ సారిక అకాడమిక్ కోఆర్డినేటర్ ప్రవీణ్, డీన్ శ్రీనివాస్, ఐపీఎల్ ఇంచార్జ్ కిరణ్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు

## దమ్మాయిగూడ డివిజన్లో పర్యటించిన మున్సిపల్ కమిషనర్




**మీడియా టుడే/దమ్మైగూడ ఏప్రిల్ 29**
కీసర సర్కిల్ పరిధిలోని దమ్మైగూడ డివిజన్ లో మల్కాజ్గిరి మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ వినయ్ కృష్ణారెడ్డి బుధవారం పర్యటించారు. దమ్మాయిగూడ డివిజన్ లోని దమ్మాయిగూడ తో పాటు ఎం ఎల్ ఆర్ కాలనీ, నరసయ్య కాలనీ, చంద్రపురి కాలనీ డివిజన్ -2 లోని కార్మిక నగర్ లో శానిటేషన్ పనుల నిర్వహణ, చిల్డ్రన్ పార్కు, ఆస్తి పన్నుల వసూలు, నిర్మాణాలలో ఉన్న భవనాలను కమిషనర్ పరిశీలించారు. ఆయా కాలనీలలో నెలకొన్న సమస్యలపై ఈ ప్రాంత వాసులతో ఆయన స్వయంగా అడిగి తెలుసుకున్నారు. చంద్రపురి కాలనీ లోని కార్మికనగర్ లో డ్రైనేజ్ పనులు పరిశీలించి సంబంధిత అధికారులకు తగు ఆదేశాలు జారీ చేశారు. ఆయన వెంట కీసర డిప్యూటీ కమిషనర్ వసంత, మున్సిపల్ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## వెల్లటూర్ గ్రామానికి గర్వకారణం

### ఎంబిబిఎస్ పట్టా సాధించిన డా, శానమోని సంధ్యారాణి

### రాష్ట్ర బీజేపీ నాయకులు కురువ చిన్న మల్లయ్య



**మీడియా టుడే న్యూస్ చిన్నంబావి ఏప్రిల్ 29**
చిన్నంబావి మండల పరిధిలోని వెల్లటూరు గ్రామానికి చెందిన డా. శానమోని సంధ్యారాణి ఎంబిబిఎస్ పట్టా సాధించి గ్రామానికి గర్వకారణంగా నిలిచారు. తల్లిదండ్రులు శానమోని శ్రీనివాసులు, లక్ష్మీదేవి దంపతుల కుమార్తె. సిద్ధిపేటలోని ఎంబిబిఎస్ విశ్వవిద్యాలయం నుంచి ఆమె ఈ ప్రతిష్ఠాత్మక పట్టాను పొందారు.ఈ సందర్భంగా రాష్ట్ర బీజేపీ నాయకులు కురువ చిన్న మల్లయ్య సంధ్యారాణికి కృతజ్ఞతలు తెలియజేశారు. ఆమె కృషిని ప్రశంసించారు. సంధ్యారాణి సాధించిన విజయాన్ని ఆదర్శంగా తీసుకుని గ్రామంలోని విద్యార్థులు మరింత కృషి చేసి ఉన్నత ర్యాంకులు సాధించాలని ఆయన సూచించారు.అలాగే ఆడపిల్లలు విద్యలో ముందుకు రావాలని, పేద ప్రజల ప్రజాసేవలో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. పేద ప్రజలకు సేవ చేయాలనే లక్ష్యంతో ఇంకా ఉన్నత చదువులు పూర్తి చేసి మరిన్ని విజయాలు సాధించాలని సంధ్యారాణికి శుభాకాంక్షలు తెలిపారు.డా" సంధ్యారాణి విజయంతో వెల్టూరు గ్రామంలో ఆనంద వాతావరణం నెలకొంది. గ్రామ ప్రజలు ఆమెకు అభినందనలు తెలుపుతూ ,భవిష్యత్తులో మంచి వైద్యురాలిగా సేవలందించాలని ఆశిస్తున్నారు.

## అభివృద్ధికి రైతులే తోడుగా

### స్వచ్ఛందంగా భూమి ఇచ్చేందుకు ముందడుగు

### న్యాయమైన పరిహారమే లక్ష్యం: కలెక్టర్ మిక్కిలినేని మను చౌదరి



**మీడియా టుడే,మేడ్చల్ జిల్లా ప్రతినిధి (ఏప్రిల్ 29):**
రాజీవ్ రహదారి అభివృద్ధి పనుల కోసం మేడ్చల్ జిల్లాలో భూమి సమీకరణ ప్రక్రియ వేగవంతమవుతోంది. ఈ క్రమంలో తూము కుంట గ్రామానికి చెందిన రైతులు, స్థల యజమానులు స్వచ్ఛందంగా భూమి ఇవ్వడానికి ముందుకు రావడం విశేషం.డిఎల్ఎన్సీ సమావేశంలో భాగంగా, భూమి ఇవ్వడానికి ముందుకు వచ్చిన రైతులు, స్థల యజమానులతో జిల్లా కలెక్టర్ మిక్కిలినేని మను చౌదరి మరియు షామీర్పేట్ స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ మాలతి ధర నిర్ణయంపై చర్చించారు. రైతులకు న్యాయమైన పరిహారం అందేలా చర్యలు తీసుకుంటామని కలెక్టర్ హామీ ఇచ్చారు.అనంతరం బుధవారం షామీర్పేట్లోని ఎలివేటెడ్ కారిడార్ మార్గంలో వచ్చే భూములను కలెక్టర్ స్వయంగా పరిశీలించారు. ఈ సందర్భంగా ఎమ్మార్వో సుచరిత నుంచి భూసంబంధిత వివరాలను అడిగి తెలుసుకున్నారు.ప్రాజెక్ట్ పనులు వేగంగా పూర్తి చేసేందుకు అధికారులు, రైతులు పరస్పర సహకారంతో ముందుకు సాగాలని కలెక్టర్ సూచించారు. రైతుల ప్రయోజనాలు కాపాడుతూ అభివృద్ధి కార్యక్రమాలు అమలు చేస్తామని ఆయన తెలిపారు.

Printed, Published, Editor and owned by K.Koteshwar Rao, Ph.9052477378,#6-1-106, 1st Floor, shop No. 13&14&, near Post office Khairatabad, Hyderabad-04, T.S. RNI No. APTEL/2013/54465, Volme: 12, Issu:103

# మేడ్చల్ జిల్లా ప్రెస్ క్లబ్ ప్రారంభం

**మీడియాకు మరో వేదిక**

**స్థలం కేటాయించాలి: ఎంపీ ఈటల రాజేందర్ డిమాండ్**

**భాధితులకు అండగా... అధికారుల స్పందన వరకు వేదికగా వినియోగం కావాలి**



**మీడియా టుడే,మేడ్చల్ జిల్లా ప్రతినిధి (ఏప్రిల్ 29)**
:మేడ్చల్ జిల్లా కలెక్టరేట్‌కు ఎదురుగా అద్దె భవనంలో ఏర్పాటు చేసిన జిల్లా ప్రెస్ క్లబ్‌ను మల్కాజిగిరి ఎంపీ ఈటల రాజేందర్ రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, వందల ఎకరాల ప్రభుత్వ భూమి కబ్జాలకు గురవుతున్నా పట్టించుకోని ప్రభుత్వం, ప్రెస్ క్లబ్‌కు కనీసం వంద గజాల స్థలం కేటాయించడంలో మాత్రం ఆలస్యం చేస్తోందని మండిపడ్డారు. కనీసం లీజుకైనా స్థలం కేటాయించాలని ఆయన డిమాండ్ చేశారు.పత్రికా విలేఖరులు సమాజ సమస్యలను వెలికి తీస్తూ అభివృద్ధికి తోడ్పడుతున్నారని, ప్రభుత్వ పథకాలను ప్రజల వద్దకు తీసుకెళ్లడంలో వారధిగా నిలుస్తున్నారని ఎంపీ పేర్కొన్నారు. మీడియాకు అవసరమైన మౌలిక వసతులు కల్పించడం ప్రభుత్వ బాధ్యత అని స్పష్టం చేశారు. అలాగే, ఈ ప్రెస్ క్లబ్ బాధితులకు అండగా నిలిచి, సమస్యలు పరిష్కారం అయ్యే వరకు అధికారుల స్పందనకు వేదికగా ఉపయోగపడాలని, ప్రజలు దీనిని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.కలెక్టరేట్ ఎదురుగా ఏర్పాటు సంతోషకరం... ఏనుగు సుదర్శన్ రెడ్డి: బీజేపీ నాయకుడు, మేడ్చల్ అసెంబ్లీ నియోజకవర్గ అభ్యర్థి ఏనుగు సుదర్శన్ రెడ్డి మాట్లాడుతూ, కలెక్టరేట్ ఎదురుగా ప్రెస్ క్లబ్ ఏర్పాటు చేయడం సంతోషకరమన్నారు. ఇది అందరికీ సులభంగా అందుబాటులో ఉంటుందని, ప్రభుత్వం స్థలం కేటాయిస్తే నిర్మాణానికి సహాయం చేస్తామని హామీ ఇచ్చారు.

**స్థలం కోసం కృషి చేస్తాం... బీమిడి జైపాల్ రెడ్డి:**
కాంగ్రెస్ నాయకుడు, ఆర్టీఏ కమిటీ సభ్యుడు బీమిడి జైపాల్ రెడ్డి మాట్లాడుతూ, ప్రెస్ క్లబ్‌కు కలెక్టరేట్ పక్కన ఉన్న సర్వే నంబర్‌లో స్థలం కేటాయించే దిశగా ప్రయత్నాలు చేస్తున్నామని తెలిపారు. స్థలం లభించిన వెంటనే భవనం నిర్మాణానికి సహకరిస్తామని చెప్పారు.ప్రజలకు అందుబాటులో ఏర్పాటు అభినందనీయం... నర్సింహులు యాదవ్:జిల్లా మార్కెటింగ్ కమిటీ చైర్మన్ బి. నర్సింహులు యాదవ్ మాట్లాడుతూ, ప్రజలకు అందుబాటులో ప్రెస్ క్లబ్ ఏర్పాటు చేయడం అభినందనీయం అన్నారు. విలేఖరులకు అవసరమైన సహకారం ఎప్పుడూ అందిస్తామని పేర్కొన్నారు.ఇతర సంఘాలకు ఆదర్శం... వినోద్ కుమార్:గెజిటెడ్ ఆఫీసర్స్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు జి. వినోద్ కుమార్ మాట్లాడుతూ, కలెక్టరేట్ వద్ద ప్రెస్ క్లబ్ ఏర్పాటు ఇతర సంఘాలకు ఆదర్శంగా నిలుస్తుందని అన్నారు. ఈ సందర్భంగా కమిటీ సభ్యులను శాలువాలతో సత్కరించారు.మీడియా స్వేచ్ఛకు నిదర్శనం... రవి ప్రకాశ్:టీఎన్జీవో జిల్లా అధ్యక్షుడు బి. రవి ప్రకాశ్ మాట్లాడుతూ, కలెక్టరేట్ బయట ప్రెస్ క్లబ్ ఏర్పాటు చేయడం మీడియా స్వేచ్ఛను చాటిందన్నారు. రాబోయే కార్యక్రమాలకు మీడియా సహకారం అందించాలని కోరారు.ఈ కార్యక్రమంలో టీయూడబ్ల్యూజే రాష్ట్ర కోశాధికారి మోతె వెంకట్ రెడ్డి, యూనియన్ జిల్లా అధ్యక్షుడు గడ్డమీది బాలరాజు, టీ.యు.డబ్ల్యు.హెచ్. 143 జిల్లా అధ్యక్షుడు కోలా వెంకటేశ్వర్లు, బీజేపీ జిల్లా అధ్యక్షుడు బుద్ధి శ్రీనివాస్, మాజీ అధ్యక్షుడు విక్రం రెడ్డి, జిల్లా డీపీఆర్ఓ స్వర్ణలత, ఐఅండ్‌పీఆర్ డిప్యూటీ ఇంజినీర్ నాగాంజలి, జిల్లా ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు కె. రవిచంద్ర, ప్రధాన కార్యదర్శి పాక రవీందర్, మీడియా అక్రెడిటేషన్ కమిటీ సభ్యుడు యు. రామారావు, కమిటీ సభ్యులు రవికిరణ్ రెడ్డి, దేశం కృష్ణ,పన్నాల బాల్ రెడ్డి, పండుగ రామకృష్ణ, రచ్చ శ్రీనివాస్, మాజీ అధ్యక్షుడు తోకల మల్కయ్య, ఎలక్ట్రానిక్ మీడియా ప్రతినిధి కె. ప్రసాద్, శామీర్‌పేట్ ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు రవి, సభ్యులు వెంకట్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# పదవ తరగతి పరీక్ష ఫలితాల్లో వసంత్ వ్యాలీ ప్రభంజనం



**మీడియా టుడే న్యూస్ కరీంనగర్ ఏప్రిల్ 29**
కరీంనగర్ హనుమాన్ నగర్ లోని వసంత్ వ్యాలీ పాఠశాలలో పదవ తరగతి విద్యార్థులు ప్రభంజనం సృష్టించారు, బి, రామ్ చరణ్ 578 మార్కు సాధించగా,వి, వర్షిత 574 మార్కులు సాధించారు, ఏం సౌమ్య 570 మార్కులు సాధించారు, టి రమ్యశ్రీ 570 మార్కులు రాగా, కే ,రిత్విక 570 మార్కులు సాధించి ప్రభంజనం సూచించారు,5 గురు విద్యార్థులకు 570 మార్కులు పైబడి రాగా, 550 మార్కులు ల పైబడి 15 మంది విద్యార్థులు సాధించారు, 70 మంది విద్యార్థులకు 500 మార్కులు సాధించి జిల్లాలో అత్యుత్తమ ఫలితాలు సాధించారు,వంద శాతం విద్యార్థులు ఫలితాలు సాధించడంతో వసంత్ వ్యాలీ పాఠశాల చైర్మన్ ఏ, బుచ్చిరెడ్డి హర్షం వ్యక్తం చేశారు,అదేవిధంగా అత్యధిక మార్కులు సాధించినందుకు విద్యార్థుల తల్లిదండ్రులు పాఠశాల బృందానికి పాఠశాల చైర్మన్ ఏ బుచ్చిరెడ్డి కృతజ్ఞతలు తెలియజేశారు

# సైబర్ క్రైమ్ పై అవగాహన కలిగి ఉండాలి

**అనధికారిక వ్యక్తులకు ఫోన్ ద్వారా ఓటీపీలు ఇతర సమాచారం ఇవ్వవద్దు**

**విద్యార్థులు చదవడం, ఆటల్లోనూ ఉండాలి - అంగన్వాడి సేవలను సద్వినియోగం చేసుకోవాలి**

**జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ - హాజరైన ఎస్పీ మహేష్ బి గితే**




**రాజన్న సిరిసిల్ల జిల్లా స్టాఫ్ రిపోర్టర్ : మీడియా టుడే , ఏప్రిల్ 29**
సైబర్ క్రైమ్ పై ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలని జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ సూచించారు.ప్రజాపాలన – ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా బాలల భద్రత, డ్రగ్స్ రహిత తెలంగాణ వారోత్సవాల సందర్భంగా సైబర్ క్రైమ్ పై ఇల్లంతకుంట మండలం పెద్దలింగాపూర్ గ్రామంలో బుధవారం అవగాహన కార్యక్రమాన్ని మహిళా, శిశు, దివ్యాంగులు వయో వృద్ధుల సంక్షేమ శాఖ, పోలీస్ తదితర శాఖల ఆధ్వర్యంలో నిర్వహించగా, ముఖ్య అతిథులుగా జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్, ఎస్పీ మహేష్ బి గితే హాజరయ్యారు. ముందుగా జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారుఈ సందర్భంగా షి టీమ్ నంబర్ 87126 56425, మిషన్ వాత్సల్య, చైల్డ్ హెల్ప్ లైన్ 1098, టెలీ మానస్ 14416 హెల్ప్ లైన్ పై వివరించారు. జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ మాట్లాడుతూ.. సీఎం రేవంత్ రెడ్డి మార్చి 6వ తేదీన ప్రజా పాలన -ప్రగతి ప్రణాళిక కార్యక్రమాన్ని ప్రారంభించారని గుర్తు చేశారు ఇందులో భాగంగా జూన్ 12వ తేదీ వరకు 10 శాఖల ఆధ్వర్యంలో జిల్లావ్యాప్తంగా కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని తెలిపారు. గ్రామ పంచాయతీలు మున్సిపాలిటీల్లో ప్రత్యేక పారిశుధ్య కార్యక్ర మాలు చెత్తాచెదారం తొలగింపు పనులు చేయించామని వివరించారు. వైద్య ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో వారోత్సవాల సందర్భంగా రెసిడెన్షియల్ విద్యాల యాల్లో విద్యార్థులకు వైద్య పరీక్షలు ఆరోగ్య అవగాహన సదస్సులు చేపట్టామని వెల్లడించారు. ఆరు రకాల ప్రత్యేక వైద్య నిపుణులతో రోగ నిర్ధారణ పరీక్షలు, సేవలు అందించామని తెలిపారు డ్రైవర్లకు వైద్య పరీక్షలు, కంటి పరీక్షలు చేయించామని పేర్కొన్నారు.

**ఫోన్ నెంబర్ సేవ్ చేసుకోవాలి**
గుర్తు తెలియని వ్యక్తులు బ్యాంక్, ఇతర సంస్థల నుంచి ఫోన్ చేస్తున్నామని, ఓటీపీ, ఇతర వివరాలు అడిగితే చెప్పవద్దని సూచించారు. గుర్తు తెలియని వ్యక్తులు ఏపీకే ఫైల్స్ ఫోన్ కు పంపి హ్యాకింగ్ చేస్తారని తెలిపారు. మొబైల్ ఫోన్ వినియోగించేటప్పుడు చాలా జాగ్రత్తగా ఉండాలని సూచించారుసైబర్ క్రైమ్ హెల్ప్ లైన్ 1930, బాలల హెల్ప్ లైన్ 1098, 112, ఇతర సహాయం అందించే అన్ని హెల్ప్ లైన్ నంబర్లు ప్రతి ఒక్కరూ తమ ఫోన్ లో సేవ్ చేసుకోవాలని సూచించారు. బాలికలు, కిశోర బాలికలు, యువతులు ఎలాంటి వేధింపులకు గురైనా వెంటనే సంబంధిత హెల్ప్ లైన్ లో సంప్రదించాలని తెలిపారు. విద్యార్థులు ఆటలు ఆడాలని కచ్చితంగా చదవాలని తాము అనుకున్న లక్ష్యం చేరుకోవాలని పేర్కొన్నారు. సోషల్ మీడియాకు దూరంగా ఉండాలని సూచించారు ప్రతి విద్యార్థి ఉన్నత విద్యాభ్యాసం చేయాలని, ఏదైనా కొలువు సాధించాలని ఆకాంక్షించారు. డ్రాప్ ఔట్ కావద్దని స్పష్టం చేశారు. మూడేండ్ల వయసు, అలాగే ఆరేండ్లలోపు పిల్లలు తమ సమీపంలోని అంగన్వాడీ కేంద్రంలో నమోదు కావాలని సూచించారు. కోడిగుడ్లు, బాలామృతం, ఇక్రిశాట్ వారి సూచనల మేరకు రూపొందించిన స్నాక్స్, పాలు పోషకాహారం సద్వినియోగం చేసుకోవాలని పిలుపు నిచ్చారు. చదివే పుస్తకాలు అందుబాటులో ఉన్నాయని వివరించారు. పిల్లలు తినడం, ఆడుకోవడం ఇతర అంశాల్లో రాణిస్తారని తెలిపారుఅంగన్వాడీ కేంద్రాల్లో ప్రతి నెలా పిల్లల ఎత్తు, బరువు కొలుస్తారని, దానికి సంబంధించిన కార్డులో నమోదు చేస్తారని, ఎదుగుదల లోపించిన పిల్లలకు ప్రత్యేక వైద్యం, పోషకాహారం అందిస్తారని తెలిపారు.శారీరక, మానసిక ఇతర ఎదుగుదల లోపించిన పిల్లలను ఆర్ బీ ఎస్ కే వాహనాల ద్వారా వేములవాడలోని డీఈఐసీ హాస్పిటల్ తీసుకు వెళ్తారని వివరించారు.

**సైబర్ క్రైమ్ కు గురైతే పోలీసులను సంప్రదించాలి**
జిల్లాలో ఎవరైనా సైబర్ క్రైమ్ కు గురైతే వెంటనే 1930 లేదా సమీప పోలీసులను సంప్రదించాలని ఎస్పీ మహేష్ బి గితే సూచించారు. ఎలాంటి గుర్తింపు లేని వారు ఫోన్ చేసి ఓటీ పీ, ఇతర వివరాలు చెప్పమంటే స్పందించవద్దని తెలిపారు. క్రెడిట్, డెబిట్ కార్డు యాక్టివేషన్, బ్యాంక్, పోస్ట్ ఆఫీస్ నుంచి చేస్తున్నామని ఫోన్లో అడిగే వారికి స్పందించవద్దని సూచించారు. జిల్లాలో ఇప్పటి వరకు డిజిటల్ అరెస్ట్ కాలేదని స్పష్టం చేశారు. అలాగే జనగణన కోసం ఇంటింటికి ప్రభుత్వ ఉద్యోగులు వస్తారని, వారి గుర్తింపు కార్డు, వివరాలు తెలుసుకున్న తరువాత అందరూ తమ వివరాలు వెల్లడిం చాలని తెలిపారు. మహిళలు, యువతల రక్షణకు ప్రత్యేక చర్యలు తీసుకుంటు న్నామని పేర్కొన్నారు సోషల్ మీడియాలో తమ వ్యక్తిగత ఫోటోలు షేర్ చేయవద్దని సూచించారు. కొందరు వ్యక్తులు మహిళలు, యువతుల ఫొటోలు మార్ఫింగ్ చేసి ఇబ్బందులకు గురి చేసే ప్రమాదం ఉందని హెచ్చరించారు. సోషల్ మీడియా వాడే అప్పుడు జాగ్రత్తగా ఉండాలని స్పష్టం చేశారు. సోషల్ మీడియా అకౌంట్ ప్రైవేట్ అని పెట్టాలని, పబ్లిక్ అని పెట్టవద్దని తెలిపారు. జాతీయ రహదారి భద్రతా మాసోత్సవాల సందర్భంగా అరైవ్.. అలైవ్ కింద వాహన దారులకు ట్రాఫిక్ నియమాలు, నిబంధనలపై అవగాహన కల్పిం చామని తెలిపారు. ద్విచక్ర వాహనదారుడు తప్పనిసరిగా హెల్మెట్ ధరిం చాలని, కార్లలో ప్రయాణించేవారు సీటు బెల్ట్ పెట్టుకోవాలని సూచించారు. హెల్మెట్ లేకుండా వెళ్లడంతో నాంపల్లి వద్ద రోడ్డు ప్రమాదంలో బుధవారం ఉదయం ద్విచక్ర వాహనదారుడు హెల్మెట్ లేకుండా వెళ్లడంతో మృతి చెందాడ ని తెలిపారు. ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ నియమాలు, రోడ్డు భద్రతా నియమాలు పాటించాలని సూచించారు. గ్రామంలో ఏర్పాటు అయిన రోడ్ సేఫ్టీ కమిటీ బ్లాక్ స్పాట్స్ గుర్తించి.. నివారణకు చర్యలు తీసుకోవాలని తెలిపారు. ట్రిపుల్ రైడింగ్ చేయవద్దని, వేసవి నేపథ్యంలో ఎండలో తిరగవద్దని సూచించారు. కార్యక్రమంలో సిరిసిల్ల ఆర్డీఓ వెంకటేశ్వర్లు, డీఎస్పీ నాగేంద్రాచారి, జిల్లా సంక్షేమ శాఖ అధికారి లక్ష్మీరాజం, మండల ప్రత్యేకాధికారి రామకృష్ణ, తహసీల్దార్ సురేష్, ఎంపీడీఓ శశికళ, సర్పంచ్ గన్నారం వసంత తదితరులు పాల్గొన్నారు...

# హత్య కేసులో నలుగురు నిందుతులకు యావజ్జీవ కారాగార (జీవిత ఖైదు) శిక్ష

**నేరం చేస్తే శిక్షలు తప్పవు శిక్షలతోనే సమాజంలో మార్పు**

**జిల్లా ఎస్పీ మహేష్ బి. గితే**



**రాజన్న సిరిసిల్ల జిల్లా స్టాఫ్ రిపోర్టర్ : మీడియా టుడే, ఏప్రిల్ 29**
ముస్తాబాద్ పోలీస్ స్టేషన్‌లో నమోదైన హత్య కేసులో నలుగురు నిందితులకు యావజ్జీవ కారాగార (జీవిత ఖైదు) శిక్షతో పాటు ఒక్కొక్కరికి రూ. 6,000/- జరిమానా విధిస్తూ బుధవారం సిరిసిల్ల జిల్లా ప్రధాన న్యాయమూర్తి నీరజ కీలక తీర్పు వెల్లడించినట్లు జిల్లా ఎస్పీ మహేష్ బి గితే తెలిపారు.నిందితులకు శిక్ష పడేలా కృషి చేసిన పోలీస్ అధికారులను, పబ్లిక్ ప్రాసిక్యూటర్లను, కోర్టు కానిస్టేబుళ్లను జిల్లా ఎస్పీ అభినందించారు.ముస్తాబాద్ మండలం బద్నకల్ గ్రామానికి చెందిన కస్తూరి రాంరెడ్డి మరియు కస్తూరి కరుణాకర్ రెడ్డి ఇద్దరి మధ్య వ్యవసాయ భూమి సరిహద్దుల గురించి గొడవలు జరుగుతుండేవి వాటిని మనసులో పెట్టుకొని ఎలాగైనా కస్తూరి కర్ణాకర్ రెడ్డిని చంపాలని కస్తూరి రాంరెడ్డి అతని కుటుంబ సభ్యులు నిర్ణయించుకున్నారు. పథకం ప్రకారం తేదీ 27.12.2020 రోజున కరుణాకర్ రెడ్డి తన పొలంలో పని చేసుకుంటుండగా కస్తూరి రాంరెడ్డి అతని భార్య మంజుల, ఇద్దరు కుమారులు వెంకటేశ్ , మహేష్ లు అక్కడికి చేరుకుని నలుగురు కలసి కరుణాకర్ రెడ్డి ని గొడ్డలితో నరికి,కట్టెలతో కొట్టి చంపినారు.ఇట్టి కేసులో మృతిని సోదరి పద్మా పిర్యాదు మేరకు ముస్తాబాద్ పోలీసులు కేసు నమోదు చేసి నిందుతులను రిమాండ్ కి తరలించారు.అప్పటి సిరిసిల్ల రూరల్ సీఐ ఉపేందర్ కోర్టులో ఛార్జ్ షీట్ దాఖలు చేయగా,ఈకేసు విచారణ దశలో అదనపు ఎస్పీ చంద్రయ్య పర్యవేక్షణలో సిరిసిల్ల రూరల్ సీఐ మొగిలి,కోర్టు మానిటరింగ్ ఎస్సై రవీంద్ర నాయుడు ఆధ్వర్యంలో కోర్టు కానిస్టేబుల్ రాజేందర్ నాయక్,కోర్టు మానిటరింగ్ కానిస్టేబుల్ నవీన్ లు కోర్టులో 14 మంది సాక్షులను ప్రవేశపెట్టగా ప్రాసిక్యూషన్ తరపున పబ్లిక్ ప్రాసిక్యూటర్ పెంట శ్రీనివాస్ వాదించారు.శాస్త్రీయ ఆధారాలు మరియు సాక్ష్యాలను పరిశీలించిన గౌరవ న్యాయమూర్తి నేరం రుజువు కావడంతో నిందితుడైనా1 శీ ా4 లకు జీవిత ఖైదుతో పాటు ఒక్కొక్కరికి 6000/- రూపాయల జరిమానా విధించడం జరిగింది.సమాజంలో నేరం చేసిన వారు ఎవరూ శిక్ష నుండి తప్పించుకోలేరని , శిక్షల ద్వారానే సమాజంలో మార్పు సాధ్యమని జిల్లా ఎస్పీ తెలిపారు. పోలీసులు మరియు ప్రాసిక్యూషన్ సమన్వయంతో వ్యూహాత్మకంగా న్యాయ విచారణ, న్యాయ నిరూపణ నిర్వహించి నిందితులకు తప్పనిసరిగా శిక్షలు పడేలా చర్యలు తీసుకుంటారని తెలిపారు.పై కేసుల్లో నిందితులకు శిక్ష పడటంలో కృషి చేసిన అదనపు ఎస్పీ చంద్రయ్య, పీపీలు పెంట శ్రీనివాస్,అశ్విన్,అప్పటి సి.ఐ లు సర్వర్,ఉపేందర్, మొగిలి, సిఎంఎస్ ఎస్ఐ రవీందర్ నాయుడు, కోర్ట్ మానిటరింగ్ కానిస్టేబుల్ నవీన్,కోర్టు కానిస్టేబుల్ రాజేందర్,దేవేందర్ ప్రస్తుత సి.ఐ నాగేశ్వరరావు,ఎస్.ఐ గణేష్ లను జిల్లా ఎస్పీ ప్రత్యేకంగా అభినందించారు

# సైబర్ క్రైమ్ పై అవగాహన కలిగి ఉండాలి

**జిల్లా సంక్షేమ శాఖ అధికారి రౌఫ్ ఖాన్**

**మంచిర్యాల జిల్లా ప్రతినిధి తేళ్ల విజయ్ / మీడియా టుడే,ఏప్రిల్ 29, 2026**
సైబర్ మోసాలను అరికట్టేందుకు సైబర్ క్రైమ్ పై ప్రతి ఒక్కరు అవగాహన కలిగి ఉండాలని జిల్లా సంక్షేమ శాఖ అధికారి రౌఫ్ ఖాన్ అన్నారు. బుధవారం ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణలో భాగంగా జిల్లా కేంద్రంలోని నర్సింగ్ కళాశాలలో జిల్లా మహిళా, శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన జిల్లా స్థాయి సమావేశానికి ఎస్.ఐ. మధుసూదన్, కళాశాల ప్రిన్సిపల్ కె. సుజాత, జిల్లా బాలల సంరక్షణ అధికారి ఆనంద్ లతో కలిసి హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లా సంక్షేమ శాఖ అధికారి మాట్లాడుతూ సైబర్ నేరాలపై ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలని తెలిపారు. విద్యార్థులు సైబర్ నేరాల రకాలు, రక్షణకు తీసుకోవలసిన



జాగ్రత్తలు, ఆన్లైన్ లో సురక్షితంగా ఉండే విధానాలను తెలుసుకొని ఉండాలని అన్నారు. సైబర్ నేరాలకు సంబంధించి అత్యవసర సహాయం కోసం సైబర్ క్రైమ్ హెల్ప్ లైన్ నం.1930, పిల్లల సమస్యల కోసం చైల్డ్ హెల్ప్ లైన్ నం.1098 లో సంప్రదించవచ్చని తెలిపారు. విద్యార్థులు సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలని, అనుమానాస్పద కాల్స్, సందేశాలు, లింక్ లతో జాగ్రత్తగా ఉండాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# అధిక పంట దిగుబడి సాధించేందుకు రైతులు మెలకువలు పాటించాలి

## జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్



**మంచిర్యాల జిల్లా ప్రతినిధి తేళ్ల విజయ్ / మీడియా టుడే,ఏప్రిల్ 29, 2026:**
జిల్లాలో వ్యవసాయ సాగులో అధిక పంట దిగుబడి సాధించేందుకు రైతులు మెలకువలు పాటించాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. బుధవారం జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సమావేశ మందిరంలో వ్యవసాయ శాఖ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో సన్నరకం వడ్ల సాగుపై రైతులు దృష్టి సారించేలా అధికారులు ప్రోత్సహించాలని తెలిపారు. రైతులకు పంట సాగులో అవసరమైన మెలకువలు, సూచనలు అందించాలని, నాణ్యమైన పంట దిగుబడి సాధించేలా కృషి చేయాలని తెలిపారు. ప్రభుత్వం సన్నరకం ధాన్యానికి బోనస్ అందిస్తున్నందున రైతులకు ఆర్థిక లాభం చేకూరేలా వచ్చే వానాకాలం సీజన్ లో సన్న రకం వడ్లను సాగు చేసేలా రైతులను ప్రోత్సహించాలని తెలిపారు. జిల్లాలో దాదాపు 1 లక్ష 57 లక్షల ఎకరాలలో అంచనా పంట సాగు విస్తీర్ణం గుర్తించడం జరిగిందని తెలిపారు. రైతు సంక్షేమం కోసం ప్రభుత్వం ఏర్పాటు చేస్తున్న కొనుగోలు కేంద్రాలకు రైతులు నిబంధనల ప్రకారం ధాన్యం తీసుకువచ్చినట్లైతే ఎలాంటి కోతలు లేకుండా ప్రభుత్వం నిర్దేశించిన మద్దతు ధరతో కొనుగోలు చేయడం జరుగుతుందని తెలిపారు. రైతులకు అవసరమైన ప్యాడి క్లీనర్లు, కొనుగోలు కేంద్రాలలో తూకం యంత్రాలు, రైతులకు త్రాగునీరు, నీడ ఇతర సౌకర్యాలు కల్పించడం జరుగుతుందని తెలిపారు. రైతులకు లబ్ధి చేకూరేలా పంట సాగు చేసే విధంగా అధికారులు సమన్వయంతో కృషి చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# మేడ్చల్ జిల్లాలో ఎస్సెస్సీ ఫలితాల జోరు

**విద్యార్థుల శ్రమకు ఘన ఫలితం**

**అమ్మాయిలే ముందంజ... ఉత్తీర్ణతలో మరోసారి ప్రతిభ చాటింపు**

**పారదర్శక విధానంతో అవకాశాలు... రీకౌంటింగ్, సప్లిమెంటరీకి షెడ్యూల్ విడుదల**



**మీడియా టుడే,మేడ్చల్ జిల్లా ప్రతినిధి(ఏప్రిల్ 29):**
మేడ్చల్--మల్కాజిగిరి జిల్లాలో ఎస్సెస్సీ (పదవ తరగతి)2026 పరీక్షా ఫలితాలు వెల్లడయ్యాయి. జిల్లా వ్యాప్తంగా విద్యార్థులు మెరుగైన ఫలితాలు సాధించి తమ ప్రతిభను చాటుకున్నారు. మొత్తం ఉత్తీర్ణత శాతం 95.24 శాతంగా నమోదైంది.బుధవారం జిల్లా విద్యాధికారి కార్యాలయం వెల్లడించిన వివరాల ప్రకారం, జిల్లా వ్యాప్తంగా ప్రభుత్వ మరియు ప్రైవేట్ పాఠశాలలు కలిపి మొత్తం 903 పాఠశాలలు ఉన్నాయి. మొత్తం 48,855 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరుకాగా, అందులో 46,531 మంది ఉత్తీర్ణులయ్యారు.అబ్బాయిల విభాగంలో 25,393 మంది హాజరై 23,955 మంది ఉత్తీర్ణులై 94.34 శాతం ఫలితాన్ని సాధించగా, అమ్మాయిలు మరింత ప్రతిభ కనబరుస్తూ 23,462 మంది హాజరై 22,576 మంది ఉత్తీర్ణులై 96.22 శాతం ఉత్తీర్ణత సాధించారు.విద్యార్థులకు మరో అవకాశం... పారదర్శకంగా రీకౌంటింగ్, సప్లిమెంటరీ ప్రక్రియ: రీకౌంటింగ్, రీ-వెరిఫికేషన్ దరఖాస్తులకు ఏప్రిల్ 30 నుంచి మే 15 వరకు అవకాశం కల్పించారు. అడ్వాన్స్డ్ సప్లిమెంటరీ పరీక్షలు జూన్ 5 నుంచి 12 వరకు నిర్వహించనుండగా, సప్లిమెంటరీ ఫీజు చెల్లింపుకు ఏప్రిల్ 30 నుంచి మే 14 వరకు అవకాశం ఉందని జిల్లా విద్యా శాఖ అధికారిణి ఐ. విజయకుమారి తెలిపారు.మొత్తంగా జిల్లాలో విద్యార్థులు 95.24 శాతం ఉత్తీర్ణతతో మంచి ఫలితాలు నమోదు చేయడం గమనార్హం. ఈ ఫలితాలపై జిల్లా విద్యా శాఖ అధికారులు సంతృప్తి వ్యక్తం చేస్తూ, విద్యార్థులు, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులను అభినందించారు.

# కాంగ్రెస్‌లో మార్పుల దిశగా అడుగు

**మూడేళ్లు పూర్తైన అధ్యక్షుల మార్పు**

**కొత్త పేర్లు ప్రకటించిన జగ్గారెడ్డి**



**సంగారెడ్డి జిల్లా , ఏప్రిల్ 29**
కాంగ్రెస్ పార్టీ సంస్థాగత బలోపేతానికి భాగంగా మూడు సంవత్సరాలు పూర్తి చేసుకున్న బ్లాక్, టౌన్, మండల అధ్యక్షులను మార్చాలని నిర్ణయం తీసుకున్నట్లు పార్టీ నాయకులు తెలిపారు. ఏఐసిసి సూచనల మేరకు ఏఐసిసి ఇంచార్జి మీనాక్షి నటరాజన్, పీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ ఆదేశాలతో ఈ ప్రక్రియ ప్రారంభించినట్లు వెల్లడించారు.కొత్త నియా మకాలకు సంబంధించిన ప్రతిపాదనలను డిసిసి అధ్యక్షురాలు నిర్మలా జగ్గారెడ్డికి పంపినట్లు తెలిపారు.ఈ సందర్భంగా ప్రతిపాదిత నాయకుల పేర్లను జగ్గారెడ్డి ప్రకటించారు. సంగారెడ్డి బ్లాక్ ప్రెసిడెంట్‌గా జార్జ్ మాథ్యూస్, సదాశివపేట బ్లాక్ ప్రెసిడెంట్‌గా చాట్ల సిద్ధన్న, సంగారెడ్డి టౌన్ ప్రెసిడెంట్‌గా ఆర్. కిరణ్ గౌడ్, సంగారెడ్డి మండల ప్రెసిడెంట్‌గా ఎం.డి ఖలీల్, కంది మండల ప్రెసిడెంట్‌గా బి. మొగులయ్య, కొండాపూర్ మండల ప్రెసిడెంట్‌గా పి. మల్లా రెడ్డి, సదాశివపేట టౌన్ ప్రెసిడెంట్‌గా పి. నాగరాజు గౌడ్, సదాశివపేట మండల ప్రెసిడెంట్‌గా ఒగ్గు శ్రీనివాస్ పేర్లు ప్రతిపాదించినట్లు తెలిపారు.పార్టీని క్షేత్రస్థాయిలో మరింత బలోపేతం చేయడం, రాబోయే ఎన్నికలకు సిద్ధం కావడం లక్ష్యంగా ఈ మార్పులు చేపడుతున్నట్లు జగ్గారెడ్డి పేర్కొన్నారు.

# వడదెబ్బతో యువకుడు మృతి



**నేలకొండపల్లి ఏప్రిల్ 29 మీడియా టుడే**
నేలకొండపల్లి మండల పరిధిలోని మంగాపురం తండ గ్రామానికి చెందిన సీపీఐ జిల్లా కౌన్సిల్ సభ్యులు పాల్తియ శ్రీనివాసరావు పెద్ద కుమారుడు పాల్తియ లెనిన్ (23) వడదెబ్బతో మృతిచెందారు.కుటుంబసభ్యుల కథనం ప్రకారం.మంగళవారం మధ్యాహ్నం ఎండ తీవ్రతకు లెనిన్ అస్వస్థతకు గురయ్యారు. పరిస్థితి విషమించడంతో సాయంత్రం ఖమ్మంలోని ఒక ప్రైవేట్ ఆసుపత్రిలో చేర్పించారు. అక్కడ చికిత్స పొందుతూ రాత్రి 11గంటలసమయంలోమరణించారు.లెనిన్ మృతి పట్ల సీపీఐ నేతలు తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. బుధవారం ఆయన పార్థివ దేహానికి పార్టీ జాతీయ సమితి సభ్యులు బాగం హేమంత, జిల్లా కార్యదర్శి దండి సురేష్, రాష్ట్ర కంట్రోల్ కమిషన్ చైర్మన్ మహమ్మద్ మౌలానా, జిల్లా కార్యవర్గ సభ్యులు కర్నాటి భాను ప్రసాద్, జిల్లా సమితి సభ్యులు కనకబండి సీతారాములు,మండల కార్యదర్శి మారిశెట్టి వేంకటేశ్వరరావు తదితరులు నివాళులర్పించారు. మృతుని కుటుంబ సభ్యులను పరామర్శించి తమ ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు.

# మరికల్ ZPHS విద్యార్థిని కుమ్మరి మహేశ్వరి 546 మార్కులతో మండల టాపర్ గా నిలిచారు



**బాపట్ల కృష్ణమోహన్, మీడియా టుడే, ఏప్రిల్ 29:**
బుధవారం రాష్ట్ర వ్యాప్తంగా విడుదలైన పదవ తరగతి పరీక్షా ఫలితాల్లో వికారాబాద్ జిల్లా చౌడపూర్ మండల పరిధిలోని,జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల మరికల్ విద్యార్థిని కుమ్మరి మహేశ్వరి 546 మార్కులతో మండల టాపర్ గా నిలిచార్మ్హ్సాఘ్మ చౌడపూర్ పాఠశాలకు చెందిన ఖ్ఘఊఎఊఘ 543 మార్కులతో రెండవ స్థానంలో నిలిచారు.ఈ సందర్భంగా పాఠశాల అధ్యాపక సిబ్బంది,గ్రామ పెద్దలు యువత మాట్లాడుతూ పదో తరగతి పరీక్షల్లో ఉత్తీర్ణులై, మన గ్రామ స్థాయిని పెంచిన భావి భారత పౌరులైన విద్యార్థులందరికీ గ్రామ పెద్దల తరఫున హృదయపూర్వక శు భాకాంక్షలు! ఉన్నత చదువులు చదివి, భవిష్యత్తులో ఉన్నత శిఖరాలు అధిరోహించాలని మనస్ఫూర్తిగా ఆశీర్వదిస్తున్నాం అని అన్నారు.వారి తల్లిదండ్రులకు శుభాభినందనలు తెలిపారు.

# ఖమ్మం ప్రజలకు సేవే లక్ష్యంగా చలివేంద్రాలు ఏర్పాటు

**ఖమ్మం ఏప్రిల్ 29 (మీడియా టుడే)**
ఖమ్మం నగరం: ఖమ్మం కార్పొరేషన్ లో వేసవి తీవ్రతను దృష్టిలో ఉంచుకుని ప్రజలకు ఉపశమనం కల్పించే ఉద్దేశంతో ఆర్ట్ లివింగ్ ఆధ్వర్యంలో గత ఏడు సంవత్సరాలుగా నిర్వహిస్తున్న చలివేంద్రాల కార్యక్రమం ఈ సంవత్సరం కూడా ఘనంగా ప్రారంభమైంది ఈ సందర్భంగా ఖమ్మం మున్సిపల్ కార్పొరేషన్ మరియు ఆర్ట్ ఆఫ్ లివింగ్ వాలంటీర్ల సంయుక్త సహకారంతో ఖమ్మం నగరంలోని 24వ డివిజన్ పరిధిలో ముత్యాలమ్మ గుడి సెంటర్ మరియు బొనకలు క్రాస్ రోడ్ వద్ద చలివేంద్రం ఏర్పాటుచేయబడింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన 24వ డివిజన్ కార్పొరేటర్ తెలంగాణ రాష్ట్ర పద్మశాలి సంఘం అధ్యక్షులు కమర్తపుమురళి చలివేంద్రాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షులు షేక్ గౌస్, ఖమ్మం డిసిసి కార్పొరేషన్ కార్యదర్శి శ్రీనివాసరావు, సురపానేని సురేష్, గొలి రామారావు, పొలురి నాగార్జున, షేక్ లాల్ పాల్గొన్నారు. అలాగే ఆర్ట్ ఆఫ్ లివింగ్, ఖమ్మం వాలంటీర్స్ తరఫున పిల్లలమరి వెంకటేశ్వర్లు, నారాయణరావు పాల్గొని సేవా కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.ఈ సందర్భంగా కార్పొరేటర్ కమర్తపుమురళి గారు మాట్లాడుతూ, ఆర్ట్ ఆఫ్ లివింగ్ వాలంటీర్లు నిరంతరం చేపడుతున్న సేవా కార్యక్రమాలు సమాజానికి ఆదర్శంగా నిలుస్తున్నాయని ప్రశంసించారు. నిర్వాహకులు మాట్లాడుతూ తీవ్ర వేడి సమయంలో ప్రజలకు చల్లని తాగునీరు, మజ్జిగ వంటి పానీయాలు అందించడం ద్వారా ఉపశమనం కల్పించడం మా ప్రధాన లక్ష్యమని తెలిపారు. భవిష్యత్తులో కూడా ఇటువంటి సేవా కార్యక్రమాలను విస్తరించేందుకు కృషి చేస్తామని పేర్కొన్నారు. ప్రజలకు సేవ చేయడం ద్వారా సమాజంలో సానుకూల మార్పు తీసుకు రావడం మా ముఖ్య సంకల్పం అని నిర్వాహకులు స్పష్టం చేశారు.

# శ్రీ కళ్యాణ వెంకటేశ్వర స్వామి కళ్యాణ మహోత్సవానికి సర్వం సిద్ధం గుడి చైర్మన్ నిగడాల వీరయ్య



**చిలుకూరు ఏప్రిల్ 29 మీడియా టుడే-:**
చిలుకూరు మండలం రామాపురం గ్రామంలో వచ్చే నెల మే 01 తారీకు శ్రీ కళ్యాణ వెంకటేశ్వర స్వామి వారి కళ్యాణ మహోత్సవం కన్నుల పండుగగా జరుగుతుంది అని ఇంటి కార్యక్రమానికి అన్ని విధాలుగా పనులు పూర్తయినవి అన్నారు, గ్రామ ప్రజలు శ్రీ కళ్యాణ వెంకటేశ్వర స్వామి కళ్యాణ మహోత్సవంలో అధిక సంఖ్యలో పాల్గొని స్వామివారి తీర్థప్రసాదాలు స్వీకరించి స్వామివారి కృపకు పాత్రులు కాగలరని గుడి చైర్మన్ నిగడాల వీరయ్య వారి కమిటీ వారు తెలియపరచినరు,

# పదిలో రాయికల్ విద్యార్థుల ప్రతిభ





**రాయికల్-మీడియా టుడే-ఏప్రిల్ 29:**
రాయికల్ మండలంలో పదవ తరగతి విద్యార్థులు బుధవారం విడుదలైన పది పలితాల్లో అద్భుత ప్రతిభ కనబర్చారు. 491 మంది ప్రభుత్వ పాఠశాలలల విద్యార్థులు పరీక్షలకు హాజరు కాగా 486మంది ఉత్తీర్ణులయ్యారు. ఉత్తీర్ణత శాతం 98.98 శాతంగా నమోదైంది. 22 హైస్కూళ్లలో 17పాఠశాలలు 100 శాతం ఫలితాలు సాధించారు. 285 మంది ప్రైవేట్ పాఠశాలల విద్యార్థులు 285 పరీక్షలకు హాజరు కాగా అందరు ఉత్తీర్ణత సాధించి.. 100 శాతం ఉత్తీర్ణత సాధించారు. ప్రగతి పాఠశాల విద్యార్థులు... చిలుక సహస్ర 575 మార్కులతో మండల మొదటి స్థానం, అల్లకొండ సాయిరాం 572 మార్కులతో రెండో స్థానం, బిట్ల శ్రావ్య 571 మార్కులతో....కృష్ణవేణి పాఠశాల విద్యార్థులు సాయి అగస్త్యన్ 571, అస్విత్ తేజ 571 మార్కులతో మూడో స్థానంలో నిలిచారు. మోడల్ స్కూల్ విద్యార్థి కొత్తపెల్లి భావన 569 మార్కులు, భూపతిపూర్ విద్యార్థులు సంజన 568 మార్కులు, అయోష మహ్విన్ 568 మార్కులు సాధించారు. ప్రతిభ కనబర్చిన విద్యార్థులను పలువురు అభినందించారు.

# అర్హులందరికీ ఇందిరమ్మ ఇండ్లు



**రాయికల్-మీడియా టుడే-ఏప్రిల్ 29:**
అర్హులందరికీ ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేస్తామని ఎమ్మెల్యే సంజయ్ కుమార్ అన్నారు. రాయికల్ మండలం అయోధ్య గ్రామానికి చెందిన పల్లి సంజన అంజయ్య దంపతులు... రాయికల్ పట్టణంలోని 3వ వార్డుకు చెందిన సాథర్ల రత్నమ్మల ఇందిరమ్మ ఇల్లుల గృహ ప్రవేశం కార్యక్రమానికి ఎమ్మెల్యే సంజయ్ కుమార్ హాజరై శుభాకాంక్షలు తెలిపి...చీర కానుకగా అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ అర్హులందరికీ ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేస్తామని... గత ప్రభుత్వ పథకాలు అమలు చేస్తూ నూతన పథకాలు ప్రజలకు అందిస్తున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆత్మ చైర్మన్ కాటిపల్లి గంగారెడ్డి, మున్సిపల్ చైర్మన్ కట్కం రవిందర్, నాయకులు రవీందర్రావు, కోల శ్రీనివాస్, ఏనుగు మల్లారెడ్డి, గన్నె రాజిరెడ్డి, జీవన్ రెడ్డి, రాకేష్ నాయక్, పల్లికొండ గంగాధర్, తాలూక రాజేశం, రవి, సురేష్, వినోద్ రావు, నర్సయ్య, తిరుపతిరావు, ముత్తయ్య, తిరుపతి, జలంధర్ రెడ్డి, జగన్, పవన్, బాలయ్య తదితరులు పాల్గొన్నారు.

# రక్త దాన శిబిరం



**రాయికల్-మీడియా టుడే-ఏప్రిల్ 29:**
రాయికల్ మండలం మైతాపూర్ గ్రామంలో ఇండియన్ మెడికల్ అసోసియేషన్ జగిత్యాల... గ్రామ యువత ఆధ్వర్యంలో బుధవారం రక్తదాన శిబిరం నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా డిప్యూటీ డిఎంహెచ్వో డాక్టర్ నీలారపు శ్రీనివాస్, ఐఎంఎ ప్రధాన కార్యదర్శి డాక్టర్ ఆకుతోట శ్రీనివాసరెడ్డిలు హజరై మాట్లాడుతూ రక్తదానం అనేది మనం చేయగలిగే అత్యంత గొప్ప సేవ. ఒక్క రక్తదానం ద్వారా ప్రమాదాల్లో గాయపడినవారు, శస్త్రచికిత్సలో ఉన్నవారు, ప్రసూతి స్త్రీలు, చిన్నపిల్లలు వంటి అనేక మంది ప్రాణాలను కాపాడవచ్చని తెలిపారు. 35 మంది రక్తదానం చేశారు. ఈ కార్యక్రమంలో జగిత్యాల ఇన్చార్జి సూపర్డెంట్ డాక్టర్ విజయ్, సర్పంచ్ తలారి నాగమణి రాజేష్, వార్డ్ మెంబర్లు బత్తిని శ్రీనివాస్, పరమేష్, కొల్ల వేణు, నేమిళ్ల స్వామి రెడ్డి, బూస గంగమల్లయ్య, అనుమల్ల సత్యనారాయణ గ్రామ ప్రజలు యువకులు రక్తదానం చేశారు. రక్తదాన శిబిర నిర్వాహకులు దొంగ జితేందర్, సద్ది మైపాల్, మోత్కూరి శ్రీనివాస్, రాజనాల మధు, అమరేందర్, శివనితి గంగారెడ్డి, రక్త దాతలు, యువకులు తదితరులు పాల్గొన్నారు.

Printed, Published, Editor and owned by K.Koteshwar Rao, Ph.9052477378,#6-1-106, 1st Floor, shop No. 13&14&, near Post office Khairatabad, Hyderabad-04, T.S. RNI No. APTEL/2013/54465, Volme: 12, Issu:103